ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

మంగళవారము, మార్చి 14, 2006

12 వ శా.స. VI స. వాల్యూం -- IV నంబరు --2

శక సంవత్సరము - 1927, ఫాల్గుణం - 23

## TUESDAY, THE 14th MARCH, 2006

**12 L.A. VI S. VOL-- IV No. - 2**

**23 - Phalgun, 1927 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా.(శ్రీమతి) కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి. నరేంద్ర కుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( ఆరవ సమావేశము : ఇరవయ్యవరోజు )
మంగళవారము, మార్చి **14, 2006**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక

**1.** సభా కార్యక్రమము

వాయిదా తీర్మానముల గురించి

**2.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

**3.** స్వల్పవ్యవధి ప్రశ్నలు

**4.** జీరో అవర్

**5.** ప్రకటన

**6.** లఘు చర్చ

శ్రీపాద సాగర్ ప్రాజెక్టు గురించి (కొనసాగింపు)

--------------

## సభా కార్యక్రమము
## వాయిదా తీర్మానముల గురించి

MR.SPEAKER: I have received six Adjournment Motions today.

1. Adjournment Motion given notice of by Sri T. Devender Goud and others regarding alienation of Government lands including that of IPM for the benefit of private persons and the corruption therein id disallowed.

2. Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama garu and others regarding allotment of 42% of seats in state-wide Universities and Medical and Engineering Colleges to the Telangana Region id disallowed

3. Adjournment Motion given notice of by Sri N. Narsimhaiah and others regarding the steps to be taken on the proposal sent to the Central Government for inclusion of 1400 villages in Scheduled Area for the development of Girijans is disallowed.

4. Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi and others regarding sacrilegious demolitions by Hyderabad City Police and Andhra Pradesh State Wakf Board inside the Mecca Masjid hurting the sentiments of muslims is disallowed.

5. Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy regarding issuance of G.O. 72 contrary to the spirit of Presidential Order, G.O. 610 and the recommendations of Girglani Commission is disallowed.

6. Adjournment Motion given notice of by Sri K. Ramulu regarding repairs and renovation of all school buildings during summer vacation and early completion of Government Junior College building in Metpalli constituency is disallowed.

I request all the Members to kindly cooperate with the Chair in completing the day's agenda. A lot of Demands have been moved and two Short Discussions have also been posted for the day.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: చాలా డిమాండ్స్ మూవ్ అయి ఉన్నాయి. I am not disputing the importance of the issues. But, since there are various Legislative options before you, you please avail them. Regarding the issue raised by Sri Akbaruddin Owaisi, I will call the Minister concerned in my chambers during Tea Break, you please meet me then, I will find a way out.

(ఎంఎంఐ సభ్యులు పోడియం దగ్గరకు వచ్చారు)

( టి.ఆర్.ఎస్. సభ్యులు, రాష్ట్రస్థాయి యూనివర్సిటీలలో తెలంగాణాకు 42 శాతం సీట్లు కేటాయించాలని ప్లయికార్డ్సును ప్రదర్శించారు)

మిస్టర్ స్పీకర్: నర్సింహయ్యగారు 6 అడ్జెర్నమెంటు మోషన్సు వచ్చాయి అవి డిస్ఎలౌ అయినాయి, ఏ విధంగా చర్చించాలో నేను మార్గం చూపించాను. Dr. Vijaya Rama Rao garu, It applies to you also. Today, a lot of demands are going to come up for discussion.

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta):

جناب اکبر الدین اویسی۔ آج رات مکہ مسجد کے اندر جاکر چبوترہ کو توڑ دیا گیا ۔

جناب اسپیکر۔ اکبر الدین صاحب یہ بہت اہم مسئلہ ہے لیکن آپ چائے کے وقفہ کے دوران میرے چیمبر میں آیئے اس تعلق سے بات کریں گے ۔

جناب اکبر الدین اویسی ۔ مکہ مسجد کے اندر جاکر جو چبوترہ کو توڑا گیا ہے کیا وہ حکومت کی اجازت سے توڑا گیا ہے یا منسٹر صاحب کے حکم پر توڑا گیا ہے ۔ کیا مکہ مسجد کو بابری مسجد بنانا چاہ رہے ہیں ؟

جناب اسپیکر ۔ آپ جو تحریک التواء دیئے تھے اس کو نامنظور کیا گیا ہے ۔ آپ چائے کے وقفہ کے دروان میرے چیمبر کو آیئے اور منسٹر صاحب کو بھی بلاؤنگا ہم لوگ اس تعلق سے بات کریں گے ۔

جناب اکبر الدین اویسی ۔ پولیس کمشنر اور اسپیشل آفیسر وقف بورڈ کو رات کے بارہ بجے مکہ مسجد کے اندر جاکر چوروں کی طرح چبوترے کو توڑنے کی کیا وجہہ ہے ۔ مکہ مسجد کو وقف بورڈ سے کیا تعلق جبکہ مکہ مسجد محکمہ اقلیتی بہبود کے کنٹرول میں ہے۔ پھر اسپیشل آفیسر وقف بورڈ کو وہاں پر جانے کی کیا ضرورت تھی ۔ پولیس کمشنر کو معطل کرناچاہیئے ۔

جناب اسپیکر ۔ میں منسٹر صاحب کو اپنے چیمبر میں بلاوں گا وہاں آپ اس تعلق سے بات کرسکتے ہیں ۔

جناب اکبر الدین اویسی ۔ سارے شہر میں گڑبڑ ہے اور ساری ریاست میں بھی اس کو لیکر لوگوں میں شدید غم و غصہ پایا جارہا ہے ۔ جس کی وجہہ سے فرقہ وارانہ تشدد پیدا ہوجانے کا اندیشہ ہے ۔ سارے شہر میں آگ لگ جائے گی ۔ کیا کانگریس کو مسلمان اسی لئے اقتدار دیئے کے وہ ہماری مساجد کو توڑدیں۔ میں حکومت سے مطالبہ کرتاہوں کہ پولیس کمشنر کو فوری معطل کیا جائے ۔

on I what capacity, the Commissioner of Police has gone into the masjid. It is a very serious issue, let the Government give a statement over it.

MR.SPEAKER: I am not disputing that. You give me a notice under different rule, so that I will allow you to speak.

SRI AKBARUDDIN OWAISI: People are agitating in various districts of the state over the issue.

MR.SPEAKER: I am repeatedly drawing the attention to the fact that keeping in view the sentiments of the people, I will call the Minister concerned and find a way out.

(తెలుగుదేశం పార్టీ శాసన సభ్యులు కాంగీ అవినీతి గిన్నీస్ రికార్డులో చేర్చాలి, భూపోర్సు కుంభకోణంలో దర్యాప్తు చేయాలి, 64 కోట్ల భూపోర్సు కాదు, ఇది 6 వేల కోట్ల రూపాయలు భూ ఫోర్స్ అని ప్లకార్డ్సు ప్రదర్శించారు)

( అంతరాయం)

మిస్టర్ స్పీకర్: దయాకరరావుగారు అడ్జెర్నమెంటు డిస్ఎలౌ చేశాను

(అంతరాయం)

ఉ.8.40

جناب اکبرالدین اویسی۔ فوری پولیس کمشنر کو معطل کیا جائے ۔ کیا ہم آندھراپردیش میں کانگریس کی حکومت میں ہے یا بی۔جے۔پی۔ کی حکومت گجرات میں ہے۔

---

.

MR.SPEAKER: During Tea Break, you please meet me in my chambers, I will also call the Minister concerned and find a way out. Even then if you are not satisfied, you have various legislative options to use. Please cooperate with the Chair.

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్ :- అధ్యక్షా, జరిగిన సంఘటన విషయమై నేను చింతిస్తున్నాను. ఏ విధంగా జరిగింది, ఎందుకు జరిగింది అన్న విషయాలపై విచారణ జరిపిస్తాను. మీరు ఆదేశించినట్లు సంబంధిత అధికారులను పిలిపించి, యింక్వైరీ చేయించి యాక్షన్ తీసుకొంటాను. Definitely action will be taken against the concerned Officials.

MR.SPEAKER : The Minister has assured the House to initiate immediate necessary action.

(ఎం.ఐ.ఎమ్. పార్టీ సభ్యులు తమ తమ స్థానాల వద్దకు వెళ్లి కూర్చొన్నారు.)

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, ఈ రోజు ఉదయమే నాకు తెలిసింది. మామూలుగా some sort of repairs చేయాల్సిన కార్యక్రమం అది. ఒకవేళ పగలు రీపేర్స్ చేసి ఉంటే సమస్య ఉండేది కాదు. కానీ రీపేర్స్ రాత్రికి ఎందుకు చేశారో అర్థం కాలేదు. ఈ అంశానికి సంబంధించిన అన్ని విషయాలు I have already asked the Principal Secretary, Sri Jannath Hussain to get the matter enquired into and after receiving the report, the Government will take immediate necessary action in to the matter. Intelligence వారి దగ్గర నుండి ఉదయం రిపోర్టు రావడం జరిగింది. వారేమి చెప్పారంటే, 'నాలుగు అరుగులు 'చబూత్రా' తీసి వేసి, కొత్తగా అరుగులు కట్టే కార్యక్రమం' జరగాలన్న ఉద్దేశ్యంతో వారు పనులు చేశారు. ఆ పని పగలే చేసి ఉంటే ఇటువంటి సమస్య వచ్చేది కాదు. రాత్రి పూట ఎందుకు చేశారో తెలియదు. నాకూ అర్థం కావడం లేదు. The whole matter will be got enquired into. Definitely action will be initiated in to the matter.

جناب اکبرالدین اویسی۔ کیاہم کانگریس کی حکومت میں ہے یا نریندر مودی کی حکومت میں ہے۔ پولیس کمشنر آر۔ایس۔ایس۔ کی ذہنیت رکھنے والا ہے اُس کو فوری معطل کیا جائے ۔ مسٹر ھدیٰ صاحب کو وہاں پر جانے کی کیا ضرورت تھی ۔ مکہ مسجد حکومت کے انتظام ہے وقف بورڈ کے زیرانتظام نہیں ہے۔

---

DR.Y.S.RAJASEKHARA REDDY : Please wait for a minute. నాకు తెలియదు. I will get the matter examined. దీనికి సంబంధించి ఎవరు తప్పుచేసిన We will take immediate action అధికారులపై తగిన చర్యలు తీసుకొంటాము. దీంట్లో దాచిపెట్టాల్సింది ఏమీ లేదు. ఇది చిన్న విషయం. అయినా, ఒకరి సెంటిమెంట్స్‌ని హర్ట్ చేసే విషయం, అనవసరమైన సమస్య. దానికి సంబంధించి ఎక్సెస్ అన్నది కానీ, లేకపోతే ఎదో తొందరగా మంచి పని చేయాలని ఉద్దేశ్యంతో చేస్తే ఇంకో విధంగా టర్న్ అవుతే అన్న విషయం గానీ, ఏదేమైనా I will get the whole matter enquired into. ఏదైతే డిమాలిష్ చేశారో అది కన్‌స్ట్రక్షన్ చేసే కార్యక్రమాన్ని వెంటనే ఏర్పాటు చేస్తాను.

MR.SPEAKER : The Chief Minister has assured to look into the matter. Now let us go to the Question Hour.

(అంతరాయం)

డా. జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్):- అధ్యక్షా, యునివర్సిటీ, మెడికల్ మరియు ఇంజనీరింగ్ కళాశాలల్లో జనాభా ప్రాతిపదికపైన అడ్మిషన్స్ జరగడం లేదు.

మిస్టర్ స్పీకర్ :- మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని డిజ్ అలౌ చేశాను. You come in a different form. ఈ విధంగా అయితే, ఏ డిస్కషన్ పూర్తి కాదు. I request you to please cooperate with the Chair.

(అంతరాయం)

అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చి వాటిపైన మాట్లాడతామని పట్టుపడితే ఎట్లా. క్వశ్చన్ అవర్, మిగతా అంశాలపై కూడా చర్చించాలి. Once adjournment motion is disallowed, you cannot be given a chance. I request you to please cooperate with the Chair.

ఉ.8.50

(అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : మనం ఇప్పుడు క్వశ్చనవర్‌లోకి పోదాము. నేను మీకు ఏమీ హామీ ఇవ్వలేదు. నేను ఇచ్చిన సూచనలను మీరు పాటించాలి. ప్ల కార్డ్స్ తీసుకు రావద్దని నేను చెప్పడం జరిగింది. మీరు అడ్జోర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. నేను దానిని చదివి డిజలవ్ చేశాను. డిఫెరెంట్ రూల్ ప్రకారం రమ్మని మీకు చెప్పాను. ఈ రోజు నిన్న మిగిలిన షార్ట్ డిస్కషన్స్ ఉన్నాయి. (అంతరాయం ) కిషన్ రెడ్డి గారూ మీరు ఇచ్చిన ప్రతి అంశం పైనా ప్రభుత్వం రియాక్టు కావాలంటే కుదరదు. అన్ని విషయాలూ పూర్తి చర్చ జరగాలి అంటారు. ఈ విధంగా సభను స్టాల్ చేస్తే ఎలా? నౌ గోటు క్వశ్చన్ అవర్ .

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

## నిమ్స్ విశ్వవిద్యాలయ స్థాపన

ప్రశ్న నెం . 180 (4523)

సర్వశ్రీ/శ్రీమతి పి. శంకర రావు(షాద్‌నగర్), జి. కుతూహలమ్మ (వేపంజరి), కె. వెంకట రెడ్డి (నల్గొండ), మల్‌రెడ్డి రంగా రెడ్డి (మల్‌రెడ్డి రంగారెడ్డి)– గౌరవనీయులైన ఆర్థిక , చిన్న మొత్తాల పొదుపు, లాటరీలు, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచిరం తెలియజేస్తారాః

అ) నల్గొండ జిల్లా, బీబీనగర్ మండలం, రంగాపూర్ గ్రామంలో నిమ్స్ యూనివర్సిటీని నెలకొల్పేందుకు ఏదేని ప్రతిపాదన ఉందా?
ఆ) అయితే, విధివిధానాలేమిటి?
ఇ) సదరు యూనివర్సిటీ ఎప్పటిలోగా పని చేయడం ప్రారంభిస్తుంది.

**ఆర్థిక , చిన్న మొత్తాల పొదుపు, లాటరీలు, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ కె. రోశయ్య ) :**

అ) అవునండీ.
ఆ) విధివిధానాలను రూపొందించడమవుతున్నది.
ఇ) నిమ్స్ ఇప్పటికే ఒక యూనివర్సిటీగా పని చేస్తున్నది. నూతన ప్రాంతం ఈ యూనివర్శిటీకి మరో క్యాంపస్‌గా ఉంటుంది.

డా. పి. శంకర్రావు : అధ్యక్షా I would like to know from the Government that for the establishment of the NIMS University Campus at Ranga Pur Villalge of Bibinagar Mandal of Nalgonda District, what modalities are being worked out by the Government మోడరేట్ వర్కౌట్ చేశామని మంత్రి గారు చెప్పారు. Is there any proposal to name that University after the Late Prime Minister, Smt. Indira Gandhi or Late Prime Minister Sri Rajiv Gandhi? Is there any proposal for affiliation of the said University with the well-known International Universities of the U.K. or U.S.A.? If so, what steps are being taken-up in that direction and by what time, the University Campus will be completed?

డా జి. కుతూహలమ్మ : అధ్యక్షా, నిమ్స్‌కు అనుబంధంగా నల్గొండ జిల్లాకు ఇంకొక బ్రాంచి పని చేస్తున్నదని మంత్రి గారు సెలవిచ్చారు. ఈ బ్రాంచికి కూడా సెపరేట్ డైరెక్టరును గానీ, వి.సి. ని గానీ ఏర్పాటు చేస్తారా? అదే విధంగా తిరుపతిలో స్విమ్స్ ఉంది. తిరుపతి కేంద్రంలో అది ఉంది. చిత్తూరుకు కూడా అనుబంధంగా ఈ స్విమ్స్‌కు బ్రాంచీని ఏర్పాటు చేస్తారా? నిమ్స్ కు అనుబంధంగా బ్రాంచి ఏర్పాటు చేసినట్లు స్విమ్స్‌కు కూడా ఏర్పాటు చేస్తారా?

మిస్టర్ స్పీకర్ : దానికి దీనికి చాలా వ్యత్యాసం ఉంది. నిమ్స్ ఇక్కడ ఉంది. స్విమ్స్ అక్కడ ఉంది.

డా. జి. కుతూహలమ్మ : అధ్యక్షా, నిమ్స్‌కు లాగా చిత్తూరులో కూడా స్విమ్స్‌కు అనుబంధంగా బ్రాంచీ ఏర్పాటు చేస్తారా? నిమ్స్‌కు ఇప్పుడు ఇస్తున్న బ్రాంచి ద్వారా అధిక వనరులు, అధిక ప్రయోజనాలు కలిగే ఏర్పాట్లు, విద్యార్థులకా, రోగులకా? ఎవరికి దీని వల్ల ఎక్కువ ప్రయోజనం కలుగుతుందో తెలియజేయవలసిందిగా మంత్రి గారిని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. వెంకట రెడ్డి : అధ్యక్షా, నల్గొండ జిల్లా, బీబీనగర్ మండలం, రంగాపూర్ గ్రామంలో నిమ్స్ యూనివర్సిటీకి అనుబంధంగా బ్రాంచీని యూనివర్శిటీ క్యాంపస్‌ను నెలకొల్పబోతున్నందుకు ప్రభుత్వానికి నల్గొండ జిల్లా ప్రజల తరఫున మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ ఆర్థిక సంవత్సరంలో దీనికి సంబంధించి ఎంత మొత్తం బడ్జెటును కేటాయించారు? ఫౌండేషన్ వేసి 3 మాసాలు పూర్తి అయింది. ఎప్పటి నుంచి కార్యక్రమాలు మొదలు పెడతారు? ఈ నిమ్స్‌లో పి.జి. కోర్సులను కూడా ఏర్పాటు చేస్తారా? దీనికి కూడా వెంకటేశ్వరా యూనివర్సిటీకి లాగా ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌స్ , సూపర్ స్పెషాలిటీ హాస్టటల్‌గా చేస్తామని ప్రభుత్వం చెప్పడం జరిగింది. అదే విధంగా హైదరాబాదులో ప్రభుత్వ పరంగా

ఇలాంటి సూపర్ స్పెషాలిట హాస్పటల్ లేదని , ఈ యూనివర్సిటీని సూపర్ స్పెషాలిటీ యూనివర్సిటీగా చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నిమ్స్ 1989 వ సంవత్సరంలో యూనివర్సిటీగా ఒక ప్రత్యేక చట్టం ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పుడు అది యూనివర్శిటీగా ఫంక్షన్ చేస్తున్నది. అయితే జనాభా పెరిగి, హాస్పటల్స్‌లో సూపర్ స్పెషాలిటీస్ పెరిగి, అవసరాలు పెరగడం మూలంగా దీనిని ఫుల్‌ఫ్లెడ్జ్‌డ్ షేప్‌లోకి తీసుకు రావాలని చాలా కాలంగా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది. అందువల్ల ఈ రోజు రంగాపూర్ గ్రామంలో ప్రభుత్వం 150 ఎకరాల స్థలం ఇవ్వడం జరిగింది. దానిని గ్రాడ్యుయల్‌గా ఒక సెపరేట్ క్యాంపస్‌గా ఏర్పాటు చేయాలని మా ఆలోచన. సభ్యురాలు కుతూహలమ్మ గారు దీనికి సెపరేట్ డైరెక్టర్ ఉంటారా, విసి ఉంటారా అని అడిగారు. ఆ ప్రశ్న ఉత్పన్నం కాదు. అంతేగాకుండా అఫ్లియేషన్ ప్రశ్న లేదు. మామూలుగా యూనివర్సిటీగా పని చేసే విధంగా పని చేస్తున్నాము. బడ్జెటుకు సంబంధించినంత వరకూ మామూలుగా నిమ్స్‌కు ఇస్తున్న బడ్జెటు 2005-06 సంవత్సరంలో రూ. 12 కోట్ల 65 లక్షలు ఇచ్చాము. ఇప్పుడు కొత్త క్యాంపస్ నిర్మాణం చేయడానికి అవసరాలు పెరగడం మూలంగా వాటిని దృష్టిలో పెట్టుకుని 2006-07 సంవత్సరానికి రూ. 34 కోట్ల 66 లక్షలు ఇవ్వడం జరిగింది. అంటే దాదాపు త్రీ టైమ్స్ బడ్జెట్ పెంచడం జరిగింది. మనం ఇచ్చేదే కాకుండా కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా తగు మొత్తం సహాయం పొంది, మనం నిమ్సు ఆల్ ఇండియా ఇన్‌అస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ గా సేవలు అందజేయడానికి కావలసిన తోడ్పాటును కేంద్ర ప్రభుత్వం నుంచి పొందడం జరుగుతోంది. ఆగస్టు 2005 వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం మనకు ఆ విధంగా ఇస్తున్నట్లుగా ఇండికేట్ చేయడం జరిగింది. అక్కడ నుంచి ఆ నిధులు రాబట్టడానికి మనం బడ్జెటులో ఎంత మేరకు అదనంగా ఇవ్వగలిగితే ఆ మేరకు వారికి ఇచ్చి దానిని సెపరేట్ క్యాంపస్‌గా డెవలప్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఇది ఓవర్‌నైట్ ఫుల్‌ఫ్లెడ్జ్‌డ్‌గా డెవలెప్ అవుతుందని నేను చెప్పి నన్ను నేను మోసం చేసుకుని, ప్రజలను మోసగించడానికి ప్రయత్నం చేయను. It takes some time. 1989 వ సంవత్సరంలో దీనిని ప్రారంభించిన నాటి నుంచే దీనిని ఈ విధంగా మార్చాలన్న ఆలోచన ప్రభుత్వానికి ఉన్నప్పటికి కూడా మనకు నిధుల కొరత మూలంగా దానిని అనుకున్న విధంగా డెవలెప్ చేయలేదు. ఇప్పుడు స్థలం కేటాయించి మెల్లగా దానిని పూర్తి స్థాయిలో డెవలెప్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. As regards funds to the new Campus, the Government is expecting funds, in addition to the State Budgetary Allocation, from the Department of Science & Technology, Government of India under the Clinical Research Projects and apart from that it is also proposed to raise funds through Research Project participation by the Pharma Industries. అనేక రకాలుగా ప్లాన్ చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన కొంత సహాయం తీసుకుని మనం దీనిని చేస్తాము.

శ్రీ మల్‌రెడ్డి రంగా రెడ్డి : అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రజలకు ఒక మంచి కార్యక్రమం చేయాలని ఈ నిమ్స్ హాస్ప,టల్ ఆంధ్ర ప్రదేశ్‌లో ఒక ప్రెస్టీజియస్ హాస్పటల్‌గా నడుస్తున్నది. కానీ ఇప్పుడు నిర్మించబోయే ఈ క్యాంపస్ పూర్తి కావాలంటే ఇంకా చాలా సమయం పడుతుందన్న మాట మంత్రి గారు చెప్పారు. ప్రయివేటు హాస్పటల్స్‌కు, కార్పొరేట్ హాస్పటల్స్‌కు పేద వాడు పోతే అందులో అక్కడ నిలబడే పరిస్థితి లేదు.

ఉ.9.00

అసలు, ప్రభుత్వం ఆ ప్రైవేట్ హాస్పిటల్స్‌ను నిమ్స్ కౌంట్‌లో తీసుకొని ప్రైవేట్ హాస్పటల్స్‌లో పేద వారికి కొంత భాగం ఇవ్వాలని, కొంత శాతం ఇవ్వాలనే నిబంధన మన ప్రభుత్వం దగ్గర ఇప్పటివరకూ ఏమైనా ఉందా? ఉంటే ఎన్ని హాస్పటల్స్ ఈ నింబధనను పాటిస్తున్నాయి? ఇది ఒక చక్కటి మంచి కార్యక్రమం. ప్రభుత్వం చక్కటి మంచి ఈ కార్యక్రమాన్ని అన్నింటికన్నా ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి దీనిని చేపట్టవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం.ఏ. గఫూర్ (కర్నూలు)ః నిమ్స్ హాస్పటల్‌ని ఇంతకుముందే యూనివర్సిటి స్టేటస్ చేయడానికి ఊరు బయట స్థలాన్ని అలొకేట్ చేశామన్నారు. ప్రభుత్వ ఆలోచన మాకు అభ్యంతరం లేదు. ఇప్పుడు సూపర్ స్పెషాలిటిలో వైద్యం జనరల్ హాస్పటల్‌లో అందుబాటులో లేనిది అందుబాటులోకి తేవాలనేది కార్పొరేట్ హాస్పటల్‌తో పోటీగా ప్రజలకు ఉపయోగపడే పద్ధతిలో ఉండేటట్లు చేయాలి. కానీ కార్పొరేట్ హాస్పటల్‌కి నిమ్స్‌కి ఏమీ తేడా లేకుండా ఉంది. కార్పొరేట్ హాస్పటల్స్‌కి పేదవారు ఏ విధంగా పోలేకుండా ఉందో అటువంటి పరిస్థితి ఈనాడు నిమ్స్‌కి ఉంది. డబ్బులు లేకుంటే పేదవారు ఆ హాస్పటల్ దరిదాపులకు వెళ్లలేని పరిస్థితి ఉంది. మనం నిమ్స్‌కి బడ్జటరీ అలొకేషన్, వివిధ రాయితీలు ఇస్తున్నాము. ప్రజలకు ఉపయోగపడాలని ఉన్నాము. ఉస్మానియా, గాంధీ హాస్పటల్స్‌కి ఇవ్వకుండా దీనికి ఇస్తున్నారు. అలొకేషన్స్‌లో నిమ్స్‌కి రాయల్ షేర్ పోతోంది. క్రీమీ లేయర్ అంతా పోతోంది. బడ్జట్‌లో కూడా ఉస్మానియా, గాంధి ఇతర జనరల్ హాస్పటల్స్‌ని ఎండబెట్టి నిమ్స్‌ని పోషిస్తున్నారు. కానీ అక్కడ పేదవారికి స్థానం లేకుండా పోతోంది. కొత్త యూనివర్సిటీ ద్వారా మరింత ఖర్చు పెడుతున్నారు. వెల్ఫేర్ బడ్జట్‌లోంచి ఇస్తారు. వారు అడిషనల్‌గా తీసుకువస్తామంటున్నారు. నిమ్స్ మీద వీరు అదుపు పెట్టి కార్పొరేట్ హాస్పటల్‌లాగా కాకుండా పేదవారికి ఉపయోగపడే విధంగా ఏమేమి సంస్కరణలు తీసుకువస్తారు? ఆ విధంగా తీసుకువస్తే మాకు అభ్యంతరం లేదు.

డా. ఎన్ జనార్ధనరెడ్డి (నాగర్‌కర్నూలు)ః ఈ నిమ్స్ అనేది ప్రభుత్వానికి చాలా ప్రిస్టేజియస్ ఇన్‌స్టిట్యూషన్. మనకు తెలియనిది కాదు. ' ట్రౌమా ' పెరిగిపోయింది. హైదరాబాద్ సిటీలో ప్రతీ రోజు విపరీతంగా యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. చుట్టుప్రక్కల హైవేస్‌లో ఎక్కువగా జరుగుతోంది. ఎప్పుడు వెళ్లి చూసినా బెడ్స్ మీద కొంత స్ట్రెచర్స్ మీద పేషంట్స్‌ని పడుకోబెట్టి ట్రీట్‌మెంట్ ఇస్తున్నారు. ' ట్రౌమా సెంటర్ 'ని స్పెషల్‌గా డెవలప్ చేయాలని కోరుతున్నాను. నిమ్స్ ప్రక్కనే ఉన్న ఎర్రమంజిల్ గవర్నమెంట్ క్వార్టర్స్ కొన్నింటిని తొలగించి కొంత స్థలాన్ని అలొకేట్ చేసి ట్రౌమా సెంటర్‌కి అలాట్ చేయాలని గతంలో ఆలోచించాము. ఇప్పుడూ, ప్రభుత్వం ఆలోచిస్తుందా? ఈ నిమ్స్ హాస్పటల్ సిటిలో అందరికి అనుకూలంగా ఉంది. ఇప్పుడు ఎవరైనా రైల్వే స్టేషన్ నుండి దిగినా కూడా అనుకూలంగా ఉంది. ' ట్రౌమా ' సెంటరే కాకుండా మిగిలిన అన్ని విభాగాలకు ఎక్కువగా డైవర్ట్ చేయవలసిన అవసరం ఉంది. బీబీ నగర్‌లో చేయండి, మేమేమి అభ్యంతరం తెలపడం లేదు. ఇక్కడ మాత్రం శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది. రెండవది, ఇప్పుడే సి.పి.యం., సభ్యులు చెప్పినట్లు ఒక కేసు చేసినప్పుడు దాని ఖర్చు ఎంత? డిస్‌పోజబుల్స్‌కి ఎంత? ఉద్యోగులకు ఎంత? గుండె శస్త్ర చికిత్సకు ఎంత? ఏదైనప్పటికి అది ప్రైవేట్ హాస్పటల్‌కి సమానంగా ఉందాఅని చూడాలి.

( అంతరాయం )

అధ్యక్షా, నేను మంచి సూచన ఇస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః ముందు క్వశ్చన్ చెప్పండి. రిపిటేషన్ కాదు. ఇంకా సభ్యులు ఉన్నారు.

డా. ఎన్. జనార్ధనరెడ్డిః తమ ద్వారా మంత్రిగారికి మనవిచేసేదేమంటే, అఖిల పక్షాన్ని పిలిచి లేదంటే, ఇక్కడున్న డాక్టర్స్‌ని పిలిచి, నిమ్స్ డైరెక్టర్‌ని పిలిపించి అక్కడి రేట్ల విషయం, ఫీజు, బిల్లు ఏ విధంగా వసూలు చేస్తున్నారో, ప్రైవేట్ హాస్పటల్‌తో కాకుండా ఇది పేదవారికి అందుబాటులో ఉండే విధంగా చేయవచ్చు. దీనికి మా సలహాలు కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తారాఅని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్యః అసలు నిమ్స్‌కి సంబంధించినంతవరకూ చూస్తే, అది ఒక అటానమస్ బాడీ అన్న మాట సభకు నేను గుర్తు చేస్తున్నాను. ఛార్జీలకు సంబంధించి మిత్రులు చెప్పారు. వారు స్వయంగా డాక్టర్. వారికి తెలుసు.

( అంతరాయం )

గతంలోది సరే, అది వేరే విషయం. నేను మనవిచేసేదేమంటే, రీసెంట్‌గా ఛార్జీలు రివైజ్ చేయడం జరగలేదు. రెండవ విషయం వారి సూచన. నిన్ననే నర్సింహయ్యగారు చెప్పారు. తప్పకుండా డైరెక్టర్‌ని పిలిచి నలుగురు మిత్రులతో ఆసక్తి ఉన్న వారిని కూర్చోబెట్టి డిస్‌కస్ చేసి పాజిబిలిటీస్ ఏమున్నాయో, ఏలా చేయడానికి వీలుందో చూడడానికి నాకు అభ్యంతరం లేదు. తప్పకుండా రెండు, మూడు రోజుల్లో పిలుస్తాననే మాట చెబుతున్నాను. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు సంబంధించినంతవరకూ నిమ్స్‌లో ఉచితంగా ట్రీట్‌మెంట్ జరుగుతూనే ఉంది. అయితే నామినల్ కాస్ట్ ఉంటే ఉంటుంది.

( గౌ.వ సభ్యులు శ్రీ ఎం.ఏ. గఫూర్ ఉచితంగా ట్రీట్‌మెంట్ లేదని అన్నారు )

పిల్లలకి సంబంధించి గుండె శస్త్రచికిత్సను మొదటిసారిగా తీసుకొన్నాము. నోడల్ ఏజెన్సీగా నిమ్స్ రేట్లు దగ్గర పెట్టుకొని మిగిలిన వారిని నెగోషియేట్ చేయడం జరిగింది. నిమ్స్ రేట్లు తక్కువగా ఉన్నాయని, ఇంకా తగ్గించడానికి వీలుందా చూడండని అన్నారు. నాకు అభ్యంతరం లేదు. పరిశీలన చేస్తాను. కానీ కంపారిటివ్‌గా చూస్తే, ప్రైవేట్ హాస్పటల్స్‌లో వేరు, నిమ్స్‌లో పరిస్థితి వేరు. 'ట్రామా ' సెంటర్‌కి సంబంధించినంతవరకూ కేంద్ర ప్రభుత్వం కొంత మంజూరు చేసింది. దానిలో నిమ్స్‌కి కూడా ఆ సెంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుంది జనార్ధనరెడ్డిగారు మరొక మాట అన్నారు. బీబీనగర్ మండలం, రంగాపూర్ గ్రామంలో డెవలప్ చేయండి, మాకు ఏమీ అభ్యంతరం లేదన్నారు. నిమ్స్ సెంటర్ ప్లేస్‌గా ఉంది, ప్రజలందరికి అందుబాటులో ఉందన్నారు. ఇక్కడుండే సౌకర్యాలు అంటే, వీటిని తొలగించే ప్రశ్న, తగ్గించే ఆలోచన లేదు. వీటిని ఉంచి ఫర్దర్‌గా కావలసింది ఆ యూనివర్సిటి క్యాంపస్‌లో చేయడానికి ఆలోచన చేస్తున్నాము. ప్రైవేట్ హాస్పటల్‌కి సంబంధించి మిత్రులు మాట్లాడారు. వారి మీద ఏమైనా అదుపు చేయడానికి వీలుందాఅన్నారు. 2002లో పాస్ చేసుకున్న చట్టంలో ప్రైవేట్ హాస్పటల్స్, నర్సింగ్ హోమ్స్‌మీద, ఒక రెగ్యులేషన్ పెట్టుకొని అసలు ఏమి జరుగుతోంది, ఎన్ని హాస్పటల్స్ ఉన్నాయి, వాటిలో క్వాలిఫై, మొదలైన సమాచారం మన దగ్గర లేదు. కాబట్టి ప్రాథమికంగా సమాచారం తీసుకొడానికి కొంత చట్టం చేయడం జరిగింది. దానికి అనుబంధంగా నిబంధనావళి రూపొందించే ప్రయత్నంలో ఉన్నాము. అందరితో మాట్లాడుతున్నాము. డాక్టర్స్ అసోసియేషన్, మెడికల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా, 'అప్నా ' మొదలైన వారితో మట్లాడుతున్నాము. నేను పత్రికలలో చూసాను. సి.పి.యం ., నాయకులు బి.వి. రాఘవులుగారు ఒక లేఖ వ్రాశారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని నిబంధనావళిని రూపొందించడం జరిగింది. ఇప్పటివరకూ మనకు ఏ రకమైన కంట్రోల్ లేదు.

ఉ.9.10

వారి రేట్లు కంట్రోల్‌చేయటానికి ప్రభుత్వంవద్ద చట్టంగాని, మనకు ఎటువంటి హక్కులుగాని లేవు. అసలు ఇంతవరకు రిజిస్ట్రేషన్ లేదు. క్రొత్తగా రిజిస్ట్రేషన్‌పెట్టేందుకై మనందరం కూర్చుని ఆలోచించాలి. గతంలో ఎక్సైజ్ డ్యూటి ఎగ్జంప్షన్ తీసుకునేవారు. హైకాస్ట్ ఎక్విప్‌మెంట్ ఇంపోర్ట్ చేసుకునేవారికి రాష్ట్రప్రభుత్వం నో అబ్జక్షన్ సర్టిఫికెట్ ఇచ్చేముందు ఒక కండిషన్ పెట్టేది. ప్రైవేట్ హాస్పటల్స్ ఎక్సైజ్ డ్యూటినుండి మినహాయింపు పొందాలంటే రాష్ట్రప్రభుత్వం సిఫారసుచేయాలి. సిఫారసుచేసేప్పుడు ఒక కండిషన్ పెట్టేవారు. కొన్ని హాస్పటల్స్‌కు 30%, కొన్ని హాస్పటల్స్ 10% అవుట్ పేషంట్స్‌ను ఫ్రీగా ట్రీట్‌చేయాలి. అదేవిధంగా 10% నుండడి 15% మంది ఇన్‌పేషెంట్స్‌ను ఫ్రీగా ట్రీట్ చేయాలి. చేస్తున్నామని కొంతమంది ఇచ్చారుగాని ఆ నిబంధన సక్రమంగా అమలవుతుందా, లేదా అనే పరిశీలనే లేకుండా ఉంది. ఆ కాలం మారిపోయింది. ఇప్పుడు ఎక్సైజ్ డ్యూటీ లేదు. మెడికల్ ఎక్విప్‌మెంట్ ఇంపోర్ట్ చేసుకునేప్పుడు మనవద్దకు రావటం, నో అబ్జక్షన్ సర్టిఫికెట్ అడగటం లేదు. ఇప్పుడు మన చట్టంలో ఏవిధంగానూ సాధ్యం కాదు.

శ్రీ గాదె వెంకటరెడ్డి (బాపట్ల): గ్రామాలలో కూడా ప్రతి ఒక్కరు నిమ్స్ హాస్పటల్‌కు సిఫారసు చేయమని అంటున్నారు. నిమ్స్‌కు అంత రెప్యుటేషన్ ఉందనేది అందరికీ తెలుసు. వి.ఐ.పి.లు, మంత్రులు, శాసనసభ్యులు అక్కడ ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నారు, బిల్ చేస్తున్నారు. గత 7, 8 సంవత్సరాలుగా డబ్బు ఇవ్వలేదనే వాదన వారు చేస్తున్నారు. మీకు ట్రీట్‌మెంట్

చేస్తున్నప్పటికీ మాకు డబ్బు రావటంలేదనే మాట వారు చెబుతున్నారు. ఎక్స్‌-ఎమ్‌.ఎల్‌.ఎ.ల కోసం జి.ఓ. ఇస్యూ చేసినప్పటికీ డబ్బు ముందు కట్టండి, తరువాత రీఇంబర్స్‌మెంట్‌ వస్తుందని అంటున్నారు. కార్పొరేట్‌ హాస్పటల్స్‌కంటే ఇక్కడ చాలా తక్కువ ఖర్చుకే బిల్లులు చేస్తున్నామంటున్నారు. 2002లో కార్పొరేట్‌ చట్టం తీసుకువచ్చామంటున్నారు. అది పవర్‌లేని చట్టం. దానికి కంట్రోల్‌చేసే శక్తి లేదు. కార్పొరేట్‌ హాస్పటల్స్‌ దోపిడి అననుగాని బాగా ఎక్కువ వసూలుచేస్తున్నారు. వీటిని రెగ్యులేట్‌ చేశారా? ఇది చాలా కష్టమైన పని. అయినప్పటికీ దీనిని అమలుచేయకపోతే చాలా దెబ్బతింటాము. దీనిని ఆలోచించాలి.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, గౌరవనీయులు వెంకటరెడ్డిగారు చెప్పిన విషయంపై చర్యలు తీసుకుంటాము. కొంత కాలంగా బకాయిలు ఉన్న మాట వాస్తవమే. మెల్లమెల్లగా సర్దిపుచ్చటానికి ప్రయత్నిస్తున్నాము. లెజిస్లేటర్స్‌ బకాయిలు పేరుపోయినందువలన డబ్బుకట్టి రీఇంబర్స్‌మెంట్‌ తీసుకోండని చెప్పిన తరువాత కొంత డబ్బు సర్దుబాటు చేశాము. లెజిస్లేటర్స్‌ను ట్రీట్‌చేసిన తరువాత లిమిట్‌ క్లెయిమ్‌ చేయండని చెప్పాము. దానిని కూడా sort out చేయటానికి ప్రయత్నం చేస్తున్నాము. ఎక్స్‌-ఎమ్‌.ఎల్‌.ఎ.లకు సంబంధించి కూడా they need not pay in advance అనేది కూడా చెప్పటం జరిగింది. కార్పొరేట్‌ హాస్పటల్‌పైన మనకు ఈనాటివరకు ఏరకమైన ఆధిపత్యంగాని, అజమాయిషీగాని చేసే శక్తిలేదు. ఉన్నటువంటి చట్టంలో అటువంటి క్లాజ్‌లేదు. ఏమైనా చట్టానికి అనుబంధంగా నిబంధనలు రూపొందించేప్పుడు ఏమేరకు రీజనబుల్‌ రెస్ట్రిక్షన్స్‌ పెట్టుకోవాలో ఆలోచిస్తాము. ప్రైవేట్‌ రంగంలోకానీయండి, పబ్లిక్‌ ప్రైవేట్‌ పార్టిసిపేషన్‌లో కానీయండి అధునాతనమైన వైద్య సదుపాయాలతో హాస్పటల్స్‌ రావటానికి మన చట్టాలు అవరోధం కాకూడదనేదే నా విన్నపం. దానితోపాటు మనం వాటిపై రీజనబుల్‌గా రెస్ట్రిక్షన్స్‌ పెట్టుకుందాము. కొన్నిచోట్ల కేస్‌షీట్స్‌లో సూపర్‌ స్పెషాలిటి హాస్పటల్‌ అని పెడుతున్నారు. దానిలోపల ఏముందో ఎవరికీ తెలియదు. మన వాళ్లు ఇన్‌స్పెక్షన్‌ చేయటానికి వీలులేదు. మనవద్ద సమాచారం కూడా లేదు. రిజిస్ట్రేషన్స్‌పెట్టి, సమాచారం దగ్గరపెట్టుకుని వాటిమీద రిజనబుల్‌ రెస్ట్రిక్షన్స్‌పెట్టి సలహాలు ఇవ్వటానికి, రెగ్యులేట్‌చేయటానికి ప్రయత్నం చేస్తున్నాము.

## పొరుగు రాష్ట్రాలకు కలప అక్రమ రవాణా

ప్రశ్న నెం. 181(5403)

సర్వశ్రీ సిహెచ్‌. అయ్యన్నపాత్రుడు(నర్సీపట్నం), జి. శ్రీనివాసరావు (చోడవరం ), డి. నరేంద్ర కుమార్‌(పొన్నూరు), జి.ఎస్‌.ఎస్‌. శివాజి(సోంపేట)- గౌరవనీయులైన అడవులు, పర్యావరణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) అదిలాబాద్‌, తూర్పుగోదావరి, కడప, చిత్తూరు జిల్లాల నుండి పొరుగు రాష్ట్రాలకు అక్రమంగా కలప రవాణా అవుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా,

ఆ) అయినట్లయితే, దీనిని అరికట్టేందుకు ఏమి చర్యలు తీసుకున్నారు?

**అడవులు, పర్యావరణ శాఖ మంత్రి (శ్రీ ఎస్‌. విజయరామ రాజు):**

అ) లేదండీ. కడప, చిత్తూరు జిల్లాల నుండి మాత్రమే ఎర్రచందనం కలప అరుదుగా పొరుగు రాష్ట్రాలకు దొంగతనంగా రవాణా అవుతున్నది.

ఆ) ఎర్రచందనం కలప దొంగరవాణాను అరికట్టేందుకు అటవీశాఖ అనేక చర్యలను తీసుకున్నది. అవి:

1. నియతకాలికంగా, దుర్భేద్యమయిన అటవీ ప్రాంతాలలో గస్తీ తిరగడం.
2. దొంగరవాణాకు అలవాటు పడినవారిపై పి.డి చట్టం క్రింద కేసులను రిజిస్టరు చేయడం.
3. ఎర్రచందనం కలప కేసులన్నింటిని ప్రాసిక్యూట్‌ చేయడం.

4. కమ్యూనికేషన్ నెట్‌వర్కును మెరుగుపరచడం.

5. అటవీ సంరక్షణ విషయంలో విఎస్ఎస్ గ్రూపులకు ప్రమేయాన్ని కల్పించడం.

6. జిల్లా కలెక్టరు మొదలయినవారు అధ్యక్షతన ఉన్న జిల్లా అటవీ కమిటీలలో సంరక్షణా చర్యలను సమీక్షించడం.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు: అధ్యక్షా, మంత్రిగారు 'ఎ' ప్రశ్నకు సమాధానం చెబుతూ 'లేదండీ' అని చెప్పారు. అడిగిన ప్రశ్న ఒక్కసారి చూస్తే, "అదిలాబాద్, తూర్పుగోదావరి, కడప, చిత్తూరు జిల్లాల నుండి పొరుగు రాష్ట్రాలకు అక్రమంగా కలప రవాణా అవుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా "అంటే 'లేదండీ' అని సమాధానం చెప్పారు. మన రాష్ట్రంనుండి కలప విపరీతంగా స్మగ్లింగ్ జరుగుతుందన్న వాస్తవం అందరికీ తెలుసు. అది పత్రికల్లో కూడా వచ్చింది. "పోలవరం ముంపు ముసుగులో కలప దొంగరవాణా", "హైటెక్ దోపిడీకి చెన్నై బాస్" మొదలగు వార్తలు పత్రికల్లో వచ్చినప్పటికీ మా దృష్టికి రాలేదంటే ఈ డిపార్ట్‌మెంట్ ఎంతగా నిద్రపోతుందనేది మంత్రిగారు ఆలోచించాలి. ఈ సభలో ఎమ్.ఎల్.ఎ.లు అందరం ఉన్నాము. స్మగ్లింగ్ జరగటంలేదని అందరూ చెబితే నేను కూర్చుంటాను. ఇది అందరికీ తెలిసిన వాస్తవమే. రాష్ట్రంలో ఉన్నటువంటి ఆదిలాబాద్‌గాని, తూర్పుగోదావరి, కడప, చిత్తూరు జిల్లాల్లో కడప విపరీతంగా స్మగ్లింగ్ జరుగుతోంది. ఆదిలాబాద్ జిల్లాలో ఉన్నటువంటి గోదావరి పరీవాహక ప్రాంతంనుండి కలప యధేచ్ఛగా స్మగ్లింగ్ చేస్తున్న విషయం అందరికీ తెలిసినదే. ఇన్ని కోట్ల రూపాయల కలప తరలిపోతుంటే డిపార్ట్‌మెంట్ ఎందుకు పట్టించుకోవటంలేదు? దీనిపై రెవ్యూచేయాలి.

మొక్కలు వేస్తే అది చెట్టుగా మారటానికి ఎన్ని సంవత్సరాలుపడుతుందో మనం దరకూ తెలిసినదే. బ్రిటీష్ కాలంలో ఎప్పుడు వేసిన మొక్కల్ని కూడా నరికేస్తుంటే డిపార్ట్‌మెంట్ ఎందుకు పట్టించుకోవటంలేదంటే దానికి కొంతవరకు కారణం సిబ్బంది కొరత. 15 ఫ్లయింగ్ స్క్వాడ్స్ మాత్రమే ఉన్నాయి. సిబ్బంది కొరత తీవ్రంగా ఉన్నది. అవినీతి, నిర్లక్ష్యం పెరిగాయి. పర్యవేక్షణ అసలే లేదు. పర్యవేక్షించవలసిన అవసరం ఉన్నది. అందుకు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలి. దానిపై ఏమి చర్య తీసుకుంటారు? దీనిని అరికట్టటానికి ఎటువంటి చర్యలు తీసుకుంటారో మంత్రిగారు చెప్పాలి. చిత్తూరు, కడప, నెల్లూరు జిల్లాల్లో మనకు ఎర్రచందనం విస్తారంగా దొరుకుతుంది. చెన్నై కేంద్రంగా పెట్టుకుని అక్కడనుండి ఇతర దేశాలకు ఈ రెడ్ శాండిల్‌ను స్మగ్లింగ్ చేస్తున్న విషయం డిపార్ట్‌మెంట్‌కు తెలుసు. వారిపైన ఏ చర్యలు తీసుకున్నారు? ఈ సంవత్సరంలో ఎన్ని కేసులు బుక్‌చేశారు? బుక్‌చేసిన కేసెస్‌ద్వారా డిపార్ట్‌మెంట్‌కు ఎంత రెవెన్యూ వచ్చింది? చర్యలు తీసుకుంటున్నామని, కలెక్టర్‌గారి ఆధ్వర్యంలో జిల్లా లెవెల్లో ఒక కమిటి వేశామని మంత్రిగారు చెబుతున్నారు. జిల్లా కలెక్టర్స్ ఎప్పుడూ బిజీగా ఉంటారు. కమిటీలు ఏర్పాటుచేసిన ఇన్ని సంవత్సరాలలో ఏయే జిల్లా కలెక్టర్లు ఎన్నిసార్లు మీటింగ్స్‌పెట్టి రెవ్యూచేశారనే వాస్తవాలు తెలియచేయాలి. దొంగరవాణాకు పాల్పడేవారిపై పి.డి. యాక్ట్‌ను ఎన్నిసార్లు, ఎంతమందిపై ప్రయోగించారు? ఎంతమందిని అరెస్ట్‌చేశారు? దొంగరవాణా అరికట్టటానికి ప్రభుత్వం తీసుకునే చర్యలు ఏమిటనేది మంత్రిగారు సవివరంగా చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. విజయరామరాజు: అధ్యక్షా, గౌరవసభ్యులు ఫార్మర్ ఫారెస్ట్ మినిస్టర్, తాజా మాజీ అటవీమంత్రి. వారి టైమ్‌లో వారు అలాగే వదిలేశారు. ఇప్పుడు అవన్నీ తెచ్చి మమ్మల్ని పట్టుకుంటున్నారు. మీరు తాజా మాజీ మంత్రి కాదా? వారు వేసిన ప్రశ్న ఏమంటే, "అదిలాబాద్, తూర్పుగోదావరి, కడప, చిత్తూరు జిల్లాల నుండి పొరుగు రాష్ట్రాలకు అక్రమంగా కలప రవాణా అవుతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా "అంటే 'లేదండీ' అని సమాధానం చెప్పాను. అక్రమ రవాణాగురించి చాలా కేటగారికల్‌గా సమాధానం చెప్పాను. కడప, చిత్తూరులనుండి మాత్రమే ఎర్రచందనం ఇతర రాష్ట్రాలకు అక్రమంగా రవాణా అవుతోంది. మిగిలినది మన రాష్ట్రంలోనే అక్రమంగా రవాణా జరుగుతోంది. దానికి సంబంధించిన కేసెస్ పెట్టాము. చాలా చర్యలు తీసుకుంటున్నాము. ఇతర రాష్ట్రాలకు కలప రవాణా అవ్వలేదు.

ఉ.9.20

ఎర్రచందనం గురించి ఎన్ని కేసులు పెట్టారని అడిగారు. వారి టైంలో పి.డి యాక్ట్ అసలు లేనే లేదు. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యంగా ప్రపంచంలోనే అరుదైన ఈ ఎర్ర చందనం అక్రమ రవాణాకు సంబంధించి మేము పి.డి యాక్ట్ కింద చర్యలు తీసుకోవడం జరిగింది. మేము 26 పి.డి యాక్ట్ కేసులు పెట్టి 24 మందిని పి.డి చట్టం కింద అరెస్ట్ చేయడం జరిగింది. అలాగే, సీపేజ్ గురించి వారు అడిగారు. గత మూడు సంవత్సరాలలో 1111 ఎర్ర చందనం కేసుల ద్వారా తొమ్మిది కోట్ల నాలుగు లక్షల పదిహేను వేల పదమూడు వందల తొంభై తొమ్మిది టన్నుల ఎర్రచందనంతో సహా 313 వాహనాల్ని పట్టుకున్నాము. వాటిని కాన్ఫిస్కేట్ చేయడం జరిగింది. అలాగే, కాంపౌండ్ ఫీజ్ అన్నారు. గత సంవత్సరంలో తొమ్మిది కోట్ల డెబ్బై రెండు లక్షల కాంపౌండ్ ఫీజును వసూలు చేసి డెబ్బై ఆరు వాహనాల్ని పట్టుకున్నాము. ఇందులో నాలుగు చక్రాల వాహనాలు అరవై ఆరు, మూడు చక్రాల వాహనాలు ఏడు, రెండు చక్రాల వాహనాలు మూడు పట్టుకోవడం జరిగింది.

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు: అధ్యక్షా, సీపేజ్ రూపంలో సుమారు తొమ్మిది కోట్ల రూపాయలకు పైబడి వసూలు చేసామని చెబుతున్నారు. తొమ్మిది కోట్లకు పైబడి వసూలు చేశారంటే ఎంత స్మగ్లింగ్ జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. పి.డి యాక్ట్ గురించి మంత్రి గారు చెప్పారు. ఆ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ గారు ఇక్కడే ఉన్నారు. వారిని అడిగి తెలుసుకోవచ్చు. గత ప్రభుత్వంలో పి.డి యాక్టును పెట్టిన విషయాన్ని మంత్రి గారికి తెలియకపోతే ఆయనను అడిగి తెలుసుకోవచ్చు. మీరు వచ్చినతరువాత ఎన్ని కేసులు పెట్టారో, అవి చెప్పవలసిన అవసరం ఉంది. ఇంకొక విషయం ఏమిటంటే, ఇవ్వాళ రాజంపేట విలేజ్‌లో ఒక వ్యక్తి స్మగ్లింగ్ బాస్‌గా వ్యవహరిస్తున్నారు. అతని పేరు మల్లికార్జున రెడ్డి. ఇతను స్మగ్లింగ్ కింగ్. ఈ విషయం డిపార్ట్‌మెంట్‌కి, అందరికీ తెలుసు. అయినా, అతని మీద ఎందుకు యాక్షన్ తీసుకోలేకపోతున్నారు. ఆయన ఇవ్వాళ అధికారుల మీద జులుం చేసి, ఎంతో ఒత్తిడి తీసుకొచ్చి విపరీతంగా స్మగ్లింగ్ చేస్తుంటే ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇవ్వాళ ఆయన •★★చెప్పుకుంటున్నాడు. నేను ★★ అనడం లేదు, ★★ . అతను డిపార్ట్‌మెంటుపై ఒత్తిడి తీసుకొచ్చి స్మగ్లింగ్ చేస్తుంటే ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంది? ఇంకొక విషయం ఏమిటంటే, గత ప్రభుత్వంలో ఈ స్మగ్లింగ్ చేసే వారిని పట్టుకునే విషయంలో ఏజెన్సీ ప్రాంతాలలో కొంతమంది యువకులను ఇన్‌ఫార్మర్‌గా పెట్టుకొని వారు డిపార్ట్‌మెంట్‌కి ఏమైనా సమాచారం ఇస్తే వారికి బహుమతిగా ఇవ్వడానికి కొంత సీక్రెట్ సర్వీసు ఫండ్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అటువంటి ఫండ్‌ను ఈ సంవత్సరంలో ఎంత రిలీజ్ చేశారు, ఎంత మందికి ఇచ్చారు? వాస్తవాలు చెప్పవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. అంతేకాక మన రాష్ట్రంలో వనసంరక్షణ సమితులున్నాయి. వీటి ద్వారా స్మగ్లింగ్‌ను అరికట్టాలనే ఉద్దేశ్యంతో వారి నుండి వసూలు చేసిన సీపేజ్‌లో యాభై శాతం వన సంరక్షణ సమితులకు బహుమానాలుగా ఇవ్వడం కోసం గతంలో జి.ఒ.యం.ఎస్. నెం. 13 ను ఇష్యూ చేయడం జరిగింది. ఆ జి.ఒ ప్రకారం ఎంత మొత్తాలను వన సంరక్షణ సమితులకు చెల్లించారో చెప్పవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్. విజయరామ రాజు: అధ్యక్షా, గౌరవసభ్యులు అయ్యన్నపాత్రుడు గారు రాజంపేటలో ఏదో తప్పు జరిగిందని అన్నారు. ★★ అని కూడా అన్నారు. వారు అట్లా మాట్లాడకూడదు. అక్కడ మూడు జిల్లాలలో రెడ్డి అని పేరు గల వాళ్లు బోలెడు మంది ఉన్నారు. వాళ్లంతా ★★ అవుతారా? What is this తమాష సార్? రెడ్డి అనే పేరున్నంత మాత్రాన అయిపోతారా? This is a nonsense. I will tell you.వారు గతంలో మంత్రిగా వున్నప్పుడు మొత్తం అడవులంతా అమ్ముకు తినేశారు అధ్యక్షా.

MR. SPEAKER : Allegations made without proper notice will be expunged.

---

• Expunged as order by the Chair.

(INTERRUPTIONS)

శ్రీ ఎస్.విజయరామరాజుః వారు అడిగిన దానికి నేను కరెక్ట్‌గానే సమాధానం చెబుతున్నాను అధ్యక్షా.....

శ్రీ కె. రోశయ్యః ఒకటి అధ్యక్షా, గౌరవ సభ్యులు అయ్యన్నపాత్రుడు గారు ఏదో పేపర్లో వచ్చిందంటున్నారు. పేపర్లలో వచ్చిన వార్తలను ఆధారం చేసుకొని ఇక్కడ లేని మనిషి గురించి ఏదో ★ రాసివుంటేనో లేకపోతే ఫలానా వారి బంధువనో, రాస్తే వాటిని ఆధారం చేసుకొని ఇక్కడ రెయిజ్ చేయడం సబబా? దీనిపై తమరి రూలింగ్ కోరుతున్నాను.

MR. SPEAKER : I have already made it very clear. Allegations చేసేటప్పుడు especially, when you try to make an allegation against a Member of this House and more so, when it comes to the Leader of the House, I expect Members to be in a more responsible manner. If you want to quote, you are entitled to, provided a proper notice is given. The notice will be examined by the Speaker and then you will be permitted to speak. కనుక మొదటి నుండి కూడా రెస్ట్రెయింట్‌గా వుండమనే మాట ఎందుకు చెబుతానంటే అటువంటి ఇష్యూస్ పైన మనం నోటీసు ఇవ్వకముందు ఆరోపణలు చేయడమనేది భావ్యం కాదు. If you want to make an allegation, you are entitled to under a proper notice which unfortunately I have not received. These matters would be expunged. Allegations without a proper notice would be expunged from the records of the House.

శ్రీ టి. దేవేందర్ గౌడ్(మేడ్చల్) : స్పీకర్ సర్......

MR. SPEAKER : Devender Goud Garu, what is that you are quoting?

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః స్పీకర్ సర్...... మీరు ఏ నిర్ణయం తీసుకున్నా ఫరవా లేదు. But the way Minister reacted, the way he replied, this also you must take into consideration. ఈ హౌస్‌లో ఆయన మాట్లాడిన పద్ధతి, వ్యక్తం చేసిన విధానం ఎట్లా వుంది అధ్యక్షా? మంత్రిగా ఆయన సమాధానం ఇచ్చేటప్పుడు he should behave like a proper cultured person. కాని ఆయన వ్యక్తం చేసిన విధానంపై కూడా .......the way he expressed అనే దానిపై కూడా రోశయ్య గారు రియాక్ట్ అయితే..... తమరు కూడా వారిని మందలిస్తే అందరం కూడా దానికి సంతోషిస్తాము సార్. మేము కూడా సరిచేసుకునే ప్రయత్నం చేస్తాము.

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, గౌరవ సభ్యులు దేవేందర్‌గౌడ్ గారికి నేను చెప్పేది ఒకటే. మనం ఆలోచించవలసింది మనం ప్రశ్న వేస్తున్న సమయంలో వారు వాడిన పదాలేమిటి? వాటికి ఏ రకమైన సమాధానం చెప్పాలి? వారు గౌరవప్రదంగా ప్రశ్న వేస్తే మంత్రి గారు కనుక ఈ రకమైన రీతిలో సమాధానం చెబితే తప్పు అని నేను కూడా అంగీకరిస్తాను. మా మిత్రుడికి సలహా కూడా ఇస్తాను. కాని వారు ప్రశ్న వేసేటప్పుడు మాకు ఏమీ అడ్డంకులు లేవు, మా ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేస్తాం అంటే తిరిగి ఆయన ప్రత్యారోపణలు చేశారు. ఆరోపణలు చేస్తే నిన్న కిషన్ రెడ్డి గారు ఒక సలహా చెప్పారు. ప్రశ్నకు మరొక ప్రశ్న వేయడం సమాధానం కాదని. కిషన్‌రెడ్డి గారు చెప్పినటువంటి మాట చూడడానికి బాగానేవుంటుంది. కాని చేయటానికే బాగుండదు. కిషన్ రెడ్డి గారిని మేము ఏమైనా అంటే తిరిగి దానికి ఆయన సరియైన సమాధానం చెప్పరా?ఊరికే కూర్చుంటారా? కనుక సందర్భాన్ని బట్టి దయచేసి ఆలోచించండి. అయ్యన్నపాత్రుడు గారి ప్రశ్న విషయానికి వస్తే ..... అసలు ఈ ప్రశ్నోత్తరాల సమయం మనం కేటాయించుకున్నది ఎందుకంటే.... గవర్నమెంటు దగ్గర నుంచి ఇన్‌ఫర్మేషన్ రాబట్టటానికే ప్రశ్నోత్తరాల సమయం వుంటుంది. అంతేకాని ఈ సమయంలో అలిగేషన్స్ పెట్టటానికి కాదు. లేదూ, ప్రశ్నలకు సమాధానం చెప్పేటప్పుడు వారికి సందేహాలు కలిగితే దాని తరువాత ఆలోచన వస్తే తగు నోటీసు ఇచ్చిన తరువాత తమరి అనుమతి తీసుకొని అలిగేషన్స్ కూడా పెట్టవచ్చు. అంతేకాని అసలు ప్రశ్న వేయడమే మనం ఇన్‌ఫర్మేషన్ గవర్నమెంట్ నుండి రాబట్టడానికి. గవర్నమెంట్ కూడా అక్కడ ఏదో డిపార్ట్‌మెంట్

నుండి చర్చ చేసి తగు సమాచారం కలెక్ట్ చేసి మా దగ్గర ఉన్న సమాచారాన్ని వారికి తెలియజేయడానికి ప్రయత్నం చేస్తుంది. ఎప్పుడైనా ఇన్‌సఫీషియెంట్‌గా సమాచారం ఉంటే మళ్లీ ఫర్ధర్‌గా సమాచారం తీసుకొని మరలా కనుక్కొని చెబుతామని తెలియజేయడం జరుగుతుంది. అందుకని ఈ ప్రశ్నోత్తరాల సమయాన్ని ప్రశ్నోత్తరాలకే పరిమితం చేసుకుంటే ఏరకమైన వివాదంలేదు అధ్యక్షా.

MR. SPEAKER : Members from either side, I reiterate the necessity to be more restraint. Yes, Minister for Forest & Environment, Science & Technology.
ఉ.9.30

శ్రీ ఎస్. విజయరామరాజుః అధ్యక్షా, వారి హయాంలో పి.డి. యాక్టు పెట్టారు . కాని వారి హయాంలో ఒక కేసు కూడా రిజిస్టరు చేయలేదు.

శ్రీసి. హెచ్.అయ్యన్నపాత్రుడుః అబద్ధం సర్.

శ్రీ ఎస్. విజయరామరాజుః అబద్ధం ఏమిటి? నేను రికార్డులు చూసి మాట్లాడుతున్నాను. నా మాట అబద్ధం అయితే ప్రివిలేజ్ మోషన్ మూవ్ చేయండి. వారు మంత్రిగా ఉన్నప్పుడు ఒక్క కేసు కూడా పిడి యాక్టు క్రింద బుక్ చేయలేదు. మా హయాంలో 24 కేసులు బుక్ చేశాము. వాటిలో 22 మందిని అరెస్టు చేసి, జైలులో పెట్టాము. వారింకా జైలులోనే ఉన్నారు. సీక్రెట్ సర్వీస్ ఫండ్ 2003-4లో వారి ప్రభుత్వ హయాంలో రు.10 లక్షలు ఇచ్చారు, 2004-5లో రు.21 లక్షలు, 2005-6లో రు.25 లక్షలు కేటాయించడం జరిగింది. రిక్రూట్‌మెంట్ లేదన్నారు. వారి హ యాంలో బ్యాన్ రూపేణా ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదు. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 80 పోస్టులు పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా చేశాము. దానికి సంబంధించి రిటెన్ టెస్ట్ అయిపోయింది, వైవా కూడా అవుతుంది. కొన్ని రోజులలో రిజల్టు కూడా వస్తుంది. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టులను, బీట్ ఆఫీసర్ పోస్టులు 200 ఫిలప్ చేయడం జరిగింది. సి-ఫీజు క్రింద అపరాధరుసుము క్రింద వసూలు చేస్తున్న దానిల్ప సగం డబ్బును వనసంరక్షణ సమితులకు ఇవ్వడం జరుగుతుంది.

MR. SPEAKER : Question No.182(4956) has been postponed at the request of the Member.

## కొవ్వాడ ప్రాజెక్టు క్రింద నిర్వాసితులకు పునరావాసం

**ప్రశ్న నెం .183(5350)**

సర్వశ్రీ/ శ్రీమతి కె.సుబ్బారాయుడు (నర్సాపురం), పి. సుజాత (ఆచంట), ఎస్.వి. సుబ్బారెడ్డి (పత్తికొండ), ఎస్.మారుతి (చొప్పదండి) - గౌరవనీయులైన భారీ మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారాః

అ. ప్రాజెక్టుల నిర్మాణం వల్ల నిర్వాసితులైన వారికి చేపట్టిన పునరావాస కార్యక్రమాలను పూర్తిగా అమలు పరచని విషయం వాస్తవమేనా?

ఆ. కొత్తరెడ్డిగూడెంలో పాక్షికంగా నిర్మించిన ఇళ్లను పశ్చిమ గోదావరి జిల్లాలో కొవ్వాడ ప్రాజెక్టు నిర్మాణం వల్ల రెడ్డిగూడెంలో తమ ఇళ్లు కోల్పోయిన 65 గిరిజన కుటుంబాలకు కేటాయించిన విషయం కూడా వాస్తవమేనా?

ఇ. అయితే అందుకు గల కారణాలేమిటి?

భారీ మధ్యతరహా సాగునీటి శాఖా మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య):

అ. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ప్రభుత్వం జారీ చేసిన ప్రమాణాల ప్రకారం, ప్రాజెక్టుల నిర్మాణం వల్ల నిర్వాసితమైన కుటుంబాలకు పునరావాస కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

ఆ. గృహనిర్మాణ శాఖ ఎంపిక చేసిన డిజైను ప్రకారం రెడ్డిగూడెం గ్రామంలో ఇళ్లు కోల్పోయిన కుటుంబాలకు కొత్తరెడ్డి గూడెం గ్రామంలో 65 గిరిజన కుటుంబాలకు ఇళ్లను పూర్తిగా నిర్మించడమైంది.

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె. సుబ్బారాయుడు: గౌరవ మంత్రిగారు అ ప్రశ్నకు సమాధానం చెప్పారు. ఈ రోజున రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ప్రాజెక్టులకు సంబంధించి ప్రజలు తీవ్రమైన అలజడితో ఉన్నారు. పునరావాసం మీద, భూముల కాలయాపన రైతులకు తిరిగి ఆ స్థాయిలో భూములు అందించే విషయంలో తీవ్రమైన ఆందోళన ప్రజానీకంలో ఉంది. దీనిని ఎంతవరకు షార్ట్ అవుట్ చేయగలరు? పుస్తకాలు చూస్తే బ్రహ్మాండంగా ఉన్నాయి, ఇవి చూస్తుంటే నాకు కడుపు నిండిపోతుంది. ఈ పుస్తకంలో ప్రాక్టికల్‌గా ఫీల్డులో లేని విషయాన్ని మంత్రిగారికి తెలియపరుస్తున్నాను. చక్కగా 2005 అని కొత్త విధానం వచ్చినట్టు గతంలో లేనట్టుగా పుస్తకం ప్రింట్ చేశారు. ఈ పుస్తకంలోని నిబంధనల ప్రకారం ఏ ఒక్క నిర్వాసితుడికి కాని, రైతాంగానికి కాని ఏప్రాజెక్టులో కాని న్యాయం జరగడం లేదు. రైతాంగం అంతా తీవ్ర ఆందోళనలో ఉన్నారు. మీరు చెబుతున్న అవకాశాలు అమలుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలి. తూర్పుగోదావరి జిల్లా భూపాలపల్లి రిజర్వాయర్ 27 మీటర్సు ఎత్తు పెట్టారు. మరల నీటిని బట్టి 37 మీటర్సు వరకు పెంచడం జరిగింది. మరల పది మీటర్ల ఎత్తు పెంచిన కారణంగా ఆ ఏరియాలో ఉన్న నిర్వాసితులకు న్యాయం జరగడం లేదు. వారికి కూడా న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలి. కొవ్వాడ కాలువ, పోలవరం 1/70 యాక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ ఉండేది. 70 తరువాత ఆ ప్రాంతాలలో రిజిస్ట్రేషన్లు లేవు. అయినప్పటికీ ఆ ప్రాంతాలన్నీ చక్కగా డెవలప్ అయ్యాయి. ఆ భూములన్నీ ఎన్‌టి. రామారావుగారు, చంద్రబాబు గారి టైమ్‌లో పవర్ సప్లై ఎఫెక్టివ్‌గా చేయడం వల్ల గిరిజనులకు , బడుగు వర్గాలకు అధికంగా కనెక్షన్సు ఇవ్వడం వల్ల బంగారు సిరులు పండుతున్నాయి. రకరకాల కమర్షియల్ క్రాప్స్‌తో మంచి ఆదాయం వస్తుంది. ఆ భూములన్నీ ఈ ప్రాజెక్టు ముంపు ఏరియాలలో కాలువలు త్రవ్వడం వల్ల పోతున్నాయి. ఆ భూములు రు.7 లక్షలు, రు.8 లక్షలు విలువ చేసే భూములకు ప్రభుత్వం రు.40 లక్షల నుండి రు.60 లక్షల వరకు ఇస్తున్నారు. ఈనాడు ఉన్న మార్కెట్ వాల్యు ప్రకారం ఇచ్చి రైతాంగాన్ని ఆదుకోవాలి. గృహ నిర్మాణం ఇళు కట్టే ఏరియా ఇళ్లు నిర్మాణం చేస్తామన్నారు. ఇళ్లతోపాటు భూములు కోల్పోయిన వారికి ఇళ్లు, భూములు 40 కి. మీ. దూరంలో ఇస్తే వారికి చాలా కష్టమవుతుంది . మనలాగా వారికి కార్లు, మోటారుసైకిల్సు ఉండవు. ఏ ప్రాంతంలో భూములు కేటాయిస్తున్నారో ఆ ప్రాంతం దగ్గర వారికి ఇళ్లు కేటాయిస్తే బాగుంటుంది. ఇళ్ల నిర్మాణం కూడా కేవలం రు.40 వేలకు పరిమితం చేశారు. స్టీలు, సిమెంటు ధరలు పెరిగిపోవడం వల్ల ఆ డబ్బు సరిపోవడం లేదు. వాళ్ల ఇళ్లు తీసుకొని మీరు ఇచ్చే రు.40 వేలతో సర్దుకోవడం సమంజసం కాదు. పరిమిత రేషియో పెట్టి అనువైన ఇళ్లు రైతు కుటుంబానికి ఉండేలా నిర్మాణం చేయాలని ఎక్కువ మొత్తంలో నిధులు శాంక్షన్ చేయాలని కోరుతున్నాను.

ఉ.9.40

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: గౌరవ సభ్యులు నాకు చాలా మంచి మిత్రులు. అవకాశం దొరికింది కదా అన్ని ప్రశ్నను వదిలి పెట్టి చాలా విషయాలు ప్రస్తావించారు. పునరావాస పుస్తకం కలర్‌ఫుల్‌గా ఉందన్నారు. కాని అవి ఇంప్లిమెంట్ కావడం లేదని అన్నారు. ఏ ఒక్కరికీ న్యాయం జరగడం లేదని అన్నారు. మెరుగైన పునరావాస పథకాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం 2005లో తీసుకువచ్చిన సంగతి వారు గుర్తుంచుకోవాలి. ప్రాజెక్టుల వల్ల ఎక్కడెక్కడ ముంపుకు గురి అవుతున్నాయో వారికి తప్పకుండా న్యాయం జరుగుతుంది. జిల్లా కలెక్టర్ల ద్వారా గుర్తించడం జరుగుతుంది. ఏ ఒక్కరికీ న్యాయం జరగలేదని అనేదానిలో వాస్తవం లేదు.

అవకాశం దొరికినప్పుడు ప్రభుత్వం మీద బురద చల్లే కార్యక్రమం తప్ప ఇంకొకటి కాదు. వారు చాలా అడుగుతారనుకున్నాను. 2000 సంవత్సరంలో ప్రాజెక్టు మొదలైంది. 2003లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఉన్న పునరావస పథకం ప్రకారం ఈ కార్యక్రమాలు తీసుకోవడం మొదలైంది. అప్పుడు కేవలం ఇండ్లకు రు.25 వేలు మాత్రమే శాంక్షన్ చేస్తూ, అది కూడా ప్రభుత్వ పరంగా ఇవ్వకుండా ఐవిపై ఇళ్లు ఇచ్చారని వారి దృష్టికి తెస్తున్నాను. కొవ్వాడ కాలువ పునరావాస పథకం 65 మందికి ఇళ్లు కట్టించడమే కాకుండా రెండు బోర్‌వెల్స్‌తో, నల్లా కనెక్షన్ కూడా ఇవ్వడం జరిగింది. ఒక కమ్యూనిటీ హాల్ రు.9.10 లక్షలకు కేటాయించడం జరిగింది. అంతేకాక రు.5 లక్షలతో ఇంటర్నల్ రోడ్సు, డ్రెయినేజి ఇవ్వడం జరిగింది. పునరావాస పథకంలో బాగస్వాములు అయిన గిరిజనులకు అందరికీ రెండు ఎకరాలు చొప్పున ప్రత్యామ్నాయ భూమి ప్రత్యేకంగా ఇవ్వడం జరిగింది. దానికి ఇంకా 14 ఎకరాల స్థలం ఉంది. అవసరమైన మేరకు ప్రభుత్వం అందరికీ ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంది. ప్రభుత్వం గిరిజనుల పట్ల సానుభూతితో ఉంది. పునరావాస పథకంలో మార్పులు తెచ్చి రు.20 వేలు నుండి రు. 40 వేలు ఇవ్వడం, రెండు హెక్టార్ల బదులు, రెండున్నర హెక్టార్లు భూమి , ల్యాండ్ ఒక హెక్టారు నుండి 1.5 హెక్టార్సు ఇచ్చే విధంగా మార్పులు తీసుకురావడం జరిగింది. పిఎఎఫ్, పిడిఎఫ్ వారికి ల్యాండ్‌లెస్ వారికి 750 రోజులు, మార్జినల్ ఫార్మర్స్ 500 రోజులు, స్మాల్ ఫార్మర్స్‌కు 375 రోజులు, వ్యవసాయ కూలీలకు 625 రోజులు సబ్‌సిస్టెన్స్ ఎలవెన్సు క్రింద డిస్‌ప్లేస్డ్‌కి 240 రోజు దినసరి వేతనం ఇచ్చేలా ఈ పథకం రూపొందించబడింది. మీ అనుమానాలకు ఆస్కారం లేకుండా గతంలోకంటే మెరుగైన దాని ప్రకారంగా నిధులు కేటాయిస్తూ పనులు చేస్తున్న సంగతి వారి దృష్టికి తెస్తున్నాను. తోటల విషయంలో ల్యాండ్ అక్విజిషన్ గురించి అడిగారు. ఇప్పటివరకు భూములు కోల్పోతున్న రైతులకు వారి సమ్మతి మేరకు సేకరించి చర్యలు చేపట్టాము. దీనికి అప్పీలు సౌకర్యం ఉంది. ఇప్పటి వరకు ప్రజల సహకారంతో నిర్బంధ చేసుకునే చట్టం చేతులలోకి తీసుకోకుండా చేసే కార్యక్రమం సాగుతుంది. తోటల గురించి ప్రస్తావించారు. ఈ మధ్య జిఒలను సవరించి కొత్త పండ్ల చెట్లను ఇంక్లూడ్ చేసి 1992 రేట్సు కంటే ప్రస్తుతం ఉన్న రేట్సు ప్రకారం తోటల పెంపకంలో ఉన్న రైతులకు ఈనాడు ఉన్న విధంగా సవరించడం జరిగింది. భూపాలపల్లిలో 27 నుండి 37 మీటర్సు వరకు పెంచారని అన్నారు. ఆ సమాచారం నాదగ్గర లేదు. I will certainly look into that. I personally will check with the Hon'ble Member. As far as the rehabilitation is concerned, the Government will certainly will do that. రీహెబిలిటేషన్ సెంటర్సు వారికి ఇచ్చే వ్యవసాయ భూములకు దగ్గరగా ఉండాలని చెప్పారు. అది ప్రభుత్వ దృష్టిలో ఉంది. ఆ విధంగా చూస్తున్నాము. పునరావాస్త పథకమునకు అనుగుణంగా ఈ కార్యక్రమాలు చేస్తాము. అనుమానాలకు, ఆరోపణలకు మరేవిధమైన ఆస్కారం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరిగింది.

శ్రీ కె. సుబ్బారాయుడుః భూములు కోల్పోయిన రైతులు ఆల్టర్‌నేటివ్ ల్యాండ్ కాకపోతే వారికి నష్టపరిహారం ఇచ్చే విధంగా కాని భూములు కోల్పోయిన రైతులు వేరే రైతుల దగ్గర భూములు కొనేటప్పుడు రూల్ 1/70 యాక్టు మా జిల్లాలో ఉండడం వల్ల 30 సంవత్సరాల నుండి రిజిస్ట్రేషన్సు లేవు. రు.7 లక్షలు ఉండే భూమికి రిజిస్ట్రేషన్సు కేవలం రు.30వేలు ఉన్నాయి. భూములు కోల్పోయిన రైతాంగాన్ని ఆదుకోవడానికి వేరే వారి దగ్గర నుండి తీసుకుని ఇచ్చే వారికి, భూములు కోల్పోయిన వారికి న్యాయం జరగడానికి మార్కెట్ వాల్యూను ఇచ్చే విధంగా చేయాలి. కలెక్టరు, జాయింట్ కలెక్టర్లు వస్తున్నారు ఆ స్థాయిలో ఈ రోజు రేటుకు అనుగుణంగా రైతాంగానికి న్యాయం జరగడం లేదు. ప్రాక్టికల్‌గా ఫీల్డులో జరుగుతున్న విషయం . వారికి మేలు చేయాలి. కొవ్వాడ కాలువ దగ్గర మొన్న పడ్డ వర్షాల వల్ల పూర్తిగా గండి పడిపోయింది. పిసిసి ఛైర్మన్‌గారు, సోనియాగాంధీగారు, ముఖ్యమంత్రిగారు, మంత్రిగారు , సంబందిత అధికారులు వచ్చి చూశారు. గండ్లు పూడ్చిస్తామని చెప్పారు. ఇప్పటి వరకు ఒక్క గండి కూడా పూడ్చలేదు. ఒక్క పైసా కూడా మంజూరు కాలేదు. స్పెషల్ ఆఫీసర్ సీతారామారావుగారు వచ్చి వెరిఫై చేశారు. కాని ఒక్క గండి కూడా పూడ్చలేదు. పంటలు పండితే పంట తెచ్చుకోవడానికి అవకాశం లేదు. రెయినీ సీజన్‌లో వర్షాలు పడితే ఆ ప్రాంతం అంతా కొల్లేరుగా మారే ప్రమాదం ఉంది. పిఎఎఫ్ విషయంలో న్యాయం జరగలేదు. చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: 1/70కి సంబంధించి ప్రభుత్వం పరిశీలిస్తుంది. ఆ రైతులకు చట్టపరిధిలో ఉండే రేటు ప్రకారం సానుకూలంగా ఉండే విధంగా వారు ఒప్పుకునే విధంగా మంచి రేటు ఇవ్వాలని ప్రభుత్వం పరిశీలన చేస్తుంది. కొవ్వాడ కాలువ గురించి అడిగారు. దీని విషయంలో నేను ప్రత్యేకంగా శ్రద్ధ వహించి, పునరావాస పథకంలో భాగంగా ప్రభుత్వం గత పాలసీ కంటే మెరుగైన పథకాన్ని ఇచ్చేలా చూస్తుంది. లక్ష్మీపురంలో ఆ గ్రామానికి తరలించే వారందరికి 56 కటుంబాలకు ఆల్టర్‌నేట్ హౌస్ సైట్సు ఇచ్చే కార్యక్రమం ప్రారంభించింది. రు.34 వేలతో కట్టబడిన ఇళ్లకు పూర్తిగా వసతులు లేవని అడిగిన మేరకు ప్రభుత్వం అన్ని వసతులు కల్పించడానికి వరండాలు, ఇండివిడ్యువల్ లెట్రిన్సు మీద స్లాబ్సు వేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. మిగతా సదుపాయాలు, సౌకర్యాలు గత పాలసీలో లేనప్పటికీ గిరిజనులకు ఇప్పుడున్న పునరావాస పథకంలో భాగంగా తెలుపబడిన విధంగా చర్యలు తీసుకుంటున్నాము.

## వృత్తి విద్యా ఉపాధ్యాయులకు వేతనాలు

ప్రశ్న నెం .184(4755)

సర్వశ్రీ డా.సిహెచ్. వంశీకృష్ణ (అచ్చంపేట), గురునాథరెడ్డి (కొడంగల్), పి. వీరన్న (మహబూబ్‌నగర్) – గౌరవనీయులైన ఉన్నత విద్యాశాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచెస్తారా:

అ. వొకేషనల్ ఉపాధ్యాయులు చాలా అత్యల్పంగా జీతాలు పొందుతున్న విషయం వాస్తవమేనా?

ఆ. అయితే ఈ వొకేషనల్ ఉపాధ్యాయులకు పే–స్కేలు నిర్ణయించేందుకు ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా?

ఇ. అయితే, ఆ వివరాలేమిటి?

**ఉన్నత విద్యాశాఖామాత్యులు (శ్రీ పిన్నమనేని వెంకటేశ్వరరావు ):**

అ. లేదండీ

ఆ. లేదండీ

ఇ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ వంశీకృష్ణ : నేను అడిగిన క్వశ్చన్ మినిస్టర్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించింది. ఇది హయ్యర్ ఎడ్యుకేషన్ మినిస్టరుగారికి వెళ్లింది. కొన్ని స్కూల్సులో కొన్ని జిల్లాపరిషత్తులలో హైస్కూల్సులో , గవర్నమెంట్ హైస్కూల్సులో , ఎయిడెడ్ హైస్కూల్సులో కొన్ని ఒకేషనల్ కోర్సులు ప్రవేశ పెట్టారు. అక్కడ పని చేసివారికి పే– స్కేలు ఇవ్వాలి.

ఉ.9.50

శ్రీ పిన్నమనేని వెంకటేశ్వర రావు: అధ్యక్షా, ఈ ప్రశ్న హయ్యర్ ఎడ్యుకేషన్‌కి సంబంధించినది కాదన్నారు కాబట్టి పోస్ట్‌పోన్‌మెంట్‌కి అవకాశం ఇస్తే వారికి బాగుంటుంది మాకు బాగుంటుంది. లేదూ నోట్ చేసుకుని చెప్పమంటే, అట్లాగే చెబుతాను.

MR. SPEAKER: There is little ambiguity. I will **postpone the question** and get it listed again.

## థర్మల్ విద్యుచ్ఛక్తి కేంద్రాలలో విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయుట

ప్రశ్న నెం.185(5400)

Sri K. Eshwar (Maidaram), K.Lingaiah (Nerella), E. Rajender (Kamalapur), T. Harish Rao (Siddipet), Smt. M. Padma Devender Reddy (Ramayanpeta), T. Padma Rao (Secunderabad) - Will the Minister for Information and Public Relations, Energy and Coal be pleased to state:

a) The thermal power station wise quantum of power being produced in the state, the expenditure being incurred for production of a unit in those stations;

b) Whether there is any proposal with the Government to increase the production capacity of those stations; if so, the station wise details along with the capacity to be increased; and

c) The reasons for not setting up of power stations at Bhupalapalli?

**MINISTER FOR INFORMATION AND PUBLIC RELATIONS (SRI MOHD. SHABBIR ALI):**

a) The present installed capacity of APGENCO Thermal Station is 2962.5 MWs. The average cost of production of thermal stations is 168 Ps / Kwh. The quantum of energy generated station wise and its production cost during the current year so far is as follows:

| S.No. | Name of the Thermal Station | Installed Capacity (MW) | Generation Sofar (MU) | Production per unit Ps/Kwh |
|---|---|---|---|---|
| 1. | Vijayawada Thermal Power Station (6 X 210 MW) | 1260 | 8786 | 152 |
| 2. | Rayalaseema Thermal Power Station (2 X 210 MW) | 420 | 2069 | 277 |
| 3. | Kothagudem Thermal Power Station (ABC) (4 X 60 MW + 4 X 120 MW) | 720 | 4234 | 146 |
| 4. | Kothagudem Thermal Power Station (Stage-V) (2 X 250 MW) | 500 | 3112 | 171 |
| 5. | Ramagundam Thermal Power Station-B (1 X 62.5 MW) | 62.5 | 359 | 166 |
| | Total | 2962.5 | 18560 | |

All the above Thermal Power Stations are operating to their rated capacity.

b) Yes sir. AP GENCO has already programmed to enhance the production capacity of following existing thermal stations:

| S.No. | Name of the Thermal Station | Proposed Capacity Addition(MW) |
|---|---|---|
| 1. | V.T.P.S. | 500 |
| 2. | R.T.P.S. | 420 |
| 3. | K.T.P.S. (Stage-V) | 500 |
| | Total | 1420 |

c) Due to the non-clearance of the project by the Forest Department, the original location of Bhoopalapally Thermal Power Station (1 X 500 MW) at Neredupally village has been shifted to Chelpur village which is free from reserve forest and is also by the side of the Sate Highway.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, మొన్న ఈ మధ్య కాలంలో విద్యుత్ పైన చర్చ జరిగింది. ఆ రోజు మంత్రి గారు రిటన్‌గా సమాధానం ఇచ్చారు. ఈరోజు ఇచ్చిన సమాధానం డిఫరెంట్‌గా ఉంది. ఆరోజు ఇచ్చిన సమాధానం చూసే, కొత్తగూడెంలో థర్మల్ పవర్ స్టేషన్ పెడుతున్నారని ఎక్కడా చెప్పలేదు. రాయలసీమలో, విజయవాడలో పెడతామని చెప్పారు. ఈరోజు ప్రశ్న దాని మీద అడిగేసరికి కొత్తగూడెంలో కూడా పెడుతున్నాము అని చెప్పి ఈ సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. విద్యుత్ రంగంలో తెలంగాణాకు అన్యాయం జరుగుతుందని మీ ద్వారా సభ దృష్టికి తేవాలని మా ఉద్దేశ్యం, ఈ అన్యాయాన్ని సవరించాలని మా ప్రయత్నం. ఈ రాష్ట్రంలో బొగ్గు కేవలం తెలంగాణా ప్రాంతంలోనే అదీ ఉత్తర తెలంగాణాలో నాలుగు జిల్లాలలో ఉంది. ఈ బొగ్గుతో ఉత్పత్తి అయ్యేటువంటి కరెంట్‌కు రాష్ట్రంలో మూడు చోట్ల థర్మల్ పవర్ స్టేషన్స్ ఉన్నాయి. తెలంగాణా ప్రాంతంలో ఉత్పత్తి అయ్యే బొగ్గును విజయవాడకు, కడపలో ఆర్‌టిటిపికి పంపడం జరుగుతుంది. విద్యుత్ ప్రాజెక్టులు ఎక్స్‌ప్యాన్‌షన్ చేయవలసిన వైనంలో గత ప్రభుత్వం విజయవాడలో 500 మెగావాట్లు, కొత్తగూడెంలో 500 మెగావాట్లు, రాయలసీమలో 400 మెగావాట్లతో ఈ పవర్ ప్రాజెక్టులను ఎన్‌హాన్స్ చెయ్యాలని నిర్ణయం తీసుకున్నారు. నిర్ణయం మూడింటికి తీసుకున్నారు కాని జరిగింది ఏమిటి? రాయలసీమ థర్మల్ పవర్ స్టేషన్‌కు డబ్బులు పెట్టారు, పని అయిపోయింది, ఈ జూన్‌కి ప్రొడక్షన్ రాబోతుంది. విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్‌కు డబ్బులు పెట్టారు, ప్రొడక్షన్ తయారవుతుంది, వచ్చే సంత్సరానికి రాబోతుంది. తెలంగాణాలో ఉన్న కొత్తగూడెం పవర్ స్టేషన్‌కి వచ్చేసరికి ఎక్కడా కాగితం కదలలేదు, ఒక్క నయాపైసా కూడా కేటాయించలేదు, దాని పని ప్రారంభం కాలేదు. కొత్తగూడెంలో బొగ్గు ఉత్పత్తి అవుతుంది. కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్‌కి కావలసినటువంటి కోల్ లింకేజ్, పక్కనే ఉన్నటువంటి కిన్నెరసాని రిజర్వాయర్ నీళ్లు, రైలు ఫెసిలిటీ, రోడ్డు ఫెసిలిటీ అన్ని అవైలబుల్‌గా ఉన్నాయి. Technical aspects తో చూసుకుంటే మోస్ట్ సూటబుల్ ప్లేస్ కొత్తగూడెం. దానిని వదిలిపెట్టి ఆర్.టి.పి.పికి అంటే ఎట్లా? పోయిన సంవత్సరం ఏమయ్యింది అంటే, నీళ్లు లేక థర్మల్ ప్రొడక్షన్ ఆగిపోయింది. బొగ్గు ఇక్కడ నుండి అక్కడికి పోవాలి. బొగ్గు ఇక్కడ ఉంది, నీళ్లు

ఇక్కడ ఉంటాయి, ఇక్కడ ప్రాజెక్టులు కట్టమంటే, ఎందుకు అన్యాయం చేస్తున్నారు. ఆంధ్ర ప్రాంతంలో ఓడరేవులు కట్టుకుంటున్నారు. తెలంగాణా ప్రాంతంలో ఓడరేవులు కట్టమని మేము అడుగుతున్నామా? మా దగ్గర బొగ్గు ఉంది, నీళ్లు ఉన్నాయి, ప్రాజెక్టులు కట్టమంటున్నాము. మా బొగ్గుతో, మా నీళ్లతో ఇక్కడ ప్రాజెక్టులు కట్టకుండా అక్కడ కడతామంటారేంటి? ఇదెక్కడి అన్యాయం సార్? ఈ మధ్య కేంద్రప్రభుత్వం బడ్జెట్ పెట్టినప్పుడు, మెగా పవర్ ప్రాజెక్టులు 5 ఇంటిని పెట్టాలని నిర్ణయించారు. ఒకొక్క మెగా పవర్ ప్రాజెక్టు 25 కోట్ల రూపాయలతో పెడతామని చెప్పారు. మంత్రి గారు లేచి, మాకు కూడా మెగా పవర్ ప్రాజెక్టు ఆంధ్ర రాష్ట్రానికి కావాలి అన్నప్పుడు, కేంద్ర ఫైనాన్స్ మినిస్టర్ చిదంబరం గారు మాట్లాడుతూ, తప్పకుండా పరిశీలిస్తామని చెప్పారు. ఈ మధ్య కాలంలో ముఖ్యమంత్రి గారు ఢిల్లీ వెళ్లినప్పుడు ఈ మెగాపవర్ ప్రాజెక్టును కాకినాడలో పెడతామని ఒక రిప్రజెంటేషన్‌ని ఇచ్చారు. తెలంగాణాలో పెడితే ఏమిటి తప్పు? తెలంగాణాలో బొగ్గు చాలా ఉంది. తెలంగాణాలో పెట్టే పరిశీలనలో ఉందా, కొత్తగూడెం పవర్ స్టేషన్‌ను వెంటనే ప్రారంభించాలి. ఇక్కడ నుండి బొగ్గు విజయవాడకు, కడపకు తీసుకెళ్లాలంటే ట్రాన్స్‌పోర్టేషన్ కాస్ట్ చాలా ఎక్కువ అవుతుంది. పర్ యూనిట్ ఉత్పత్తి అయ్యే రేటు చూసుకుంటే, రాయలసీమ పవర్‌స్టేషన్‌లో రెండు రూపాయల డెబ్బై ఏడు పైసలు అయితే, కొత్తగూడెం పవర్ స్టేషన్‌లో రూపాయి నలభై పైసలకు ఉత్పత్తి అవుతుంది. దాదాపు రూపాయి ముప్పై పైసలు ఒక యూనిట్ మీద ఎక్కువ స్పెంట్ చెయ్యవలసిన అవసరం ఏముంది? ఇక్కడ అన్ని రకాల వసతులున్నప్పుడు ఎందుకు ప్రారంభించడం లేదు? ఈ రకమైన వివక్షత ఎందుకు చూపుతున్నారని సూటిగా సమాధానం చెప్పాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లుగా తెలంగాణాకి కొత్త ప్రాజెక్టులు, పాత ప్రాజెక్టులు ఇవ్వడం జరిగింది. తెలంగాణా, ఆంధ్రా, రాయలసీమలో చూస్తే, విజయవాడలో 1260, రాయలసీమలో 420, తెలంగాణాలో 1282 మెగా వాట్లు తయారవుతుంది. ఆర్.టి.పి.పి విషయంలో సభ్యులు చెప్పారు. ప్రతి చోట జనరేషన్‌స్టేషన్ ఉంటే దాని మీద లాస్ వస్తుంది. కొత్తగూడెం, రామగుండం, విజయవాడ నుండి రాయలసీమకు వెళ్లాలంటే ట్రాన్స్‌మిషన్ లాస్ ఎక్కువ అవుతుంది. ఈ నిర్ణయం ఇవ్వాళ తీసుకున్నది కాదు. ఎప్పుడు తీసుకున్నా అన్ని చోట్లా మనకు కావాలనే తీసుకుంటాము. హైదరాబాదుకు దగ్గర 2100 మెగావాట్లకు గ్యాస్ బేస్డ్ ప్రాజెక్టు కట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. చాలా పెద్ద ప్రాజెక్టు. కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ స్టేజ్.6 2010, అక్టోబర్ వరకు పూర్తి చేస్తాము. దాని ఎస్టిమేటెడ్ కాస్ట్ 2100 కోట్లు ఉంది. 2010 సంవత్సరానికి పూర్తి చేస్తామని సభ్యునికి తెలియజేస్తున్నాను. తెలంగాణాలో భూపాల్‌పల్లిలో 500 మెగావాట్ల ప్రాజెక్టుకు నవంబర్, 2005 నుండి పనులు మొదలు పెట్టాము. 1, మార్చి, 2006కు ఫారెస్ట్ అండ్ ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ రావడం జరిగింది. దానికి తొంభై కోట్ల రూపాయలు అడ్వాన్స్ అమౌంట్‌ని, బి.హెచ్.ఇ.ఎల్‌కు టర్బైన్స్ నిమిత్తం ఇవ్వడం జరిగింది. వరంగల్ జిల్లా కలెక్టర్ గారికి 28 కోట్ల రూపాయలు ల్యాండ్ అక్వైర్ చెయ్యడానికి ఇవ్వడం జరిగింది. 2008 సంవత్సరానికి భూపాలపల్లిలో 500 మెగా వాట్ల థర్మల్ పవర్ స్టేషన్‌ని కంప్లీట్ చేస్తామని మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ.10.00

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, గౌ.మంత్రిగారు మాట్లాడుతూ, తెలంగాణ ప్రాంతానికి ఏదో ఫేవర్ చేసినట్లుగా చెపుతున్నారు. తెలంగాణ ప్రాజక్టు విషయానికి వస్తే, ల్యాండ్ అక్విజిషన్‌లో ఉంటుంది, రాయలసీమ ప్రాజక్టు ఏమో ఈ సంవత్సరమే స్టార్ట్ అవుతుంది. విజయవాడలోని ప్రాజక్టు వచ్చే సంవత్సరమే ప్రారంభమువుతుంది. అదే తెలంగాణ ప్రాంతానికి వచ్చేసరికి 2008, 2010 సంవత్సరంలో చూద్దాం, ల్యాండ్ అక్విజిషన్ చేస్తున్నాము, కలెక్టరుకు పైసలు ఇచ్చామంటున్నారు. అక్కడేమో ప్రాజక్టు కట్టండి, చేయండి, ఇక్కడి నుండి బొగ్గు తీసుకుని వెళ్లి అక్కడ next year కల్లా స్టార్ట్ చేయండని చెపుతున్నారు. తెలంగాణ వచ్చేసరికి 2008లో చూస్తాము, 2010లో చూస్తామని చెపుతున్నారు. ఇంకొకటి అధ్యక్షా, భూపాలపల్లి విషయంలో 500 మె.వా. ప్రాజక్టు పెట్టామని చెపుతున్నారు. అక్కడ కావలసినంత బొగ్గు, దానికి 40 కి.మీ. దూరంలోనే గోదావరి నీళ్లు పుష్కలంగా ఉన్నాయి. కాబట్టి దానిని 2000 మె.వా.కు పెంచే అవకాశం ఉంది. 4 **X** 500 మె.వా. ప్రాజెక్టు చేసే ఆలోచన

ప్రభుత్వంలో ఉండే. కాని మీరు ఈనాడు పెట్టింది కేవలం 500 మె.వా. మాత్రమే. అంతేకాకుండా అధ్యక్షా, పిట్ హెడ్ అంటారు. కొత్తగూడెం, భూపాలపల్లిలో బొగ్గు గని నుండి బొగ్గు నేరుగా కన్వేయర్ బెల్ట్ ద్వారా థర్మల్‌స్టేషన్‌కు వస్తుంది. అంటే దానికి రైలు అవసరం లేదు, బస్సు అవసరం లేదు, లారీ అవసరం లేదు. దాని వల్ల ట్రాన్స్‌మిషన్ లాసెస్ ఉండవు. అదే రాయలసీమలోని ప్రాజక్టుకు అయితే లారీల ద్వారా, ట్రెయిన్‌ల ద్వారా బొగ్గును తీసుకుని వెళ్లి, అక్కడ దానిని అన్‌లోడ్ చేసి, మళ్లీ ఆ బొగ్గును లారీల ద్వారా థర్మల్ స్టేషన్ వరకు తీసుకుని వెళ్లాలి. ఇక్కడ ఇంత మంచి అవకాశం ఉండగా, అక్కడ ఎందుకు పెడుతున్నారు? రాయలసీమలో కేవలం 420 మె.వా. విద్యుత్ ప్రాజక్టు మాత్రమే ఉందని మంత్రిగారు అంటున్నారు. నేను ఏమంటాను అంటే, రాష్ట్రంలో పోర్టులన్నీ ఆంధ్రలోనే ఉన్నాయని. తెలంగాణలో ఒక్క పోర్టు కూడా లేదు. కాబట్టి అలా కాదు. ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ పెట్టాలి. అక్కడ ఇంత ఉంది, ఇక్కడ ఇంత ఉంది అని చెప్పడం భావ్యం కాదు. ట్రాన్స్‌పోర్టేషన్ వల్ల ప్రతి యూనిట్‌కు అదనంగా రూ.1.30 ఎక్కువ అవుతుంది. భవిష్యత్తులో ఇంకా ఇబ్బంది అవుతుంది. కాబట్టి ఉన్న దగ్గర కన్సిడర్ చేయండి. రామగుండంలో థర్మల్ స్టేషన్ ఉంది. అక్కడ బిపిఎల్‌తో అగ్రిమెంట్ కుదిరి అయిదు సంవత్సరాలు అయింది. బిపిఎల్ వారు ఇప్పటి వరకు రూ 300 కోట్లు ఖర్చు పెట్టారు. క్వార్టర్స్ కట్టారు. మరి రామగుండంలో థర్మల్ స్టేషన్‌ను ఎందుకు ప్రారంభించలేదు? కొత్తగూడెం ప్రాజక్టుపై వివక్షత, భూపాలపల్లి ప్రాజక్టుపై వివక్షత. రామగుండం ప్రాజక్టుపై వివక్షత. ఎక్కడ సార్, మీ సిన్సియార్టీ? కాబట్టి మేము డిమాండ్ చేసేది, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మెగా పవర్ ప్రాజక్టును భూపాలపల్లిలో గాని లేదా ఎక్కడ బొగ్గు నిక్షేపాలు అధికంగా ఉంటే అక్కడ తెలంగాణ ప్రాంతంలో ఎక్కడైనా సరే నిర్మించాలని.

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, ఎక్కడ అవసరం ఉంటే, అక్కడ తప్పకుండా కొత్త ప్రాజక్టులను తెచ్చే ప్రయత్నం చేస్తాము. భూపాలపల్లిలో 500 మె.వా. ప్రాజక్టు నవంబరు, 2005 ఆల్‌రెడీ జీరో డెడ్‌లైన్ మొదలయింది. టెండర్స్ అయిపోయాయి, డబ్బులు కట్టేశాము. అయితే దాని స్థాయిని పెంచాలని అంటున్నారు. తప్పకుండా ఎగ్జామిన్ చేయిస్తాము. అయితే గతంలో అక్కడ కేవలం 220 మె.వా. ఉత్పత్తి సామర్థ్యం మాత్రమే ఉండే. ఇప్పుడు ఒకేసారి ఒకే టర్బయిన్‌తో 500 మె.వా. ఉత్పత్తి చేయించడం జరుగుతుంది. ఎక్కడెక్కడ అవసరం ఉంటే, అక్కడ తప్పకుండా ప్రాజక్టులు తేవడానికి ప్రయత్నిస్తాము. తెలంగాణ ప్రాంతంలోని ప్రాజక్టుల ద్వారా 3334 మె.వా. విద్యుత్ ఉత్పత్తి అవుతుంటే, రాయలసీమలో కేవలం 420 మె.వా., ఆంధ్రలో 2150 మె.వా. విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. కాబట్టి తెలంగాణ ప్రాంతంలోనే ఎక్కువ పర్సేంటేజ్ ఉందని గౌ.సభ్యులకు తెలియచేస్తున్నాను.

MR. SPEAKER: **Question No.4769 (186) has been postponed at the request of the Member.**

(టిఆర్ఎస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఈ రోజు ఎనర్జీ, కోల్ మీద డిమాండ్స్ ఉన్నాయి. అందులో మాట్లాడండి.

(అంతరాయం కొనసాగింపు)

డిమాండ్స్ మీద మాట్లాడటానికి మీకు అవకాశాలు వస్తాయి.

DR. G. VIJAYA RAMA RAO (Station Ghanpur): We have a point and we want to register our protest. ప్రొటెస్టు చేయడానికి కూడా మాకు అవకాశం ఇవ్వకపోతే ఎట్లా?

మిస్టర్ స్పీకర్ : ప్రతి ప్రశ్నకు ప్రొటెస్టు అంటే ఎట్లా? ప్రొటెస్టు అనే దానిని when there is no other option then only you should use protest. చర్చించడానికి వేరే ఆప్షన్స్ ఉన్నాయి. You should use these options very rarely. ప్రతి దానికి ప్రొటెస్టు అంటే విలువ ఏముంటుంది? చెప్పండి.

డా. జి. విజయరామారావు : సార్, విద్యుత్ ఉత్పాదన రంగానికి కావలసిన బొగ్గు, నీళ్లు, భూమి వంటి ముడిసరుకు అంతా తెలంగాణ ప్రాంతంలోనే ఎక్కువుగా లభ్యమవుతున్నాయి. రాయలసీమలో ఏమో బొగ్గు లేదు. నీళ్లు లేవు. మీరు వందలాది కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాజక్టుకు బొగ్గు రవాణా చేస్తారు. మంత్రిగారు చెపుతున్నారు ట్రాన్స్‌మిషన్ లాసెస్ తక్కువుగా ఉండాలంటే, ట్రాన్స్‌మిషన్ లాసెస్ సేవ్ చేసేందుకు రాయలసీమలో యూనిట్ ఉంటే తప్ప సాధ్యం కాదని అంటున్నారు. అసలు ట్రాన్స్‌పోర్టేషన్‌కు, ట్రాన్స్‌మిషన్ లాసెస్‌కు తేడా ఎంత వస్తుంది? What is the cost of coal transportation and what is the cost of water transportation? And what is the difference between the transmission rate and the transportation rate? ఇక్కడ చాలా వ్యత్యాసం ఉంది. ట్రాన్స్‌పోర్టేషన్ వల్ల విద్యుత్ ఉత్పాదనపై అధికంగా ఖర్చు చేయవలసి వస్తుంది. దాని వల్ల వినియోగదారునిపై ఆ భారమంతా పడుతుంది. ఇప్పటికే రోజు రోజుకి వినియోగదార్ల మీద ప్రభుత్వం భారం వేస్తోంది. విద్యుత్ ఉత్పాదనకు ముఖ్యంగా అవసరమయ్యే ముడిసరుకు అధికంగా లభించే తెలంగాణ ప్రాంతంలో విద్యుత్ ప్రాజక్టుల ఏర్పాటులో ప్రభుత్వం ముందు నుండి నిర్లక్ష్యం వహిస్తూ వచ్చినందుకు, ఇక్కడ తక్షణమే ప్రాజక్టులను ప్రారంభించనందుకు, ఇక్కడ నిధులు కేటాయించనందుకు నిరశనగా టి.ఆర్.ఎస్. పక్షాన మేము వాకౌట్ చేస్తున్నాము.

(తె.రా.స.కు చెందిన గౌ.సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )

శ్రీ మహ్మద్ అలీ షబ్బీర్ : అధ్యక్షా, నేను చాలా క్లియర్‌గా చెప్పాను. తెలంగాణ ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న థర్మల్, హైడ్రో ప్రాజక్టులు గురించి. కొత్తగా భూపాలపల్లి ప్రాజక్టు 500 మె.వా., కొత్తగూడెం లో 500 మె.వా., హైదరాబాద్ సమీపంలో 2100 మె.వా. గ్యాస్ బేస్డ్ పవర్ ప్రాజక్టు, జూరాల ప్రాజక్టు 2234 మె.వా. మొత్తం 3334 మె.వా. విద్యుత్ ఉత్పత్తి ఒక్క తెలంగాణ ప్రాంతంలోనే జరుగుతోంది. అలాగే రాయలసీమలో ఆర్‌టిపిఎస్ స్టేజ్ 2 వచ్చి 420 మె.వా., కోస్టల్‌లో విటిపిఎస్ స్టేజ్ 5 వచ్చి 500 మె.వా., నాగార్జునసాగర్ టేయిల్ పాండ్ వద్ద 50 మె.వా., కృష్ణపట్నం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ 1600 మె.వా. అంటే మొత్తం 2150 మె.వా. వస్తుంది. రాష్ట్ర మొత్తం మీద ఉత్పత్తి అయ్యే 5904 మె.వా. విద్యుత్‌లో అత్యధికంగా తెలంగాణలో 3334 మె.వా. ఉత్పత్తి అవుతోంది. థర్మల్, గ్యాస్ మరియు హైడ్రో ప్రాజక్టుల ద్వారా జనరేషన్ అయ్యే విద్యుదుత్పత్తిలో 54 శాతం తెలంగాణకే వస్తోంది.

## దోభీ ఘాట్ల నిర్వహణ

ప్రశ్న నెం.187(5370)

Sri Chada Venkat Reddy (Indurthi), G. Demudu (Chintapalli), P. Venkat Reddy (Munugodu), Shaik Nasar Vali (Vijayawada West), R. Ravindra Kumar (Devarakonda) and P. Venkateswarlu (Bhadrachalam) - Will the Minister for Rural Development, Rural Water Supply, Employment Generation and Backward Classes Welfare be pleased to state:

a) The total number of Dhobi Ghats constructed for the convenience of washermen in the state;
b) The Department to which the maintenance of the Dhobi Ghats has likely been entrusted;
c) Whether it has been brought to the notice of the Government that the washermen are experiencing hardships due to absence of proper maintenance and facilities in Dhobi Ghats in many places; and
d) if so, the action to be taken by the Government for providing facilities and proper maintenance of the Dhobi Ghats?

**MINISTER FOR BACKWARD CLASES WELFARE (SRI D. SRINIVAS):**

a) Sir, construction of 1976 Dhobi Ghats has been completed in the State.
b) The maintenance of Dhobi Ghats has been entrusted to local bodies concerned i.e., Gram Panchayats, Municipalities and Municipal Corporations.
c) Yes, sir.
d) Government has accorded permission to utilize 20% of the budgetary allocation for the construction of Dhobi Ghats for taking up repairs wherever required.

ఉ.10.10

శ్రీ పి. వెంకటరెడ్డి: అధ్యక్షా, మన గ్రామీణ ప్రాంతంలో రజకులు ఈ వృత్తిమీద ఆధారపడి జీవిస్తున్నారు. గత ప్రభుత్వందీనికి అత్యంత ప్రాధాన్యతను యివ్వలేదు. ఈ ప్రభుత్వం యిచ్చినట్లు యిప్పటివరకు మేము గమనించలేదు. మేము స్పెసిఫిక్‌గా ఎన్ని గ్రామాలలో దోభీఘాట్ల నిర్మాణం పూర్తి అవుతుంది అని అడిగితే సంఖ్య చెప్పారు. సక్రమంగా నిర్వహింపబడుతున్నాయా అని అడుగుతే సమాధానం రాలేదు. నాకు తెలిసినంతవరకు దోభీఘాట్ల నిర్మాణం జరిగింది గాని అవి సక్రమంగా నడుస్తున్నాయా, లేదా, అవకతవకలు వున్నాయా అనేది ప్రభుత్వం గమనించడం లేదు. ఈనాడు ఇందుర్తి నియోజకవర్గంలోని ఉల్లంపల్లిలో రేవు తవ్వారు, బావి లేక ఏళ్ల తరబడి యిన్‌కంప్లీట్‌గా వుంది. మునుగోడు నియోజకవర్గంలోని చెందూరు మండలంలోగల పుణ్యాంల, బంగారుగడ్డ, నాంపల్లి మండలంలోని వ డ్డెపల్లి, పెద్దాపురం, పసూరు , దేవరకొండ మండలంలోని పలివెల, యిలా చెప్పుకుంటూ పోతే యిన్‌కంప్లీట్‌గా మిగిలినవి చాలా వున్నాయి. . ప్రభుత్వానికి ఒక చిన్న రిక్వెస్ట్. డ.గ్రామాలలోని చెరువులు, కుంటలకు నీరు రావడం లేదు. ఒకవేళ నీరు వచ్చినా బట్టలు వుతకడం వల్ల ఆ నీరు కలుషితం అవుతోంది. ప్రతి గ్రామంలోను దోభీ ఘాట్ వుండడం అనేది అత్యవసరంగా భావించవలసిన అవసరం వుంది మంత్రిగారు ' డి 'ప్రశ్నకు జవాబిస్తూ అవసరమైనప్పుడల్లా దోభీఘాట్లను నిర్మించి మరమ్మత్తులు చేపట్టడం కోసం చేసిన బడ్జెట్ కేటాయింపు నుండి 20 శాతం యివ్వడానికి ప్రభుత్వం అనుమతించింది అని చెప్పారు. అనుమతి యివ్వడం వరకు బాగానే వుంది. దోభీ ఘాట్ల అవసరాన్ని ప్రభుత్వం గుర్తిస్తుందా, లేదా అనేది ప్రభుత్వం స్పెసిఫిక్‌గా జవాబు చెప్పాలి.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, వెంకటరెడ్డి గారి ఆవేదనను నేను అర్థం చేసుకున్నాను. గ్రామాలలో, టౌన్స్‌లో, మునిసిపాలిటీలలో దోభీఘాట్స్ కోసం రు. 1 లక్షా 25 వేలు ప్రభుత్వ పక్షాన యిస్తున్నాము. అదే విధంగా కార్పొరేషన్స్‌కు రు.75 వేలు యిస్తున్నాము. మిగతా డబ్బు స్థానిక సంస్థలు భరించవలసి వుంటుంది. వారు చెప్పిన మాట వాస్తవం . కొన్ని చో ట్ల దోభీఘాట్స్ నిర్మాణం చేసిన తరువాత నీరు లేకుండా పోతున్నది. వాస్తవంగా దోభీఘాట్స్ నిర్మాణం చేసేటప్పుడు అక్కడ నీరు వుందా లేదా అనేది నిర్ణయం చేసుకోవలసిన అవసరం వుంది. బోర్ వేసిన తరువాత నీరు వుంటే దోభీఘాట్‌ను కన్‌స్ట్రక్ట్ చేయాలి. ఆ విధంగా కాకుండా దోభీ ఘాట్స్ నిర్మించిన తరువాత బోర్ వేస్తే కొన్ని సార్లు నీరుపడకపోవచ్చు. ఈ రకంగా సిస్టమేటిక్‌గా , ప్రొసీజర్ ప్రకారం జరగవలసింది జరగడం లేదు. స్థానికంగా వుండే యిబ్బందుల వల్ల, ఒత్తిళ్ల వల్ల కొన్నిసార్లు యిలా జరుగుతోంది. వీటిని పర్యవేక్షించడం కోసం ప్రభుత్వం ఒక కమిటీని వేసింది. దోభీఘాట్స్ అవసరానికి సరిపడినంతగా లేవు అనడంలో డిస్‌ప్యూట్ లేదు. కన్‌స్ట్రక్షన్ జాగ్రత్తగా జరగడం లేదు. రిపెయిర్స్‌కు నోచుకోవడం లేదంటూ కొన్ని కంప్లయింట్స్ వచ్చిన దృష్ట్యా బడ్జెట్ నుండి 20 శాతం మెయిన్‌టెనెన్స్ అండ్ రిపెయిర్స్ కొరకు కేటాయించడం జరిగింది. ఫెడరేషన్ సభ్యులతోపాటు ఇడి, బిసి కార్పొరేషన్ చైర్మన్‌గా, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ మెంబర్‌గా ఎటాచ్ చేస్తూ కమిటీ వేయడం జరిగింది. వారు టూర్ చేసి ఈ రకమైన సమస్యలు వుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తారు. అటువంటి వాటిని ఖచ్చితంగా రెక్టిఫై చేస్తాము.

కమిటీ ద్వారా వచ్చే రిక్విజిషన్స్‌ను బట్టి రిపెయిర్స్ కొరకు కేటాయించిన డబ్బు నుండి జిల్లాలవారీగా కేటాయించి సరియైన రీతిలో రిపెయిర్స్ తీసుకుంటాము.

శ్రీ పి. వెంకటరెడ్డి: అధ్యక్షా, ప్రధానంగా నీరు వున్న చోటనే దోభీఘాట్స్ నిర్మాణం చేస్తున్నారు. నీరు లేకుండా నిర్మాణం చేయడం లేదు. వర్షాలు లేనందున నీరు లేకుండా పోయిన మాట వాస్తవం . అందువల్ల ప్రత్యామ్నాయ మార్గాలను గురించి ఆలోచన చేయాలి. బోర్‌కి మోటర్ ఫిట్ చేసిన తరువాతనే రేవు నిర్మాణం జరగాలి. అంతేకాకుండా సంబంధిత డిపార్ట్‌మెంట్స్ మూడింటి మధ్య కోఆర్డినేషన్ లేదు. స్థానిక సంస్థల దగ్గర డబ్బు లేనందున అవి డబ్బు కేటాయించడం లేదు. ఈ సంవత్సరం మూడవ వంతు గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీసుకున్నాము. గ్రామీణ ప్రాంతాలలో నీరు కలుషితం కాకుండా రజకులకు నీరు అందించడం బాధ్యతగా భావించి ఆదర్శ గ్రామాలలో దోభీ ఘాట్స్‌ను నిర్మించడం బాధ్యతగా భావించి చర్యలను చేపట్టాలని తమ ద్వారా కోరుతున్నాను. వీటికి సంబంధించి మంత్రిగారు జవాబు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్: అధ్యక్షా, దోభీ ఘాట్స్‌ను నిర్మించిన తరువాత నీరు లేదు అని కంప్లయింట్స్ వస్తూ వున్నాయి. గ్రామాల్లో వున్న రజక సంఘాల వారు తమకు ఎవైలబుల్‌గా వున్న స్థలంలో కట్టాలని ప్రెజర్స్ తెస్తున్న చోట్ల యిటువంటివి జరుగుతున్నాయి. వాస్తవంగా నీరు వున్న చోట దోభీ ఘాట్స్ కడితే సంతోషం . అందుకు నేను హర్షిస్తున్నాను. ఏ డబ్బయితే దోభీ ఘాట్స్ కోసం కేటాయిస్తున్నామో, దానికంటే ఏమాత్రం ఎక్కువైనా లోకల్ బాడీస్ భరించాలి అని నియమనిబంధనలు వున్నాయి. స్థానిక నాయకత్వం అధికారులకు సహకరించవలసిన అవసరం వుంది. దోభీఘాట్స్ ఫంక్షనింగ్ లోకి వచ్చిన తరువాత మెయిన్‌టెనెన్స్ లోకల్ బాడీస్ చేస్తున్నప్పటికీ , రు. 50 లక్షల బడ్జెట్ నుండి రు. 10 లక్షలు రిపెయిర్స్ కొరకు depending on the requisition from the District Offficers యివ్వడానికి సిద్ధంగా వున్నాము. ఇందిరమ్మ పథకంలో దీన్ని పొందుపరచాలని అంటున్నారు. ఈ విషయం ముఖ్యమంత్రిగారికి సూచించడం జరుగుతుంది. చాలా విషయాలు యిందులో పొందుపరచాము. సాధ్యాసాధ్యాలను బట్టి పొందుపరచే విషయంలో తగు చర్యలు తీసుకుంటాము.

## బాపూజీ విజ్ఞాన కేంద్రాల పనితీరు

ప్రశ్న నెం . 188 ( 4666)

శ్రీ ఆర్. సూర్యప్రకాశ రావు(రాజమండ్రి) –గౌరవనీయులైన పాఠశాల విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాలలో నిరంతర విద్య క్రింద పని చేస్తున్న బాపూజీ విజ్ఞాన కేంద్రాల సంఖ్య ఎంత?

ఆ) పక్కా/శాశ్వత భవనాలు కలిగిన అట్టి విజ్ఞాన కేంద్రాలు ఎన్ని వున్నాయి?

ఇ) సదరు విజ్ఞాన కేంద్రాలలో నమోదు అయిన నిరక్షరాశ్యుల సంఖ్య ఎంత?

**పాఠశాల విద్యా శాఖ మంత్రి ( శ్రీమతి యన్. రాజ్యలక్ష్మి ) : అధ్యక్షా,**

అ) రాష్ట్రంలోని పట్టణ ప్రాంతాలలో నిరంతర విద్య క్రింద 46 బాపూజీ విజ్ఞాన కేంద్రాలు పనిచేస్తున్నాయి.

ఆ) రాష్ట్రంలోని 42 బాపూజీ విజ్ఞాన కేంద్రాలు పక్కా/శాశ్వత భవనాలలో పనిచేస్తున్నాయి. విశాఖపట్నం, గుంటూరు, వరంగల్‌లలో మాత్రం తాత్కాలిక వసతులతో పనిచేస్తున్నాయి.

ఇ) ప్రస్తుతం బాపూజీ విజ్ఞాన కేంద్రాలలో నిరంతర విద్య కార్యక్రమంలో సుమారుగా 23,000 మంది నియో లిటరేటర్లు పేరు నమోదు చేసుకున్నారు.

శ్రీ ఆర్ . సూర్యప్రకాశ రావు: అధ్యక్షా, దేశ ప్రగతి అక్షరాశ్యత మీద ఆధారపడిన మాట సత్యం . ఈ సత్యాన్ని గౌరవ మంత్రివర్యులు పూర్తిగా గుర్తించినట్లు లేదు. రాష్ట్ర జనాభాలో కేవలం 23,000 మంది నియో లిటరేటర్లు మాత్రమే పేర్లు నమోదు చేసుకున్నట్లుగా మంత్రిగారు చెబుతున్నారు. మన రాష్ట్రం అక్షర క్రమంలో దేశంలో ప్రథమ స్థానంలో వుంది. రాబోయే రోజుల్లో సాగునీరు, త్రాగునీరు అవసరాలను తీర్చడంలో దేశంలో ప్రథమ స్థానంలో మన రాష్ట్రం వుండే పరిస్థితి వుంది. దానికి కారణం మన ముఖ్యమంత్రి చేపట్టిన కార్యక్రమాలు. ఈ ప్రభుత్వం ప్రారంభించిన బాపూజీ విజ్ఞాన కేంద్రాలు సరియగు కార్యక్రమాలు లేకుండా వున్నాయి. గ్రంథాలయాలు, నిరంతర విద్యా కేంద్రాలు, ఓపెన్ స్కూల్, అభ్యాసకేంద్రం ఇవన్నీ కలిపి బాపూజీ విజ్ఞాన కేంద్రాలుగా చేస్తామని చెప్పారు. బాపూజీ విజ్ఞాన కేంద్రాలలో వార్తా పత్రికలు, పుస్తకాలు అందుబాటులో లేకుండా వున్నాయి. ఈ కేంద్రాలలో ఇంటర్‌నెట్ సదుపాయం కల్పిస్తామని గతంలో చెప్పారు. ఈరాష్ట్రాన్ని ప్రగతిపథంలో ముందుకు తీసుకుపోవడం కోసం 2004 సంవత్సరం సెప్టెంబర్‌లో ప్రారంభించినటువంటి బాపూజీ విజ్ఞాన కేంద్రాలలో యింటర్‌నెట్ సదుపాయం కల్పిస్తామని స్పష్టంగా చెప్పారు. కానీ యింతవరకు ఆ సదుపాయం కల్పించినట్లు లేదు. వీటన్నింటిని కల్పించే ఆలోచన మంత్రిగారికి వుందా? అక్షరాశ్యతకు సంబంధించి గతంలో అనుకున్న ఫలితాలు రాలేదు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్ని బాపూజీ విజ్ఞాన కేంద్రాలు పనిచేస్తున్నాయి అని అడుగుతే 46 అని చెప్పారు. గతంలో ఈ కార్యక్రమం ప్రారంభించినప్పుడు శాసనసభ్యులను పిలిచి అట్టహాసంగా ప్రారంభించారు. మొన్ననే గౌరవ రవాణా శాఖ మంత్రివర్యులతోసహా రాజమండ్రి వచ్చినప్పుడు ఈయొక్క బాపూజీ విజ్ఞాన కేంద్రాలను గురించి అక్కడి అధికారులను అడుగుతే వారు ఆదరాబాదరాగా వచ్చి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. శాసనసభ్యులు కబురు పెట్టినప్పుడు ఈ కేంద్రాలను గురించి పట్టించుకోవడం తప్ప తదుపరి కార్యక్రమ నిర్వహణను పూర్తిగా ఉపేక్షించడం వల్ల ఏ ఆశయం కోసం వీటిని మొదలుపెట్టామో ఆ లక్ష్యం నెరవేరడం లేదు. రాష్ట్రాన్ని అక్షరాశ్యతాపరంగా ముందుకు తీసుకువెళ్లే కార్యక్రమంలో వెనుకబడతాము.

ఉ 10.20

అలాగే ఈ బాపూజీ విజ్ఞాన కేంద్రాలకు ఎంతవరకు ఖర్చు చేస్తున్నారు? అలాగే లిటరసీ కార్యక్రమాలను అమలుపరచడానికి ప్రేరక్ లను ఎంతమందిని నియమించారు?

శ్రీ మతి ఎన్. రాజ్యలక్ష్మి:- అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్నటువంటి పట్టణ ప్రాంతాలలో నియో లిటరేటర్స్ గురించి 23 వేల మంది అని చెప్పాను. ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా 1 లక్షా, 66 వేల మంది నియో లిటరేటర్స్ ఉన్నారు. ఈ బాపూజీ విజ్ఞాన కేంద్రాల కాన్సెప్ట్ గురించి గౌరవ సభ్యులు చక్కగానే చెప్పారు. 2.10.2004 న గాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రంలో ఉన్నటువంటి బాపూజీ విజ్ఞాన కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. ఈరోజు అక్షరాస్యతను సాధించాలనే ఉద్దేశ్యంతో పని చేస్తున్నాము. ఓపెన్ స్కూల్స్ కానీ, నిరంతర విద్యా కేంద్రాలు కానీ, గ్రంథాలయాలు కానీ వీటిని ఒక గూడు క్రిందకు తీసుకువచ్చి బాపూజీ విజ్ఞాన కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మూడు సంస్థల కార్యక్రమాలు, కార్యకలాపాలు సిబ్బంది వారి సేవలు వీటి సమాహారమే బాపూజీ విజ్ఞాన కేంద్రాలు. 354 బాపూజీ విజ్ఞాన కేంద్రాలు ప్రస్తుతం మన రాష్ట్రంలో పని చేస్తున్నాయి. కేవలం అక్షరాస్యత సాధనకు మాత్రమే కాకుండా వివిధ రకాల సామాజిక కార్యక్రమాలకు రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిన వివిధ శాఖల కార్యక్రమాల సమాచారానికి కూడా ఈ కేంద్రాలు నిలయాలుగా ఉన్నాయి. ప్రజల భాగస్వామ్యంతో ఈ విజ్ఞాన కేంద్రాలను తీర్చిదిద్దాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. చాలా గ్రామాలలో బాపూజీ విజ్ఞాన కేంద్రాల ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావడమే ఈ కేంద్రాల విశిష్టత అవసరమని తెలియజేస్తున్నాను. పట్టణ ప్రాంతాలలో బాపూజీ విజ్ఞాన కేంద్రాలకు సహకరిస్తామంటే వాటిని ప్రారంభించడానికి మాకు అభ్యంతరం లేదు. ఇప్పటి వరకు ప్రారంభించిన 354 బాపూజీ విజ్ఞాన కేంద్రాల ఏర్పాటులో కూడా చాలామంది గౌరవసభ్యుల సహకారం ఉంది. ఇదే సహకారాన్ని కొనసాగించవలసిందిగా నేను గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను. ఇప్పటి వరకు కూడా కొన్ని పట్టణ ప్రాంతాలలో ఉదాహరణకు రాజమండ్రిలో నిరంతర విద్యా కేంద్రాలు కానీ, బాపూజీ విజ్ఞాన కేంద్రాలు కానీ లేవు. గతంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా జరిగిన టోటల్ లిటరసీ క్యాంప్ రాజమండ్రిలో మంజూరు

కాలేదు. ఈ కారణంగా రాజమండ్రిలో నిరంతర విద్యా కేంద్రాలు ఏర్పాటు కాలేదు. నిరంతర విద్యా కేంద్రాలు లేనందువల్ల బాపూజీ విజ్ఞాన కేంద్రాలు ప్రారంభించడం జరగలేదు. అయితే అవి లేకపోయినా ఈ సంవత్సరం నుంచి రాజమండ్రిలో 500 లిటరసీ సెంటర్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరం ప్రారంభించబోతున్నాము. అక్షర భారతి కార్యక్రమంలో భాగంగా ప్రారంభం కానున్నటువంటి ఈ లిటరసీ సెంటర్స్‌లో మొత్తం 5 వేల మంది లెర్నర్స్ ఉంటారని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అలాగే కేవలం రాజమండ్రి మాత్రమే కాకుండా పట్టణాలలో బాపూజీ విజ్ఞాన కేంద్రాలు లేని జిల్లాలు ఇంకా ఉన్నాయి. రాష్ట్రంలో తూర్పు గోదావరి, నెల్లూరు, చిత్తూరు, కర్నూలు, మహబూబ్‌నగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, నల్గొండ జిల్లాల్లో కానీ పట్టణ ప్రాంతాలలో కానీ బాపూజీ విజ్ఞాన కేంద్రాలు ఇంకా ఏర్పాటు కాలేదు. పల్లె ప్రాంతాల నుంచి అక్షరాస్యత పెంచాలనే ఆలోచనతో వీటిలో ఎక్కువ మంది పల్లె ప్రాంతాలలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అందువల్ల పట్టణ ప్రాంతాలలో ఇంకా ప్రారంభం కాలేదు. పట్టణ ప్రాంతాలలో 1666 నిరంతర విద్యా కేంద్రాలు ఉన్నాయి. ఇందులో 46 కేంద్రాలలో బాపూజీ విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటు చేయడం కూడా జరిగింది.

ప్రేరక్‌లను గురించి గౌరవ సభ్యులు అడిగారు. రాష్ట్రంలో ఈ రోజు 20249 ప్రేరక్‌లు పని చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 19389 నిరంతర విద్యా కేంద్రాలలో ప్రతి నిరంతర విద్యా కేంద్రంలో ఒక ప్రేరక్, ఒక సహాయక ప్రేరక్ ఉంటారు. వీరికి గౌరవ వేతనంగా ప్రేరక్‌కు నెలకు రు.700 లు, సహాయక ప్రేరక్‌కు రు.500 లు చెల్లిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 860 కేంద్రాలలో ఒక ప్రేరక్ మాత్రమే ఉంటారు. ఇది రాష్ట్రానికి సంబంధించినది. దీనికి రు.500 లు మాత్రమే వేతనం చెల్లించడం జరుగుతోంది. ఈ జిల్లాల వారీగా పట్టణాలలో పని చేస్తున్న బాపూజీ విజ్ఞాన కేంద్రాలలో అందులో నమోదు చేసుకున్న లిటరేటర్స్ కూడా లెక్కలు ఉన్నాయి. అలాగే జిల్లాల వారీగా బాపూజీ విజ్ఞాన కేంద్రాల సంఖ్య కూడా ఉంది. నేను సభ్యులందరికీ తెలియజేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ అక్షర క్రమంలోనే కాకుండా అక్షరాస్యత క్రమంలో కూడా ముందుకు రావాలని కోరుతున్నాను. దానికి గౌరవ సభ్యులను సహకరించమని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఆర్. సూర్యప్రకాశ రావు:- ఈ బాపూజీ విజ్ఞాన కేంద్రాలకు ఎంత బడ్జెట్ ఎలాట్ చేశారు? మంత్రి గారు చెప్పలేదు. 2004 లో ప్రారంభించి ఇప్పటికి రెండు సంవత్సరాలయింది. పట్టణ ప్రాంతాలలో దీనికి పూర్తిగా ఒక స్వరూపం రాకపోవడానికి అలస్యానికి గల కారణం ఏమిటి?

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి:- ఈ బాపూజీ విజ్ఞాన కేంద్రాలు అన్నవి ఒక కాన్సెప్ట్ కానీ ఇది ప్రత్యేకమైన సంస్థ కాదు. అందువల్ల దీనికి ప్రత్యేకించి నిధుల ఎలాట్‌మెంట్ ఉండదు. ప్రతి సంవత్సరం నిరంతర విద్యా కేంద్రాలకు ఇచ్చే రు.25 వేలు, అలాగే లైబ్రరీస్‌కు, ఓపెన్ స్కూల్స్‌కు ఇచ్చే రు.20 వేలు రెండూ కలసి రు.45 వేలు ఈ బాపూజీ విజ్ఞాన కేంద్రాలకు కేటాయించడం జరిగింది.

## చార్మినార్ పెడస్ట్రియనైజేషన్ ప్రాజెక్టు

**ప్రశ్న నెం 189 (4951)**

సర్వశ్రీ అక్బరుద్దీన్ ఒవైసీ, ముంతాజ్ అహ్మద్ ఖాన్ (యాకత్‌పురా), మహ్మద్ ముక్తాదా ఖాన్(కార్వాన్), సయ్యద్ అహ్మద్ పాషాఖాద్రి (చార్మినార్), మహ్మద్ మౌజమ్ ఖాన్(ఆసిఫ్‌నగర్) – గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) చార్మినార్ పెడస్ట్రియనైజేషన్ ప్రాజెక్టు పనిని పునఃప్రారంభించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్న విషయం వాస్తవమేనా?
ఆ) ఈ ప్రాజెక్టు కోసం కేటాయించిన మొత్తం ఎంత? ఈ ప్రాజెక్టు పనిని ప్రారంభించడానికి ఎంత కాలం పడుతుంది?

ఇ) ప్రస్తుత షాపు యజమానులు అనేక సంవత్సరాల నుండి ఈ ప్రాంతంలో తమ జీవనోపాధిని ఆర్జిస్తున్న చిన్న వ్యాపారుల పునరావాసానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కోనేరు రంగారావు):**

అ) అవునండీ. చార్మినార్ పెడస్ట్రియనైజేషన్ ప్రాజెక్టు పని చురుకుగా జరుగుతున్నది.

ఆ) ప్రాజెక్టు ప్రాంతంలోని అభివృద్ధి పనుల కోసం ఇప్పటికే రు.12.5 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడం జరిగింది. 2005-06 ఆర్థిక సంవత్సరంలో ప్రాజెక్టు కోసం రు.10.00 కోట్ల మొత్తాన్ని కేటాయించడమయింది. ఈ ప్రాజెక్టు 2006-07 నాటికి పూర్తికాగలదని భావించడమయింది.

ఇ) ప్రాజెక్టు అవసరాలను, ప్రస్తుతం ఉన్న స్వాధీన దారుల ప్రయోజనాలను తీర్చడానికి చర్యలు తీసుకోవడమవుతున్నది.

SRI AKBARUDDIN OWAISI: Speaker Sir, through you I would like to ask a few questions the Hon'ble Minister.

Firstly in the Answer for question (b) it is stated that an amount of Rs. 12.5 crores has already been spent on the development works in the project area. I would like to know, on what this amount has been spent, because the amount spent is only on road-widening. The road-widening is totally a different Project which was approved way back in 1985. These road-widening works have been pending from 1985 and it has no connection with this Pedestrianisation Project.

Secondly, I would like to know what is the total cost of the Charminar Pedestrianisation Project.

Thirdly, I would like to know how many properties are going to be affected in this project. Does the Government have any rehabilitation programme for the people who would be affected? Sir, we want development, but not at the cost of the people losing their livelihood. You know Lad Bazar. It is very famous for Bangles and Cosmotics. In that twenty shops are getting affected and their livelihood has to be saved. Is there any alternate arrangement for them?

I would also like to know in this Project how many road widenings would be taken up and what is the time frame for completion of this Project and what are the Financial Agencies which would be funding this Project.
ఉ.10.30

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, ఈ ప్రాజెక్టు చేపట్టిన తర్వాత పూర్తి చేయడానికి రోడ్డు వైడెనింగ్ కూడా చేయాలి. ఈ ప్రాజెక్టును మంచిగా చేయడానికి కావలసిన అవరోధాలను తొలగించి, వాటన్నింటినీ పూర్తి చేస్తూ కేవలం రోడ్డు వైడెనింగ్‌కి మాత్రమే ఖర్చు చేయలేదు. ఎవరైతే ఎఫెక్టు అయ్యారో వారు ముందుకు వచ్చి, అలాగే ప్రజాప్రతినిధులు అందరూ కోఆపరేట్ చేస్తున్నారు. ఈ మాన్యుమెంట్‌ను నూతన పద్ధతులలో పూర్తి చేయడానికి The Officers are also happy. The local representatives are giving very good co-operation. యితే ఈ రోడ్డు వైడెనింగ్ కూడా part and parcel of the project. ఇందులో దాదాపు 782 మంది ఎఫెక్టు అయిన విక్టిమ్సు. వారిలో 402 మందికి కావలసినది పాక్షికంగా గాని, పూర్తిగా గాని ఎఫెక్టు అయిన వారికి సహాయం అందించడం జరిగింది. పూర్తిగా ఎఫెక్టు అయిన వాళ్లు 110 మంది. పాక్షికంగా ఎఫెక్టు అయిన వారు 272 మంది. మొత్తం 382 మంది ఈ కార్యక్రమాన్ని చేస్తున్నపుడు ఎఫెక్టు అయ్యారు. ఈ పథకం 1999-2000లో ప్రారంభమైనది వాస్తవం. నిధుల వివరాలు ఇప్పటి వరకూ ఖర్చు చేసింది రూ.12.75 కోట్లు. అట్లాగే ఈ

సంవత్సరం ఖర్చు చేసింది రూ.7.05 కోట్లు.  ఈ సంవత్సరం ఫడింగ్ ఎంసిహెచ్ వారు మాత్రమే ఇప్పటి వరకూ ఖర్చు చేశారు. ఇంకా ఖర్చు చేయడానికి రూ.10 కోట్లు ఎలాట్మెంటు చేశారు.  ఫలక్‌నుమా రోడ్డు విషయం.  అవుటర్ రింగ్ రోడ్డు అని ఇన్నర్ రింగ్ రోడ్డు అని 2 రోడ్లు ఏర్పాటు చేసి, ఆ పనులు కూడా జరుగుతున్నాయి.  తిరిగి పూర్వ వైభవం చార్మినార్‌కు తీసుకురావాలని ప్రభుత్వం ఈ కార్యక్రమం తలపెట్టింది.  పని చేస్తోంది.  2006-07 సంవత్సరం నాటికి కంప్లీట్ కావాలని అదే విధంగా గౌరవ సభ్యులు అక్బర్‌జీ  అడిగినట్లు పునరావాసితులు, విక్టిమ్స్ వారికి కావలసిన ధనం కూడా ఉంది.  అక్కడ 2 పోలీసు స్టేషన్సు ఉన్నాయి.  వాటిని షిఫ్టు చేయడానికి అధికారులు  సంప్రదింపులు జరుపుతున్నారు.  ఈవేళో రేపో సి.ఎస్. గారితో మీటింగు ఉంది. చాలా చురుగ్గా చేస్తున్నారు.  షిఫ్ట్ అయితే ఆ ఏరియాలో కాంప్లెక్సు కట్టి, పునరావాసం కల్పించడానికి ఆలోచన చేస్తున్నాము.  దానికి కావలసిన నిధులు కూడా ఉన్నాయని మనవి చేస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI: Mr. Speaker, Sir, through you I would like to thank the Hon'ble Minister for giving a very detailed answer.  Only one submission that I would like to make in this regard. One suggestion I want to make.  The Hon'ble Minister has mentioned about two police stations where the affected people would be rehabilitated.  There is another proposal because there are so many small hawkers sitting there.  Recently the High Court has given judgement to remove all the hawkers and also a revised judgement was given.  A notice should be given and explanation should called from the hawkers.  Alternative arrangement should be provided.  In this pedestrian project all the footpath vendors will be losing their livelihood.  In this regard I would like to give a small proposal to the Government.  Nayapool bridge is there and recently a new bridge is constructed on the Musi River.  On another side a lot of space is there.  A bridge could be made not for traffic - but a very big bridge could be made and the MCH can make small dubbbas or small pavements and thereby livelihood be provided to them as they can pay rent to the MCH because it is not a question of five hundred or seven hundred but one thousand hawkers would be losing their livelihood.  This proposal could, also, be taken up.

Fifteen days back a paper notification was issued for the 20 shops which are coming in the buffer zone in the Lad Bazar area of the Charminar Pedestrian Project.  I request the Hon'ble Minister to please withdraw those notices and do not go ahead with the demolition unless and until they are provided with alternative livelihood because the 20 shops would be affected and Lad Bazar would lose its beauty.  We would be there.  We would help and we would go there and see that all those structures are removed.  My only request is that alternative livelihood should be created first and then the demolition should be taken up.

శ్రీ కోనేరు రంగారావు :  అధ్యక్షా,  మంచి కార్యక్రమం చేసేటప్పుడు నిర్వాసితులైన వారికి సరైన రిహేబిలిటేషను చేయడానికి, ఎవరికీ అపకారం చేసే ప్రశ్న లేదు.  దానికి ప్రత్యేకమైన ప్రాధాన్యత నిస్తున్నాము.  నోటీసు  ఇచ్చామని అంటున్నారు గౌరవ సభ్యులు.  దాని విషయంలో ఈ కార్యక్రమం నిర్వహించే సందర్భంలో చేయవలసిన మార్పులు, చేర్పులు, నిర్వాసితులకు పునరావాసం కల్పించే విషయంలో గౌరవ సభ్యులతో మా అధికారులు తప్పకుండా మీటింగు పెట్టి, చర్చించి, తప్పకుండా చర్యలు తీసుకుంటాము.  ఈ నోటీసు విషయంలో మాట్లాడి, దాని వల్ల ఎవరికైనా అపకారం జరిగితే, నిర్వాసితులు ఉంటే మీ అభిప్రాయం తీసుకుని తగిన చర్య తీసుకుంటాము.  దీని మీద ఎవరూ ఆందోళన చెందనక్కర లేదు.  ఇది ఒక ఉన్నతమైన కార్యక్రమం. దీనిని పూర్తి చేసే విషయంలో నష్టం గాని, ఇబ్బందులు గాని కలగజేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యం కాదు.  ఉన్నత మైన చార్మినార్ మాన్యుమెంటును చాలా బాగా చేయాలని రూ.50 కోట్లతో ప్రపోజల్సు తయారు చేశాము.  అందుచేత ఈ సందర్భంగా నైట్ బజార్లు కూడా తయారు చేయాలని చూస్తున్నాము. ఫుట్‌పాత్ లకు అపకారం లేకుండా లోకల్ లీడర్సుతో చర్చించి, వారి సలహాలు తీసుకుని ఈ కార్యక్రమం మంచిగా పూర్తి చేస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: Charminar will get back its glitter.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

### గృహ విద్యుచ్ఛక్తి వినియోగానికి సౌరశక్తి

ప్రశ్న నెం.189-ఎ(5328)

Smt. K. Prabhavathamma (Rajampet),Sri D.L. Ravindra Reddy (Maidukuru),Smt.V. Sunitha Lakshma Reddy (Narsapur), Smt. K. Sujathamma (Dhone) - Will the Minister for Information and Public Relations, Energy and Coal be pleased to state:

(a) Whether there is any proposal with the Government to make Solar Energy mandatory for the Domestic Power Consumption; and

(b) If so, the steps being taken by the Government to implement the above proposal?

**MINISTER FOR INFORMATION AND PUBLIC RELATIONS: (SRI MOHAMMED ALI SHABBIR):**

(a) No.

(b) Does not arise. However, orders have been issued by Government in GO Ms. No. 302, Municipal Administration and Urban Development (M) Department dated 3.8.2004 making mandatory for the multi-storied buildings for Solar water heating system. Most of the Municipalities in the State have adopted the orders of the Government.

శ్రీమతి కె. ప్రభావతమ్మ : అధ్యక్షా, సోలార్ సిస్టం వల్ల మనకు పవర్ ఎంత సేవ్ అవుతుంది? ఆ సేవ్ అయిన పవర్‌ని ఉపయోగించి, పీక్ అవర్స్ అంటారు మోర్నింగ్ పవర్‌ని, ఆ పవర్ మనకు సేవ్ అయితే అగ్రికల్చర్‌కు ఇచ్చేదానికి ఉపయోగపడుతుందని నా ఉద్దేశ్యం. ఒక గీజర్ యూజ్ చేస్తే ఒక ఇంట్లో ఒక గంటకు 2 యూనిట్లు కాలుతుంది. దానికి సోలార్ సిస్టం పెట్టుకున్నపుడు ఎలక్ట్రిసిటీ బిల్లులో ఇన్సెంటివ్స్ ఇచ్చి, ఎంకరేజ్ చేస్తే మనకు కొంత ఎలక్ట్రిసిటీ సేవ్ అవుతుంది. సేవింగ్ వచ్చిన దానిని మనం అగ్రికల్చర్‌కు డైవర్టు చేయాలన్నది నా ప్రధాన ఉద్దేశ్యం. రకరకాలుగా సేవ్ చేసి, ఆ సేవ్ చేసిన పవర్‌ను అగ్రికల్చర్‌కు పంపించడానికి వీలవుతుందని మీ ద్వారా మంత్రి గారికి మనవి చేస్తూ, సోలార్ సిస్టం అనేది specially for hot water in the morning కంపల్సరీ చేయాలని నా ఉద్దేశ్యం.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి : అధ్యక్షా, మంత్రి గారు విద్యుత్ వినియోగానికి సోలార్ ఎనర్జీని తప్పనిసరి చేయడానికి ప్రతిపాదనలు ఉన్నాయా అంటే లేవన్నారు. అదే విధంగా మునిసిపాలిటీలలో మాత్రం పలు అంతస్థుల భవనాలకు సోలార్ వాటర్ హీటర్ సిస్టంను తప్పనిసరి చేస్తూ జివో ఎంఎస్ 302ను తీసుకురావడం జరిగిందని చెబుతున్నారు.

ఉ 10 . 40

ఇది ఏ మునిసిపాలిటీలలోను ఇంప్లిమెంట్ అవుతున్న దాఖలాలు కనిపించడంలేదు . పలు అంతస్థుల భవనాలు ఉంటే అందులో ఎన్ని అంతస్థులు ఉంటే తప్పనిసరి చేశారు ? సాయంత్రం, ఉదయం 6 నుండి 9 వరకు పీక్ అవర్స్ అంటాము . పట్టణ ప్రాంతాలలో గీజర్స్, ఎలక్ట్రిక్ ఓవెన్స్, ఐరన్ బాక్స్‌లు, హీటర్స్ వలన ఎక్కువగా పవర్ కన్జంప్షన్ జరుగుతున్నది . వీటిని తగ్గించుటకు ఈ స్థానంలో సోలార్ ఎనర్జీ వాడుకుంటూ, పవర్ కన్జంప్షన్ రెడ్యూస్ చేసి రైతులకు ఇవ్వడానికి , ప్రస్తుతం 7 గంటలు ఇస్తున్నాము, దాని బదులు 9 గంటలు ఇవ్వడానికి అవకాశం ఉంటుంది కాబట్టి దీనిని ఇంప్లిమెంట్ చేయడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని మంత్రిగారిని అడుగుతున్నాను .

డా డి . ఎల్ రవీంద్రా రెడ్డి ః అధ్యక్షా, కన్వెన్షనల్ పవర్ సిస్టం చాలా ఎక్కువ ఖర్చుతో కూడుకున్నది . అందువలన నాన్ కన్వెన్షనల్ ఎనర్జీని ప్రోత్సహించే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉందా ? గృహ విద్యుత్‌కు సోలార్ ఎనర్జీ ప్రోత్సహించే ప్రతిపాదన గవర్నమెంట్ వద్ద ఉందా అంటే లేదని అన్నారు . మునిసిపాలిటీ ర్యాంక్ కాకుండా గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువ గ్రామాలలో ఇల్లీగల్ కరంటు వంట చేయడానికి కరంటు , హీటర్స్ వంటివి వాడుతున్నారు . దీనిని తగ్గించడానికి గ్రామాలలో నాన్ కన్వెన్షనల్ విద్యుత్‌ను ఇంట్రడ్యూస్ చేస్తే బాగుంటుంది . జివో ఎంఎస్ నెం . 302 ను గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించే విధంగా ప్రభుత్వం ఆలోచిస్తుందా అని కోరుతున్నాను .

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ ః అధ్యక్షా, గౌరవసభ్యులు మాట్లాడిన ప్రకారంగా సోలార్ కుక్కర్స్, గీజర్స్ చాలా ఖరీదుగలవి కావడం, రు 15 నుండి 20 వేల వరకు ఖరీదుచేసి కొనాలంటే వినియోగదారులు ముందుకు రావడంలేదు . విశాఖపట్టణం, గుంటూరు, విజయవాడ ఈ మూడు మునిసిపాలిటీలలో ఇంప్లిమెంట్ జరుగుతున్నది కానీ మొత్తం రాష్ట్రంలో జరగడంలేదు . ఈ మధ్య కేంద్రప్రభుత్వ ఈ బడ్జెట్‌లో సబ్సిడీ ప్రకటించారు . కాబట్టి దాని ప్రకారం నాన్ కన్వెన్షనల్ ఎనర్జీల సోలార్ కుక్కర్ యూనిట్ కాస్ట్ రు . 6 వేలు ఉంటే రు . 1500 సబ్సిడీ ప్రకటించారు . సోలార్ హోం లైట్ సిస్టం రు 4500 ఉంటే రు 1800 సబ్సిడీ ఈ సంవత్సరం భారతప్రభుత్వం ప్రకటించింది . సోలార్ స్ట్రీట్ లైటింగ్ రు 26 వేలు ఉంటే రు . 9,200 సబ్సిడీ ప్రకటించారు . కాబట్టి దీనిని ఈ డిపార్ట్‌మెంట్ ద్వారా ఎవేర్‌నెస్ చేసి గౌరవసభ్యులు ఇచ్చిన సలహా ప్రకారం తప్పకుండా ప్రయత్నం చేస్తాము .

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం)ః అధ్యక్షా, గ్రామీణ ప్రాంతాలలో సోలార్ లైటింగ్ చాలా అవసరం ఉంది . ముఖ్యంగా కొండలు, గుట్టల మీద ఉన్న గ్రామాలకు విద్యుత్‌లైన్ పంపడానికి ఇబ్బంది ఉంది . దానికి సోలార్ తప్ప వేరే మార్గం లేదు . అటువంటి చోట ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించి విద్యుత్ లేని గ్రామాలకు, మారుమూల ప్రాంతాలకు ఈ సోలార్ సిస్టం ద్వారా విద్యుత్ అందజేస్తారా అని మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ కె . సుబ్బారాయుడు ః అధ్యక్షా, భారత ప్రభుత్వం నుండి నాన్ కన్వెన్షనల్ ఎనర్జీకి సబ్సిడీ వస్తుంది . లిమిటెడ్ యూనిట్స్‌కు సబ్సిడీ ఇచ్చే పరిస్థితి ఉంది . మనకు మొన్న పవర్ సబ్జక్టుపైన చర్చ జరిగినపుడు పీక్ అవర్స్ గురించి మంత్రిగారు ఆందోళన చెందారు . దానితో మేము ఏకీభవిస్తున్నాము . హాట్‌వాటర్‌కు గానీ ఇతర అవసరాలకు గానీ ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు పనిచేస్తుంటాయి . భారతప్రభుత్వం నాన్ కన్వెన్షనల్ మీద సబ్సిడీ ఇచ్చిన నేపథ్యంలో మన రాష్ట్రప్రభుత్వం కూడా దానికి కొంత సబ్సిడీ జోడించి నూరు శాతం సోలార్ పద్ధతిలో పీక్ అవర్స్‌కు పథకం అమలుచేస్తే , పవర్ సెక్టారులో పీక్ అవర్స్‌లో యుటిలైజేషన్ ఎక్కువగా ఉంటుంది కనుక దానిని దృష్టిలో పెట్టుకుని మంత్రిగారు నిధులు మంజూరుచేసి, ఇంప్లిమెంట్ చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

SMT. K. PRABHAVATHAMMA: In addition to the subsidy that the individual gets let us give some incentive in the electricity bill so that మనకు కొంత మేలు జరుగుతుందని ముందుకు వచ్చేవారు ముందుకు వస్తారు . గ్రామాలలో సోలార్ హాట్ వాటర్ సిస్టం పెట్టడానికి ముందుకు వచ్చేదానికి Even villages in addition to all that.

MR. SPEAKER: He will answer.

శ్రీ ఎన్ . సుబ్రహ్మణ్యం (సూళ్లూరుపేట)ః అధ్యక్షా, మా సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఎక్కువమంది మత్స్యకారులు ఉన్నారు . చేపల వేటకు వారు సముద్రంలోకి వెళ్లినపుడు సిగ్నిఫికెన్స్ లైట్ లేకపోవడం వలన చాలా దూర

ప్రాంతానికి వెళ్లి తిరిగి గమ్యస్థానాలకు వెళ్లవలసి వస్తున్నది . ప్రభుత్వం దీనిపై ఎలక్ట్రిసిటీ ఏర్పాటుచేసే అవకాశం లేదు కాబట్టి సోలార్ విధానం ద్వారా సిగ్నిఫికెన్స్ లైట్ ఏర్పాటుచేయడానికి అవకాశం ఉందా అని మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్ : అధ్యక్షా, మాకు కూడా ఈ సోలార్ ఎనర్జీ రిమోట్ ఏరియాలలో ఉన్నవారికి ప్రొవైడ్ చేయాలనే ఉద్దేశ్యం గతంలో ఉన్నా కేంద్రప్రభుత్వం మొదటిసారిగా సబ్సిడీ ప్రకటించింది . దీనిని రాష్ట్రప్రభుత్వం కూడా ఆలోచించి, కేంద్రప్రభుత్వం 90 శాతం సబ్సిడీ ఎనౌన్స్ చేశారు . రాష్ట్రంలో మూడు గ్రామాలలో శ్రీశైలం రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో ప్రొవైడ్ చేయడానికి ప్రయత్నించాము . ఫర్దర్‌గా ఎటువంటి చర్య తీసుకోవాలో గౌరవసభ్యుల సలహా ప్రకారం పరిశీలించుతాము .

## ఘనపూర్ ఆనకట్ట మరమ్మతు పనులకు అదనపు నిధుల విడుదల

స్వల్పవ్యవధి ప్రశ్న నెం .189-బి (5326-ఎ)

శ్రీ పి . శశిధర రెడ్డి (మెదక్) – గౌరవనీయులైన భారీ సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ ఘనపూర్ ఆనకట్టకు చెందిన మహబూబ్‌నహర్, ఫతేనహర్ కాలువల మరమ్మతుల కోసం రు 30 కోట్లు అదనపు నిధులు ప్రభుత్వం విడుదల చేసిందా ?

ఆ అయితే, ఆ నిధులు ఎప్పుడు మంజూరు చేయడమవుతుంది ?

**భారీ సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య):**

అ అవునండీ .

ఆ అవసరమైన అదనపు నిధులను 2007, ఖరీఫ్ కోసం మహబూబ్‌నహర్, ఫతేనహర్ కాలువల మరమ్మతులు, ఆధునీకరణకు ఖర్చు చేసేందుకు కార్యక్రమాన్ని రూపొందించడమయింది .

శ్రీ పి . శశిధర రెడ్డి : స్పీకర్ సర్, మంత్రిగారు సమాధానం ఇంగ్లీషులో ఒకవిధంగా, తెలుగులో ఒకవిధంగా ఉంది . వీటిలో ఏదినిజం అనేది సభముందు తెలపాలి .

మిస్టర్ స్పీకర్ : ఏది చదివి వినిపించారో అదే నిజం .

శ్రీ పి . శశిధర రెడ్డి : సార్, తెలుగులో ఇచ్చింది రు . 30 కోట్లు అదనపు నిధులు మంజూరుచేస్తున్నారా అంటే నిజం అన్నారు కాని జివో లేదు . ఇస్తే సంతోషం . 1905 లో అప్పటి నిజాం నవాబు కట్టించిన ఘనపూర్ ఆనకట్ట మెదక్ జిల్లాలో మంజీరా నదిపై ఉన్నది . 100 సంవత్సరాలకు పూర్వం కట్టిన ఈ మహబూబ్‌నహర్, ఘనపూర్ ఆనకట్ట, ఫతేనహర్ కాలువల మరమ్మతు గురించి 2004 లో రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఆగష్టులో మెదక్ వచ్చినపుడు రిపేర్స్ కొరకు రు . 40 కోట్లు కావాలని మేము వారి దృష్టికి తెస్తే అప్పుడు హామీ ఇచ్చారు . మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేసేది ఏమిటంటే, ముఖ్యంగా అపర భగీరధులు, రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలని కంకణం కట్టుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రిగారు , మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో రైతు సంక్షేమ ప్రభుత్వం ఏర్పడిందని సంతోషించుతూ, రాష్ట్రవ్యాప్తంగా 56 ప్రాజెక్టులు, తెలంగాణాలో 26 కడుతున్న విషయం మరొకసారి గుర్తుచేస్తూ, మెదక్ జిల్లాలో మేజర్ ఇరిగేషన్ సింగూరు ప్రాజెక్టు, మీడియం ఇరిగేషన్ ఘనపూర్ ఆనకట్ట, నల్లవాగు ఆనకట్ట రెండు ఉన్నాయి . నల్లవాగు ఆనకట్టకు రు 8 కోట్లు, ఘనపూర్

ఆనకట్టకు అందులో నుండి రు . 10 కోట్లు విడుదల చేశారు . అదేవిధంగా ఎప్పటిలోగా ఘనపూర్ ఆనకట్టకు టైం బౌండ్‌గా జీవో విడుదల చేస్తారని మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను .
ఉ.10.50

శ్రీమతి టి. పద్మా దేవేందర్ రెడ్డిః అధ్యక్షా, ఈ ఘనాపూర్ ఆనకట్ట నా నియోజకవర్గానికి సబంధించిన విషయం. నా దగ్గర జీరో నుండి ప్రారంభం అవుతుంది. గతంలో ప్రభుత్వంలో ఎన్నో సార్లు ఈ ప్రతిపాదన పెండింగ్‌లో ఉంది. ఇంతవరకూ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్నా కనీసం వాటిని మరమత్మ్ము చేయించలేకపోతున్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు మెదక్ జిల్లా వచ్చినప్పుడు మేము అందరం వారి దృష్టికి తీసుకువెళ్లాము. వారు రు.5.18 కోట్లతో మధ్య నుండి ప్రారంభించారు. ‘౦’ నుండి మరమ్మత్తు ప్రారంభిస్తే బాగుంటుంది. రు.5.18 కోట్లకు ఉత్తర్వు చేస్తామన్నారు. అది కూడా పెండింగ్‌లో ఉంది. ఇంతవరకూ రిలీజు కాలేదు. ప్రతిసారి ఈ రు.40 కోట్ల ప్రతిపాదనలు పెండింగ్‌లో ఉంటున్నాయి. శాంక్షన్ కావడం లేదు. లైనింగ్ కాలేదు. మాడ్రనైజ్ చేస్తామంటున్నారు. లైనింగ్ చేసే మధ్యలో గుంటలు వచ్చి నీరు నిలిచి ఇబ్బందయి, టెయిల్ ఎండ్ వారికి నీరు పోవడం లేదు. రెండు, మూడు పెద్ద డిస్ట్రిబ్యూటర్స్ ఉన్నాయి. వాటి ద్వారా నీరు సక్రమంగా వెళ్లకపోవడంవల్ల టెయిల్ ఎండ్ వరకూ నీరు పోకుండా, నీరు ఉన్నా రైతులను ఆదుకోవడం లేదు. 40,000 ఎకరాలకు రావలసింది, 20,000 ఎకరాలకు కూడా రాని పరిస్థితి ఉంది. కాబట్టి ఆ మరమ్మత్తులు ‘౦’ నుండి ప్రారంభించాలి. కాలువ ఎక్కడి నుండి ఉందో ఘన్‌పూర్ ఆనకట్ట ఈ రెండూ కెనాల్స్ ఎక్కడ ఉన్నాయో, అక్కడి నుండి చేయాలి. మధ్య నుండి కాదు, ముందు నుండి తీసుకోవాలి. ప్రతి సారీ దీని గురించి రైతులందరూ, ప్రజాప్రతినిధుల వద్దకు వస్తున్నారు. మేమేమో మంత్రుల వద్దకు, వారేమో ప్రిన్సిపల్ శెక్రటరీస్‌కి ఆర్డర్ ఇవ్వండం, వారేమో చెప్పినంతనే హైదరాబాద్ వాటర్ సప్లయి వారు నీరు ఆపడం ఈ విధంగా నీరు వారికి వచ్చే పరిస్థితిలో లేదు. పంటలకు సరిపోయే నీటిని ఆయకట్టుకి కేటాయిస్తే, ఆ పంట వేసుకున్నప్పుడు ప్రతిసారి వారు ఎంత పంట వేసుకోవాలో తెలియక, నీటికి సంబంధించి ప్రతిసారి వచ్చి బిచ్చం ఎత్తుకునేటట్లుగా ప్రభుత్వాన్ని అడగవలసి వస్తోంది. లేకుంటే నీరు అందే పరిస్థితి లేదు. అలా కాకుండా, ఒక ఉత్తర్వును విడుదల చేసి దాని ప్రకారంగా ఒక ప్రోగ్రామ్ ఇచ్చి ఏ తేదీలలో ఎంత నీరు వదులుతున్నారో చెబితే వారు అంతే పంట వేసుకుంటారు. దాని వల్ల వారు ఇబ్బందులకు గురి కాకుండా ఉంటారు. లేకుంటే ప్రతిసారి మేము మంత్రుల వద్దకు పోవడం, అక్కడ మొర పెట్టుకోవడం జరుగుతోంది. ఆలెరెడి అలొకేషన్ ఉంది కాబట్టి దాని ద్వారా నీరు అందించాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః 1905లో నిర్మించబడిన ఈ ఘన్‌పూర్ ఆనకట్ట. అప్పటి నుండి ఇప్పటి వరకు ఏదో తాత్కాలిక మరమ్మత్తులు అప్పుడప్పుడు చేశారు. పెద్ద ఎత్తున ఆనకట్టను స్థిరీకరించిన ప్రయత్నం జరగలేదు. ఈ ఆనకట్ట క్రింద 21,625 ఎకరాలకు నీటి సరఫరా చేయవలసి ఉంటే సగటున గత 26 సంవత్సరాలలో 16,000 ఎకరాలకు మాత్రమే నీరు అందించడం జరిగింది. ఈ సంవత్సరం ఖరీఫ్‌లో 12,130 ఎకరాలకుగానూ, ఇప్పుడు రబీలో 10,000 ఎకరాలకుగాను నీటిని సరఫరా చేయడం జరుగుతుంది. ఈ రబీలో డిసెంబర్‌లో 0.3 టియంసి, జనవరిలో 0.2 టియంసి, ఫిబ్రవరిలో 0.3 టియంసి విడుదల చేయడం జరిగింది. ఇప్పుడు అవసరం మేరకు నీటిని విడుదల చేస్తాము. అదే విధంగా, ఏడు పాయల జాతరకు 0.3 టియంసిల నీరు ఈ సంవత్సరం విడుదల చేయడం జరుగుతుంది. శాశ్వత ప్రాతిపదికన ఈ ఆయకట్టు స్థిరీకరించడానికి అభివృద్ధి పరచడానికి చివరి ఆయకట్టుకు నీరు సరఫరా చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేసి షుమారు రు.39.38 కోట్ల అంచనా తయారుచేసింది. స్థానిక శాసనసభ్యుల కోర్కె మేరకు మొదటగా ఈ మహబూబ్‌నగర్ కెనాల్ నుండి చైన్ 726 నుండి 750 వరకూ ఫతేనహర్ కెనాల్ చైన్ 95 నుండి 201 వరకు, అన్నారం బ్రాంచ్ కెనాల్ చైన్ 0 నుండి 98 వరకు షుమారు రు. 484 లక్షల అంచనా వేసి జూన్ 17వ తేదీన జి.ఓ.యం.యస్.నెంః 712 ద్వారా రు.466 లక్షలకు శాంక్షన్ చేయడం జరిగింది. ఈ పనులు వెంటనే టెండర్స్ పిలిచి మొదలవుతాయి. గౌరవ సభ్యురాలు పద్మాదేవేందర్ రెడ్డిగారు అడిగినట్లు ఈ మహబూబ్‌నగర్ కెనాల్ 0.0 నుండి చైన్ 457 వరకూ రు.520 లక్షల అంచనాలు వచ్చాయి. ఇవి త్వరలోనే శాంక్షన్ చేసి పనులు మొదలు

పెడతాము. ఈ రెండూ కాకుండా ఈ ఆనకట్ట క్రింద ఉన్న మొత్తం ఆయకట్టు అభివృద్ధి పరచడానికి తగిన నిధులు జూలైన ఖరీఫ్ 2007 నాటి వరకూ ప్రోగ్రామ్ చేసి ఇవి విడుదల చేయడం జరుగుతుంది. ఆ పనులను చేపట్టడం జరుగుతుంది.

శ్రీమతి టి. పద్మా దేవేందర్ రెడ్డి: మంత్రిగారు ఆల్‌రెడి ప్రపోజల్స్ వచ్చాయి, పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రిగారు ఆర్డర్స్ రు.5.18 కోట్లకు ఇచ్చారని అన్నారు. ఇప్పుడు ఉత్తర్వు విడుదల చేయడానికి సిద్ధంగా ఉంది అన్నారు. విడుదల చేయడానికి భయం ఏమిటి? ఏ తేదీ లోగా విడుదల చేస్తారో చెప్పడం లేదు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: శాంక్షన్ ఉత్తర్వు త్వరలోనే విడుదల చేస్తాము. పనులు కూడా మొదలు పెడతాము.

## జీరో అవర్

శ్రీమతి ఎ. శ్రీదేవి (ఆసిఫాబాద్): ఆదిలాబాద్‌లోని ఆసిఫాబాద్ నియోజకవర్గంలో వట్టివాగు ప్రాజెక్ట్ 25,000 ఎకరాల ఆయకట్టు కలిగి రు.100 కోట్ల ప్రాజెక్ట్. ఈ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కి అధికారుల నిర్లక్ష్యం మూలంగా గండిపడి 10,000 ఎకరాలలో పొట్ట దశలో ఉన్న పంటకు నీరు అందక ఎండిపోవడం జరిగింది. రైతులకు నష్టపరిహారం చెల్లించడంలో ప్రభుత్వం, అధికార యంత్రాంగం పూర్తిగా విఫలం చెందింది. గత నెల 16వ తేదీ నుండి మూడు రోజుల పాటు నేను అమరణ నిరాహారదీక్ష చేపట్టిన అనంతరం ప్రాజెక్ట్ శాశ్వత మరమత్తులకు నిధులు మంజూరు చేసి అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. ప్రాజెక్ట్ గండిపడి 5 నెలలు గడచినా రైతులకు నష్టపరిహారం అందక పంట నష్టపోవడం చాలా విచారకరం. దురదృష్టకరం. రైతు ప్రభుత్వమని చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం ఈ రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని చెబుతున్న ప్రభుత్వం వెంటనే, రైతులకు నష్టపోయిన నష్టపరిహారాన్ని చెల్లించాలని ఆ విధంగా రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: గౌరవ సభ్యురాలు మెన్షన్ చేసిన అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. కానీ, దురదృష్టం ఏమంటే, అధిక వర్షాలు వచ్చి చెరువులు, కుంటలు కొట్టుకుపోతే అధికారులమీద ఆరోపణలతో మొదలు పెడతారు. ఏది ఏమైనా ఈ నిర్మాణం కొనసాగుతుంది

శ్రీ నారాయణరావు పటేల్ (ముథోల్): అధ్యక్షా, ఇది భారీ నీటిపారుదల మంత్రిగారికి సంబంధించిన విషయం. ఎస్.ఆర్.ఎస్.పి., క్రింద సిల్ట్ ఆపడానికి ఏఐబిపిలో చెరువులు నిర్మించారు. దానికి సంబంధించిన నష్టపరిహారం గత నాలుగు సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉంది. రైతులకు ఇవ్వలేదు కాబట్టి గత అసెంబ్లీలో జీరో అవర్‌లో అడిగినప్పుడు మంత్రిగారు త్వరలో ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. రైతులు చూసి చూసి ఫిబ్రవరిలో కోర్ట్‌కు వెళ్లారు. కోర్ట్‌వారు నాలుగు వారాల్లో పేమెంట్ అందించాలని ఆదేశించడం జరిగింది. తప్పకుండా తమ ద్వారా మంత్రిగారి దృష్టికి తెచ్చేదేమంటే, కోర్ట్ చెప్పిన ప్రకారంగా త్వరలో రు.8 కోట్ల నష్టపరిహారాన్ని ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః సభ్యులు పేర్కొన్న విషయంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుంది.

శ్రీ ఎం.ఏ. గఫూర్ః ఇది బి.సి. సంక్షేమ శాఖామాత్యులకు సంబంధించింది. దయచేసి కొంచెం సమయం ఇవ్వాలి. రాష్ట్రంలో వేలాది మంది క్షౌర వృత్తికి సంబంధించిన వారున్నారు. గతంలో సభలో కూడా చర్చించాము. ఆనాడు మంత్రిగారు సమావేశం జరిపి పరిష్కరిస్తామన్నారు. అది ఆచరణలో జరగలేదు. నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ వారు వేలాది మంది వచ్చారు. ఈ వృత్తి తగ్గిపోతోంది. ఈ వృత్తిలో ఉన్న వారు చెదిరిపోతున్నారు. ఇటవంటివారికి ప్రభుత్వం సహాయం చేయవలసిందిపోయి ఎలక్ట్రిసిటి డిపార్ట్‌మెంట్‌వారు ఇది కమర్షియల్ యాక్టివిటిఅని ఛార్జ్‌చేస్తున్నారు. స్థానిక సంస్థలు విపరీతంగా పన్నులు వేస్తున్నాయి. ఇది ఒక సేవా వృత్తి కాబట్టి క్యాటగిరి 1 క్రింద దీనిని ట్రీట్ చేసి ఛార్జ్ చేయాలని ఎలక్ట్రిసిటి డిపార్ట్‌మెంట్‌ని కోరుతున్నాను. వీరంతా వివక్షతకు గురవుతున్నారు. ప్రభుత్వం వైపు నుండి సహాయం లేదు. ఈ వృత్తి ద్వారా సంవత్సరానికి రు.50 కోట్లు ప్రభుత్వానికి ఆదాయం కళ్యాణకట్ట ద్వారా లభిస్తోంది. దానిలో సగమైనా వీరి కొరకు ఖర్చు పెట్టాలని కోరుతున్నాను. వీరి దగ్గర నుండి డబ్బు తీసుకుంటున్నారు. తిరిగి వారికి ఖర్చు పెట్టే పరిస్థితి లేదు. కళ్యాణ కట్ట నుండి వచ్చే ఆదాయంలో 50 శాతం వీరి కొరకు ఖర్చు చేయాలని కోరుతున్నాను.
ఉ.11.00

తరువాత, నాయి బ్రాహ్మణ ఫెడరేషన్ ఉంది. అక్కడ డబ్బులు లేవు. అవసరమైతే నాబార్డు నుండి మనం డబ్బులు తీసుకొంటున్నాము. ఎక్కడ నుండైనా ఋణాలు తీసుకొని, ఒక్కో క్షురకుకిని రూ.5వేలు తగ్గకుండా ఋణం ఇచ్చి, పావలా వడ్డీ చొప్పు వసూలు చేసుకొని వారిని ఆదుకోవాలని కోరుతున్నాను. దేవాలయాల్లో వాయిద్యకారులు, క్షౌర వృత్తి వారు ఉన్నారు. వారు సంవత్సరాల నుండి పనిచేస్తున్నా వారిని రెగ్యులరైజ్ చేయడం లేదు. వీరిని రెగ్యులరైజ్ చేయాలని కోరుతున్నాను. ఎలక్ట్రిసిటీ, ఎండోమెంట్ లోకల్‌బాడీస్ వంటి వివిధ శాఖల వారితో ఒక ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఈ నాయి బ్రాహ్మణ రిప్రజంటేటీవ్‌లతో చర్చించాలని కోరుతున్నాను. గతంలో ఇచ్చిన హామీలు అమలు కాలేదు. కాబట్టి ఇప్పుడైనా ప్రభుత్వం ఈ విషయంలో స్పందించాలని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య :- అధ్యక్షా, సభ్యులు ఐదారు అంశాలు ప్రస్తావించారు. సంబంధిత మంత్రి గార్కి తెలియజేస్తాను. ప్రభుత్వ పరంగా తీసుకొనే చర్యలు తప్పకుండా తీసుకొంటాము.

శ్రీ పి. వెంకటేశ్వర్లు :- అధ్యక్షా, నా నియోజకవర్గంలోని అశ్వాపురం మండలంలో 1982-83వ సంవత్సరంలో భారజలం కర్మాగారం (Heavy water plant) పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కర్మాగారం ఏర్పాటు సమయంలో పేద రైతులు భూములను కోల్పోవడం జరిగింది. దీని విషయంలో అనేక ఆందోళనలు జరిగాయి. 1986వ సంవత్సరంలో ప్లాంటు యాజమాన్యం ముందుకు వచ్చి, భూములు కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయంగా పర్మనెంట్ ఉద్యోగాలు, నష్ట పరిహారం ఇస్తామని అగ్రిమెంట్ చేసుకోవడం జరిగింది. భూములు కోల్పోయిన 369 మంది నిర్వాశితుల కుటుంబాలకు గాను, 174 మందికి మాత్రమే ఉద్యోగులు ఇవ్వడం జరిగింది. మిగతా 195 మందికి ఉద్యోగాలు ఇవ్వకుండా మొండివైఖరి అవలంభిస్తోంది. 1991వ సంవత్సరం జూలై మాసంలో వంద మందికి ఇంటర్వ్యూలు నిర్వహించి పోస్టులు కేటాయించారు. కానీ ఉద్యోగాలు ఇవ్వకుండా మొండివైఖరిని యాజమాన్యం ప్రదర్శిస్తు, వీరి పట్ల నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారు. సహనం, నమ్మకం కోల్పోయిన నిర్వాశితులు, రెండు వేల సంవత్సరంలో 47 రోజులపాటు నిరాహార దీక్షలు చేశారు. దీనికి ప్లాంటు యాజమాన్యం స్పందించి, రెండు సంవత్సరాల్లో ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇస్తే, ఆ హామీ మేరకు చేసుకొన్న అగ్రిమెంట్ ప్రకారం నిరాహార దీక్షలను విరమించడం జరిగింది. కొంత మంది నిర్వాశితులతో ఒక సొసైటీ ఏర్పాటు చేయించి, వారితో డెయిలీ వేజస్‌పై తాత్కాలికంగా కాంట్రాక్టు పనులను కల్పిస్తున్నారు. నిర్వాశితులు 130 రోజులుగా అక్కడ రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. నిర్మాసితులైన

గిరిజనులు హరిజనులు భూములు కోల్పోయి 20 సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఈ హెవీ వాటర్ ప్లాంట్ యాజమాన్యం, ప్రభుత్వం స్పందించడం లేదు. హరిజన, గిరిజన కుటుంబాల వారు రోడ్డున పడి రోజు వారి కూలీలుగా దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారు, కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని చర్చించి, నిర్వాశితులైన కుటుంబాలకు చెందిన 195 మందికి ఉద్యోగాలు కల్పించాలని కోరుతున్నాను.

**جناب اکبرالدین اویسی** - (SRI AKBARUDDIN OWAISI) معزز اسپیکر صاحب میں وقف کی جائیدادوں کے تعلق سے کچھ کہنا چاہتا ہوں مجھے کہنے کیلئے کچھ زیادہ وقت دیجئے - وقف کی جائیدادوں میں کئی بے قاعدگیاں ہورہی ہیں - وقف بورڈ تشکیل نہ دیئے جانے کی وجہہ سے یہ مسائل پیدا ہورہے ہیں - حج ہاوز کے بازو کے زمین ہے اُس زمین کو وقف بورڈ نے 7 کروڑ روپیئے میں خریدا ' اسی کے دوسری جانب کی زمین 20 کروڑ روپیئے میں خریدی گئی - یہ 35 ہزار روپیئے فی مربع گز کے حساب سے خریدی گئی اور اسکے رجسٹریشن کیلئے 2 کروڑ روپیوں کی ضرورت ہے - اسی طریقہ سے سوماجی گوڑہ میں وقف کی جائیداد فروخت کردی گئی اور رجسٹرڈ بھی کروادی گئی - بیگم پیٹ میں وقف کی جائیداد پر پولیس ٹاسک فورس کا قبضہ ہے اسکو بھی خالی نہیں کروایا جارہا ہے - نبی خانہ میں وقف کی جائیداد پر 300 ملگیات بنائی گئی ہیں اور اسکو 25 ہزار اور 50 ہزار روپیوں میں لیز پردے دیا گیا - اسپیکر صاحب آپ کو یہ سن کر حیرت ہوگی کے شہر کے اطراف و اکناف وقف کی جائیدادوں کو نہایت ہی کم داموں پر لیز پردے دیا گیا - جیسے درگاہ حضرت بابا شرف الدین صاحب کی پہاڑی جو مہیشورم منڈل میں واقع ہے اسکی زمین تقریباً 2,131 ایکڑ ہے اور اسکی موجودہ فی ایکڑ 1.50 تا 2.00 کروڑ روپیئے ہے ' درگاہ حضرت شاہ راجو قتالؒ کی 580 ایکڑ زمین مہیشورم منڈل میں واقع ہے اس کی موجودہ قیمت1.50 کروڑ روپیئے فی ایکڑ ہے اسی طریقہ سے مسلم میٹرنیٹی ہاسپٹل ( جماعت اسلامی) کی 450 ایکڑ زمین بھی مہیشورم منڈل میں واقع ہے اور اسکی موجودہ قیمت بھی 1.50 کروڑ روپیئے فی ایکڑ ہے - عاشور خانہ علی سعد کی 490 ایکڑ زمین مہیشورم منڈل ہی میں واقع ہے اسکی قیمت بھی 1.50 کروڑ روپیئے فی ایکڑ ہے- جامعہ نظامیہ کی رائے دُرگ گاؤں کے لنگم پلی منڈل میں 500 ایکڑ زمین ہے جسکی قیمت چار تا پانچ کروڑ روپیئے فی ایکڑ ہے - درگاہ حسین شاہ ولی متی کنڈہ جاگیر ولیج ' منڈل لنگم پلی میں 1900 ایکڑ زمین ہے-اس زمین کی موجودہ قیمت چار تا پانچ کروڑ روپیئے فی ایکڑ ہے اور درگارہ حسین شاہ ولی کی 1400 ایکڑ زمین جسکی قیمت 25 تا 50 لاکھ روپیئے فی ایکڑ ہے -قطب شاہی مسجد اور قبرستان روبرو ریڈی ویمن کالج نارائن گوڑہ کی زمین3500 مربع گز ہے اور جس کی قیمت 25 تا 30 ہزار روپیئے فی مربع گز ہے - ان زینات پر ناجائز قبضے ہیں اور اسمیں سے بہت ساری زینات کو وقف بورڈ کی جانب سے لیز پر دے دیا گیا ہے - کرنول میں وقف کی ایک جائیداد کو بھی لیز آوٹ کردیا گیا ہے جو منشہ کے خلاف ہے اور وقف کی کئی جائیدادوں پر ہائی کورٹ کا فیصلہ وقف بورڈ کے حق میں آنے کے باوجود بھی وہ جائیدادوں کی بازیابی نہیں کرسکا- دو دن قبل ہائی کورٹ کی ایک show cause نوٹس حکومت کو سی-ای-او- وقف بورڈ کے خلاف آئی -
Chief Executive Officer should be of the rank of a Deputy Collector
ایک آفیسر کے خلاف انکوائری کرنے کیلئے حکومت نے ایک انکوائری آفیسر کو مقرر کیا تھالیکن کچھ عرصہ بعد ہی اس کو نکال دیا گیا اور جس آفیسر کے خلاف انکوائری ہورہی تھی اُس آفیسر کو ترقی دے دی گئی - وقف بورڈ میں ایسی کئی دھندلیاں ہورہی ہیں- میں حکومت سے درخواست کرتا ہوں کہ فوری وقف بورڈ کو تشکیل دیا جائے اور یہ بھی مطالبہ کرتا ہوں کہ 15 مہینوں پر کتنی جائیدادوں کو لیز یا کرایہ پر دیا گیا ہے اور اس سے کتنا پیسہ وقف بورڈ کو وصول ہوا - اسکی بھی انکوائری کروائی جائے - درگاہ حضرت بابا شرف الدین صاحب پہاڑی کی زمین 947 ایکڑ زمین کو حکومت نے شمش آباد انٹرنیشنل ایرپورٹ کیلئے دے دیا- حکومت کی جانب سے اس زمین کا معاوضہ وقف بورڈ کو کچھ بھی نہیں دیا گیا - اگر ان جائیدادوں کا تحفظ کیا جائے تو مسلمانوں کو معشیت سدھر جائے گی - ان جائیدادوں کا اگر تحفظ کیا جائے تو حکومت وقف بورڈ کو کوئی فنڈ دینے کی بھی

بھی ضرورت نہیں ہو گی ۔ سنتوش پینا تھیٹر کی زمین جو وقف کی جائیداد ہے اس پر ایک اردو روزنامہ کے مالک کا قبضہ ہے اور دوسری جانب میر عالم ٹینک کے پاس وقف کی جائیداد پر دوسرے اردو روزنامہ کے مالک کا قبضہ ہے ۔ ان تمام وقف کی جائیدادوں کے تعلق سے ایک ہاوز کمیٹی تشکیل دی جائے۔

محمد فرید الدین ۔ معزز رکن نے جو شکایتیں کی ہیں اُس کو میں نوٹ کرلیا ہوں اُس پر انکوائری کروائی جائے گی ۔

MR. SPEAKER : He will examine all the aspects. He will write to you about the action taken. You are in Zero Hour. He made a note of it and he will respond to it.

SRI AKBARUDDIN OWAISI : He can call a meeting of all of muslim M.L.A's

یہ پچاس ہزار کروڑ روپیوں کی جائیدادوں کا مسئلہ ہے اس پر مسلم ایم۔ایل۔ایز کی میٹنگ بلائی جائے ۔

جناب محمد فرید الدین۔ مسلم ایم۔ایل۔ایز کی ایک میٹنگ طلب کرونگا ۔

---

ఉ. 11.10

శ్రీ ఎల్. రాజా రావు (పాడేరు) : అధ్యక్షా, గవర్నమెంట్ సంస్థలలో చాలా మంది దిన కూలీలుగా 30 సంవత్సరాల నుండి పని చేస్తున్నారు. వారెవరూ కూడా పర్మినెంట్ చేయబడలేదు. ఆ విధంగా పని చేస్తూ కొందరు చని పోయిన వారు కూడా ఉన్నారు. ఇటువంటి వారినందరినీ పర్మినెంట్ చేయవలసిందిగా సుప్రీం కోర్టు ఉత్తర్వులు ఉన్నాయి. అయినప్పటికీ వారిని పర్మినెంట్ చేయలేదు. ఆ విధంగా పని చేస్తూ చనిపోయిన వారి కుటుంబ సభ్యులు రోడ్డున పడి చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఉద్యోగులు గొడ్డు చాకిరీ చేస్తున్నారు. అయినప్పటికీ వారు పర్మినెంట్ చేయబడలేదు. వారిని పర్మినెంట్ చేయకపోవడం చాలా అన్యాయం . అన్ని సంవత్సరాలుగా వారు పని చేస్తున్నప్పటికీ ఆ దినకార్మికులుగా వారు పనిచేస్తూ ఎటువంటి సదుపాయాలూ పొందకపోవడం చాలా అన్యాయం . కాబట్టి వారందరినీ పర్మినెంట్ చేయవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండు చేస్తున్నాను.

SRI G. VINOD: Points noted, Sir.

శ్రీ పి. శశిధర్ రెడ్డి : స్పీకర్ సార్, ఇది అగ్రికల్చర్ మరియు యానిమల్ హజ్బండరీ శాఖలకు సంబంధించిన విషయం . ఆ ఇద్దరు మంత్రులు ఇప్పుడు సభలో లేరు.

మిస్టర్ స్పీకర్ : ఏదో ఒక ఇష్యూ మాత్రమే చెప్పండి.

శ్రీ పి. శశిధర్ రెడ్డి : అధ్యక్షా, ఇటీవలి భారీ వడగళ్ల వానల సందర్భంగా వరి, పొద్దు తిరుగుడు పంటలు పూర్తిగా నాశనం అయ్యాయి. దానితో బాటు పశువులు, మేకలు, గొర్రెలు , గేదెలు కూడా చనిపోయాయి. ముఖ్యంగా నా నియోజక వర్గం మెదక్ జిల్లాలో పెద్దశంకర పేట మండలంలో దాదాపు 300 ఎకరాల పంట నష్టం అయింది. అందులో 83 పశువులు చనిపోయాయి. ప్రతి ఎకరానికి రూ. 5 వేలు నష్ట పరిహారం చెల్లించాల్సిందిగా కోరుతున్నాను. ఈ విషయాన్ని అగ్రికల్చరల్ మినిష్టర్ తగు శ్రద్ధ వహించి చేయవలసిందిగా కోరుతున్నాను. అది ఒక్క పెద్దశంకరం పేటలోనే కాకుండా మెదక్ జిల్లా మొత్తంలో 28 మండలాలలో భారీ వడగళ్ల వర్షాల మూలంగా భారీ నష్టం జరిగిన చోట తగు విధంగా ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఈ ప్రస్తావన వ్యవసాయ శాఖా మంత్రి గారికి సంబంధించింది. నోట్ చేసుకున్నాను. ఆ శాఖ మంత్రి గారి దృష్టికి తెస్తాను.

శ్రీమతి ఎస్. స్వర్ణ సుధాకర్ (అమరచింత) : అధ్యక్షా, ఇది ఎడ్యుకేషన్ మినిష్టర్ గారికి సంబంధించింది. చాలా ముఖ్యమైన అంశం . రాష్ట్రంలో ఐ.టి.ఐ. కాలేజీలు చాలా ఉన్నాయి. వాటి పరిస్థితి నేడు చాలా దయనీయంగా ఉంది. అడ్మిషన్సు తీసుకుంటున్నారు. కానీ తీరా చూస్తే ఆ కాలేజీలలో స్టూడెంట్స్ సరిగా ఉండటం లేదు. ఫంక్షనింగ్ జరగడం లేదు. ప్రతి సంవత్సరర అడ్మిషన్సు తీసుకోవడం, విద్యార్థులకు ప్రభుత్వం ఇస్తున్న స్కాలర్‌షిప్స్ ఆ ఇన్‌స్టిట్యూషన్స్ వారు డ్రా చేయడం జరుగుతోంది. చాలా ఫ్రాడ్ జరుగుతోంది. ఇది ఎలా తయారయింది అంటే , ఏ బిజినెసూ లేని వారు ఐటిఐ కాలేజీలు పెట్టుకుంటామనే విధంగా పరిస్థితులు వచ్చాయి. కాబట్టి ఈ విషయంలో దయచేసి ఎడ్యుకేషన్ మంత్రి గారు కాన్సెంట్రేట్ చేసి అక్కడ ఫ్రాడ్ జరుగకుండా , ఒక ఎంక్వయిరీ వేయాలని తమ ద్వారా కోరుతున్నాను. ఐ.టి.ఐ కాలేజీలపై ఈ విధమైన అభిప్రాయం ప్రజలలో నెలకొని, నమ్మకం పోయే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కాబట్టి ఆ పరిస్థితిని తొలగించాలంటే, మంత్రి గారు ఎంక్వయిరి వేయించాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్య లక్ష్మి : సమాధానం సంబంధిత మంత్రి గారికి తెలియజేసి వారికి సమాధానం తెలియజేస్తాను.

శ్రీ కె. పార్థ సారధి (ఉయ్యూరు) : అధ్యక్షా, గత కొన్ని మాసాలుగా ఉయ్యూరు నియోజక వర్గంలో ఉయ్యూరు గ్రామంలో ప్రజలందరూ డయేరియాతో ఇబ్బంది పడుతున్నారు. కొన్ని మరణాలు కూడా సంభవించాయి. దానికి కారణం ఏమిటని ఆర్. డబ్ల్యు. ఎస్ . వారు వాటర్ టెస్టింగ్ చేయిస్తే ఈక్వలీ ఎ అనే పెరా మీటర్ ఉపయోగిస్తే జీరో ఉండాలి. అయితే , 1609 ఉంది. అంటే ఆల్‌మోస్ట్ అక్కడ ప్రజలు కేవలం డ్రైనేజ్ వాటరే త్రాగుతున్నారు అని ఆ ఫలితాలు తెలియజేశాయి. మరి ఈ ఆర్.డబ్ల్యు.ఎస్. వారు మొత్తం సర్వే చేస్తే , ఉన్న పైప్ లైన్స్ అన్నీ ఎన్నో సంవత్సరాల క్రితం వేసినవి. అవన్నీ ష్రింక్ అయిపోయి, పాడైపోయి లీకేజ్ అవుతున్నాయిని తేల్చారు. కాబట్టి వాటిన్నింటినీ మార్చాల్సిందిగా సూచించారు. అందుకు గాను ఆర్.డబ్ల్యు.ఎస్ మంత్రి గారు రూ. 13 లక్షలు పైప్ లైన్సుకు, రూ. 15 లక్షలు డ్రెయినేజ్ లైన్స్‌కు ఖర్చు అవుతుందని ఎస్టిమేషన్ వేశారు. దయచేసి మంత్రి గారిని ఆ అమౌంటును శాంక్షన్ చేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

మరొక విషయం, ఉయ్యూరు గ్రామం మధ్యలో ఒక కబేళా ఉంది. నిజానికి ప్రభుత్వ రూల్స్ ప్రకారం ఈ కబేళా అన్నది గ్రామానికి మధ్యలో ఉండ కూడదు. దూరంగా ఉండాలి. గత కొన్ని సంవత్సరాలుగా ఇది ఇక్కడ గ్రామం మధ్యలో ఉండటం మూలంగా ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఆ విషయమై కూడా మంత్రి గారు చర్యలు తీసుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన రెండు ఇష్యూలనూ నోట్ చేసుకున్నాను. తెలియజేస్తాను.

MR. SPEAKER: Only one issue is allowed. Tea break for ten minutes.

(Then the House adjourned at 11.15 a.m. )

(The House re-assembled at 11.38 a.m. after Tea Break, with Hon'ble the Speaker in the Chair)

## ప్రకటన

MR.SPEAKER: I am to announce to the House that in connection with the Legislators' Sports Meet, 2006, Athletics, i.e., Archery and Walking for ladies are pre-poned to 3.00 p.m. on 14.3.2006 and 21.3.2006 and will be held at the Indoor Stadium and Lal Bahadur Stadium. The Cricket match between the Hon. Speaker's XI vs. Hon. HChief Justice's XI will be held at 6.00 p.m. on 14.3.2006 at Lal Bahadur Stadium, Hyderabad.

All the Hon'ble Members are requested to participate in the events and witness the Cricket match positively.

Now we will continue with the Short Discussion on Sripadasagar Project. Komireddy Ramulu Garu, please conclude fast.

SRI KOMIREDDY RAMULU (Metpally): How many minutes, Sir?

MR.SPEAKER: If you ask me, I will say "as early as possible." Kindly cooperate and finish it immediately.

## లఘు చర్చ
## శ్రీపాదసాగర్ ప్రాజెక్ట్‌పై (కొనసాగింపు)

శ్రీ కొమ్మిరెడ్డి రాములు: అధ్యక్షా, శ్రీపాదసాగర్ ప్రాజెక్టుకు 19 జనవరి నాడు 1.36 లక్షల ఎకరాలకు టెండర్సు పిల్చారు. మళ్లీ ఫిబ్రవరిలో లోకల్ ఎంఎల్ఏలు అక్కడ ప్రజలు రిప్రజెంటేషన్ మేరకు దీనిని 2 లక్షల ఎకరాలకు కోసం మార్చుటలో టెండర్ కాస్టు ఎక్కువ చేయడం జరిగింది. అయితే కాంట్రవర్సీ పోతావున్నది. ఈ కాంట్రవర్సీ పోతాపోతున్నది. కాని అక్కడ ఉన్న పరిస్థితుల మీద ఏకరేజ్ పెరుగుడుతో మాత్రమే ఈ ధర పెరిగింది. ఈ టెండర్ కాస్టు పెరిగిందని చెప్పి ఇంజనీర్సు కాని తరువాత ప్రజలు కాని ఈ భావంతో ఉన్నారు.

ఉ.11.40

మార్చ్ 12 నాడు 2 లక్షల ఎకరాలకు దీనిని పెంచుతూ రూ.1757.18 కోట్లకు ఎస్టిమేట్‌ను ఎస్.ఇ.గారు సి.ఇ.గారికి పంపటం వారు దానిని గవర్నమెంట్‌కు పంపటం గవర్నమెంట్ టెండర్స్ కాల్‌ఫర్ చేసిన తరువాత వర్క్‌ను ఎలాట్ చేయటం జరిగింది. దీనికి పూర్వం ఉన్న ప్రాజెక్ట్‌లతో దీనిని కంపేర్‌చేస్తే అంతకుముందు జరిగిన ప్రాజెక్ట్స్ కాస్ట్‌ను ఈ ప్రాజెక్ట్‌తో కంపేర్‌చేస్తే ఇది ఎకనమికల్, తక్కువగా ఉన్నదని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ టెండర్స్‌లో ఎలాంటి కుంభకోణాలు, ఇల్లీగల్ ఎస్టిమేషన్స్ జరగలేదనేది నా భావన. దీంట్లో అక్రమాలు జరిగాయని, ఎక్కువకు పెంచారంటూ పబ్లిసిటి వచ్చింది. దీనికి ఇక్కడనైనా ఫుల్‌స్టాప్ పెట్టి ఈ ప్రాజెక్ట్‌ను త్వరితగతిన కంప్లీట్‌చేయటానికి చర్యలు తీసుకోవాలి. ఇంజనీరింగ్ పొరపాటు, గౌరవ మంత్రివర్యులు పొన్నాల లక్ష్మయ్యగారి పొరపాటు, ప్రభుత్వం పొరపాటు అనటానికి అవకాశం లేదు. ఇందులో ఎవరి పొరపాటు లేదు. అక్కడ ఉన్న పరిస్థితులను గమనిస్తే ప్రాజెక్ట్ అవసరం ఉన్నది. ఇక్కడ వచ్చిన ఎస్కలేషన్ మరెక్కడా రాలేదని మనవిచేశారు. ఫైల్స్ పెట్టమనే విషయం తమరిముందు కూడా డిస్కషన్‌కు వచ్చింది. అప్పుడు కొందరు ఫైల్స్ పెట్టాలని, ప్రభుత్వం తరపున ఫైల్స్ పెట్టవలసిన అవసరం లేదనే కామెంట్స్ వచ్చాయి. తరువాత తమరు డెసిషన్ తీసుకుని I have called for the explanation of the government అని అన్నారు. అదే లెటర్ రూపంలో అన్ని పొలిటికల్ పార్టీస్‌కు వ్రాశారు. మీరు ఒక్కసారి ఎక్స్‌ప్లనేషన్ అడిగిన తరువాత, ప్రభుత్వాన్ని రిమార్క్స్ అడిగిన తరువాత ఆ విషయం మీ పరిధిలోకి వస్తుంది. ఫైల్స్ పెట్టవలసిన అవసరం ఉందా, లేదా అనేది వేరే విషయం. ఫైల్స్ పెడితే వాస్తవాలు తెలుస్తాయి, దానిపై ఇంత డిబేట్ అనవసరమని అంటున్నారు. దేవేందర్‌గౌడ్‌గారు పెట్టిన కాగితాలు సత్యమో, అబద్దమో అనేది తేలాలి. అబద్ధమని ఎస్.ఇ.గారు, ఇంజనీర్స్, మంత్రిగారు చెబుతున్నారు. ఫైల్స్ పెట్టవలసిన అవసరంలేదనే వాదం విన్పిస్తోంది. ఓపెన్‌గా డిబేట్ జరిగిన తరువాత ఫైల్స్ పెట్టవలసిన అవసరం లేదనే విషయాన్ని నేను పూర్తిగా సమర్ధిస్తున్నాను. ఫైల్స్ పెట్టవలసిన అవసరం లేదనే నేను భావిస్తున్నాను. ప్రభుత్వం పొరపాటు చేయలేదు. మంత్రిగారుగాని, ముఖ్యమంత్రిగారుగాని, ప్రభుత్వంగాని ఏ పొరపాటు చేయలేదు. మీరు ఎక్స్‌ప్లనేషన్ అడిగిన తరువాత, ప్రభుత్వం క్లియర్‌గా దీనికి జవాబు ఇస్తున్నామని చెప్పిన తరువాత మరలా ఫైల్స్ పెట్టవలసిన అవసరం లేదు. ఈ ప్రాజెక్ట్ త్వరితగతిన పూర్తికావాలని అక్కడి ప్రజలు కోరుకుంటున్నారు. అక్కడ ఉన్న ఎస్.ఇ., సి.ఇ., ఇతర అధికారులమీద ఈవిధంగా పోతుంటే అక్కడ వర్క్ డిలే అవ్వటానికి ఆస్కారం ఉంటుంది. అధికారులు డీమోరలైజ్ అవ్వటానికి అవకాశం ఉంటుంది. ఈ కాంట్రవర్సీ ఇక్కడే సమాప్తంచేసి ఈ ప్రాజెక్ట్‌లను తొందరగా పూర్తిచేయటానికి ముందుకురావాలని కోరుతున్నాను. హౌస్‌లో

డిబేట్ జరిగేప్పుడు కాంట్రాక్టర్స్ అడ్వర్టైజ్మెంట్ ఇచ్చారు. అందులో జరుగుతున్న ఈ డిబేట్మీద ఏవైతే కామెంట్స్ చేశారో ఆ కామెంట్స్ చేయకుండా ఉండవలసిన అవసరం ఉన్నది. హౌస్లో డిబేట్ జరిగేప్పుడు కాంట్రాక్టర్స్ అడ్వర్టైజ్మెంట్ రూపంలో హౌస్లో జరిగే విషయాలపై కామెంట్ చేయటం సరైనది కాదు. ప్రభుత్వంలో ఎటువంటి లోపం జరిగిందని నేను భావించటంలేదు. ఇదే డిబేట్ ఇట్లానే పోతుంటే, ఇదే కాంట్రవర్సీ జరుగుతూ పోతుంటే ఈ ప్రాజెక్ట్ కంప్లిషన్ విషయంలో కొంత డైవర్షన్కు అవకాశం ఉన్నది. ఈ ప్రాజెక్ట్పై చర్చ ఇంతటితో సమాప్తిచేయాలని కోరుతున్నాను.

అమెరికాలో ప్రెసిడెంట్ బిల్ క్లింటన్ ఇంపీచ్మెంట్ మోషన్ వచ్చింది. దానికి దీనికి సంబంధం ఉన్నది. మీరు అప్రీషియేట్ చేస్తారు. ఇంపీచ్మెంట్ ప్రొసీడింగ్స్ జరుగుతుంటే ఆ సందర్భంగా సర్టెన్ ఎలిగేషన్స్ తీసుకువచ్చారు. దానికి, దీనికి సంబంధం ఎక్కడ ఉందంటే పెద్దలు దేవేందర్గౌడ్గారు పెట్టిన డాక్యుమెంట్స్ అసత్యమని, ఫేక్ అని ఇంజనీర్స్ చెప్పారు కాబట్టి దీనిమీద ఈ చర్చకు సంబంధించిన ప్రొసీడింగ్స్ పోతున్నాయి. ఈ ప్రొసీడింగ్స్కు, అమెరికన్ ప్రెసిడెంట్ బిల్ క్లింటన్ ఇంపీచ్మెంట్కు సంబంధించిన ప్రొసీడింగ్స్కు సంబంధం ఉన్నాయి. ఇంపీచ్మెంట్ మోషన్ పెట్టిన సభ్యులు కొంతమంది ఆ ఇంపీచ్మెంట్ మోషన్ అన్యాయంగా జరిగిందంటూ అక్కడివారు ఇక్కడకు రావటం జరిగింది. ఇంపీచ్మెంట్ ప్రొసీడింగ్స్ జరిగేప్పుడు ఆ అమ్మాయి మోనికా లూయిన్స్కీకి ప్రెగ్నెన్సీ రావటం జరిగింది.

MR. SPEAKER: Please conclude.

శ్రీ కొమిరెడ్డి రాములు: I am conluding sir. ఆంధ్రప్రదేశ్లో కూడా ఈవిధంగానే ఎలిగేషన్స్ నడుస్తున్నాయి. ఇది సిమిలర్ కేసు. అమెరికాలో క్లింటన్పై ఆ ఆరోపణలు వచ్చినప్పుడు బయట మొత్తం అమెరికన్ సెనేట్ చూస్తోంది, ఆమె ఏమి అన్నదంటే ఈ ప్రెగ్నెన్సీ నాకు క్లింటన్తో రాలేదు, నా బాయ్ ఫ్రెండ్తో వచ్చిందని అనటం జరిగింది. ఈ కేసులోకి చూస్తే ఎస్.ఇ.గారు ఏమి అన్నారంటే ఈ సభలో పెట్టిన డాక్యుమెంట్ తప్పు, అవకాశమే లేదని అన్నారు. అటువంటప్పుడు ప్రభుత్వాన్ని అప్రిషియేట్ చేయాలి. She is an honest lady. She said, "Though I had an affair with Mr.Bill Clinton, the pregnancy has not come with Mr.Clinton, but with my boyfriend."
ఉ.11.50

అందుచేత దయచేసి దేవేందర్ గౌడ్ గారు ఇప్పటికైనా చెప్పాలి. ఎందుకంటే ఆ ఎస్ ఇ గారు చెప్పినట్లు ఈ డాకుమెంట్స్ సత్యమైనవి కావని చెప్పడం జరిగింది కాబట్టి ఇప్పటికైనా ఈ డిబేట్ క్లోజ్ చెయ్యాలని మీ ద్వారా దేవేందర్ గౌడ్ గారిని కోరుతున్నాను. ఆ కాగితాలు సరియైనవి కావని చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను. కాబట్టి ఈ సభలో ఫైల్స్ పెట్టాల్సిన అవసరం లేదని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ (మేడ్చల్): స్పీకర్ గారూ, ఇప్పుడే గౌరవ సభ్యులు రాములు గారు మాట్లాడుతూ ఏవో విషయాలు చెప్పారు. నేను వాటి గురించి చెప్పదలచుకోలేదు. అయితే ఎస్ ఇ గారు చెప్పింది వాస్తవమని, ఆ డాకుమెంట్స్ అన్నీ మంచివి కావని ఒప్పుకోమన్నట్లు చెబుతున్నారు. అధ్యక్షా, ప్రభుత్వం ఇచ్చిన జవాబులోనే ఆ ఎస్ ఇ గారికి చిత్తం సరిగా వుండదని, ఆయనకు పిచ్చిపట్టినట్లుగా వాళ్లు చెప్పారు. కనుకు రాములు గారికి ఆయనొక్కడే జవాబు చెప్పగలుగుతారు. కనుక లెట్ హిం గో అండ్ ఆస్క్ హిం.....

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, గౌరవ సభ్యులు దేవేందర్ గౌడ్ గారు సీనియర్ మెంబర్. మంత్రిగా చేశారు చాలా కాలం పాటు. గౌరవ సభ్యులు తమ అభిప్రాయాన్ని చెప్పినప్పుడు ఆ రకంగా కించపరచి మాట్లాడటమనేది సభ్యత కాదు. నేను మీ ద్వారా దేవేందర్ గౌడ్ గారిని కోరేది ఆ రకమైన మాటలను విత్డ్రా చేసుకొమ్మంటున్నాను.

శ్రీ పి. శశిధర్ రెడ్డిః స్పీకర్ సార్, మా సభ్యుడిని కించపరిచేవిధంగా మాట్లాడిన మాటలను రికార్డుల నుండి తొలిగించాలని కోరుతున్నాను.

శ్రీ కొమిరెడ్డి రాములుః అధ్యక్షా, నేను చెప్పింది ఏమిటంటే ఎస్ ఇ గారు దేవేందర్ గౌడ్ గారు పెట్టిన డాకుమెంట్స్ తప్పుడు డాకుమెంట్స్ అని, అవి నిజమైన డాకుమెంట్స్ కావని చెప్పడం జరిగింది. అధ్యక్షా, ఇట్లానే అమెరికన్ సెనేట్‌లో కూడా బిల్ క్లింటన్ యొక్క సెక్స్ స్కాండల్ గురించి, బిల్ క్లింటన్‌ను ఇంపీచ్ చెయ్యాలని డిబేట్ రాత్రీ పగలూ జరిగింది. దానిని ప్రపంచమంతా చూసింది. తీరా ఏమి జరిగిందంటే అధ్యక్షా, ఆ అమ్మాయి బయట ఏమి చెప్పిందంటే...... ఎస్..... ఐ హెడ్ ప్రెగ్నెన్సీ అండ్ ఐ యాం క్యారీయింగ్ ఎ చైల్డ్. బట్ ఇటీజ్ నాట్ విత్ ది క్లింటన్..... ఇటీజ్ విత్ మై బాయ్ ఫ్రెండ్ అన్నది. ఎస్ ఇ గారు కూడా స్పెసిఫిక్‌గా ఏమన్నారంటే ఆ డాకుమెంట్స్ సరియైనవి కావన్నారు......

మిస్టర్ స్పీకర్ః రాములు గారూ, లీవిట్.....

శ్రీ ఎల్.రాజారావుః అధ్యక్షా, తక్కువ సమయంలో శ్రీపాద సాగర్ ప్రాజెక్టు పనులకు నిధులు పెంచిన ఫైల్స్‌కు సంబంధించిన విషయాలు సున్నితమైన రక్షణ వ్యవహారాలకు కాని, దౌత్య సంబంధాలకు కాని, వ్యక్తిగత వ్యవహారాలకు కాని సంబంధించినవి కాదు అధ్యక్షా. ఆ ఫైల్స్ సభ ముందుంచినట్లయితే రాష్ట్రానికి కాని, దేశానికి కాని నష్టం జరిగే ప్రమాదం లేదు అధ్యక్షా. శ్రీపాద సాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన ఫైల్స్ సీక్రెట్‌గా వుండాలి తప్ప బహిర్గతం కాకూడదని ప్రభుత్వం భావించటానికి, ఆ ఫైళ్లను సభా సమక్షంలో వుంచితే ప్రభుత్వానికి నష్టమా? లేక ప్రజలకు ఏమైనా నష్టమా? సుమారారు రు. 1725 కోట్లతో భారీయెత్తున నిర్మించతలపెట్టిన భారీసాగునీటి ప్రాజెక్టుకు సంబంధించిన డబ్బు ప్రజల ద్వారా ప్రజల తరఫున ప్రజల కోసం ప్రజా ధనం సద్వినియోగం కావటం కోసం అడుగుతున్నది ప్రజా ప్రతినిథులే. సభలోని సభ్యులే. అడిగే బాధ్యత సభ్యులదైతే జవాబు చెప్పే బాధ్యత ప్రభుత్వానిది కాదా? దాపరికం దేని కోసం? దేని కోసం దాచాలని ప్రయత్నం చేస్తున్నారు? అధ్యక్షా, 24 గంటల వ్యవధిలో ఆగమేఘాల మీద రూ. 1344 కోట్ల నుంచి రూ. 1725 కోట్లకు ఎందుకు పెంచవలసి వచ్చింది? దేని కోసం పెంచవలసి వచ్చింది? దీనికి సమాధానం చెప్పవలసిన అవసరం వుంది, దీనికి ప్రజలకు సమాధానం ఇవ్వాలి. ప్రజలకు సమాధానం ఇవ్వడం వల్ల ప్రభుత్వానికి వచ్చే నష్టమేమిటి? ఫైల్లు సభ ముందు పెడితే ప్రభుత్వానికి ఏమైనా పరువు నష్టమా? లేకపోతే ఎల్లంపల్లి ప్రాజక్టు మీద తప్పు జరిగిందని, అందులో చూపెట్టకూడని సమాచారం ఏమైనా వుందా? ఈ ప్రాజెక్టు విషయంలో ఫైల్లు చూపడానికి ప్రభుత్వం ఎంత కాలం బెట్టు చేస్తే అంత ఎక్కువ నష్టపోయేది ప్రజలే అనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించవలసిన అవసరం వుంది. ప్రభుత్వం కూడా ప్రజలయొక్క అనుమానాలను, అపోహలను తొలగించే పరిస్థితి ఏర్పడుతుంది, అందువల్ల తక్షణమే మీరు ఫైళ్లు పెట్టి ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని మీద్వారా బహుజన సమాజ్‌వాది పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాను. ప్రాజెక్టు నిర్మాణానికి తగిన కేటాయింపుల విషయంలో ఏరకమైన అవినీతి జరగలేదని ప్రభుత్వానికి గట్టి విశ్వాసం, నమ్మకం ఉన్నపుడు సభ ముందు ఫైల్లు ఉంచడానికి ప్రభుత్వం ఎందుకు సంకోచిస్తోంది? సభ ముందు ఫైల్లు ఉంచాలా వద్దా అనే సందేహం ఎందుకు? ఇందులో ఏవిధంగానైనా ప్రభుత్వం బయటపడవలసిన అవసరం లేనే లేదా? సాగునీటి ప్రాజక్టులకు సంబంధించి నప్రిన్సిపల్ సెక్రటరీ కితాబులు మీకు వున్నాయి . ప్రజాప్రతినిధులు చిత్తుకాగితాలు చూపి అనవసరంగా చిందులు వేస్తున్నారని, పనిపాటా లేకుండా గొడవలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఒకవైపు ప్రభుత్వం, మరొకవైపు అధికార యంత్రాంగం ఎదురుదాడులకు సిద్ధమయ్యారు గాని ఫైల్స్ పెట్టడానికి ఎందుకు భయపడుతున్నదని ప్రభుత్వాన్ని మీద్వారా ప్రశ్నిస్తున్నాను. ప్రభుత్వం తప్పులు చేసినా గాని వాస్తవంగా ఏవిధంగా నష్టం జరిగిందనేది పరిశీలిస్తామని చెప్పినా ఆ ఫైల్స్ పెట్టకపోవడం ఎంతవరకు న్యాయం? గతంలో వున్న ప్రభుత్వం తప్పు చేసింది కాబట్టి మేము కూడా తప్పు చేస్తామంటే, ఆ తప్పును చేయడకోసం ఈ పార్టీకి ప్రజలు అధికారం ఇవ్వలేదు. వారు తప్పులు చేశారు కాబట్టే ఇంకా వాళ్లు అధికారంలో వుంటే ఇంకా తప్పులు చేస్తూ పోతారనే ఉద్దేశ్యంతో వారిని అధికారంలోకి రాకుండా ఈ పార్టీకి అధికారం ఇవ్వడం జరిగింది. వారు తప్పులు చేశారు కాబట్టి మేమెందుకు చేయకూడదనే పద్ధతిలో ప్రభుత్వం మాట్లాడడం సరైన పద్ధతి కాదని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ప్రభుత్వం మరొక వాదన చేస్తున్నది. గత ప్రభుత్వం హయాంలో వారు అధికారంలో వున్నపుడు ఫైల్స్ సభముందు పెట్టాలని మేము అడిగినా వారెన్నడూ కూడా ఫైల్స్‌ను సభ ముందు పెట్టలేదు కాబట్టి మేము కూడా పెట్టడం లేదని ప్రభుత్వం వాదిస్తున్నది. అంటే ఆ ప్రభుత్వం తప్పు చేస్తే ఈ ప్రభుత్వం కూడా తప్పు చేయాలా? చెప్పవలసిన అవసరం వుంది.

మ.12.00

ఈవిధంగా వితండ వాదానికి పోవడం మంచిది కాదు. సాగునీటి పారుదల ప్రిన్సిపల్ సెక్రటరీగారు ఏమి చెబుతున్నారంటే, ప్రతిపక్షాల చేతిలో వున్నవి చిత్తు కాగితాలని చెబుతున్నారు. వారు ఇక్కడ ఆఫీసర్స్ బాక్స్‌లోనే ఉన్నారు. ప్రతిపక్షాల చేతిలో వున్నవి చిత్తు కాగితాలని ఇంత ఖచ్చితంగా చెబుతున్నారు కదా, మరి ప్రభుత్వం దగ్గర వున్న మంచి కాగితాలను సభ ముందు ఉంచినట్లయితే, సభ్యులకు తెలియజేసినట్లయితే ఇన్ని రోజులుగా సభా సమయం వృధా అయ్యేదా? ఎందుకు సభా సమయం వృధా చేస్తున్నారు? చాలా డిమాండ్స్ వున్నాయి, ఎస్‌టి, ఎస్‌సి, బిసి, మైనారిటీలకు సంబంధించిన వెల్ఫేర్ డిమాండ్స్ ఇంతవరకు చర్చకే రాలేదు. మరి ఈవిధంగా సభా సమయం వృధా చేసుకుంటూ పోవడంలో ఔచిత్యమేమిటి? అసలు బడ్జెటు డిమాండ్స్ చర్చకే రాకుండా గెలిటన్ చేయాలనే ఉద్దేశ్యంతో సభా సమయం వృధా చేస్తున్నారా? ఇది ఆలోచించవలసిన అవసరం వుంది. సభ ముందు ఫైల్స్ పెట్టి ఉన్నట్లయితే ఇప్పటికే ప్రభుత్వ చిత్తశుద్ధి రుజువై ఉండేది. సభా సమయం వృధా గాకుండా సద్వినియోగం అయివుండేది. కాబట్టి ప్రధాన ప్రతిపక్షం చేతిలో వున్న చిత్తు కాగితాలను చిత్తు చేయడానికి ప్రభుత్వం వద్ద వున్న మంచి కాగితాలను ఇప్పటికైనా సభ ముందు ఉంచాలని తమరిద్వారా కోరుతున్నాను. టెండరు ఖరారు చేసిన కాగితాలను రహస్యంగా దాచిపెట్టి ప్రతిపక్షం చేతిలో వున్నవి చిత్తు కాగితాలని ప్రజలను నమ్మించడం ప్రభుత్వానికి సాధ్యం కాదు. సభలో ఫైల్స్ పెట్టి ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని నిరూపించుకోండి. సభ ముందు ఫైల్స్ పెట్టడం ద్వారా మాత్రమే మీ చిత్తశుద్ధి నిరూపించుకోవడానికి అవకాశం వుంది.

ఎస్‌ఇ విశ్వేశ్వరరావు గారిని పిచ్చివాడిగా చిత్రీకరిస్తున్నారు. మనం సినిమాలలో చూస్తుంటాం . అందులో మనం కొన్ని సన్నివేశాలను గమనిస్తుంటాం . కొంతమంది తమ స్వార్థం కోసం, ఇతరుల ఆస్తులను కాజేయడం కోసమో, మరొక స్వార్థ కోసమో వాళ్లను పిచ్చివాళ్లుగా చిత్రీకరించి, పిచ్చివాళ్లుగా ప్రచారం చేసి మెంటల్ హాస్పిటల్‌లో అడ్మిట్ చేస్తుంటారు . అదే విధంగా ఇక్కడ ఎస్‌ఇ విశ్వేశ్వరరావు గారి విషయంలో కూడా అనుమానం కలుగుతోంది. విశ్వేశ్వరరావు గారిని పిచ్చివాడిగా ప్రచారం చేసి అతన్ని మెంటల్ హాస్పిటల్‌లో అడ్మిట్ చేస్తారేమోననే భయం, అనుమానం కలుగుతున్నాయి. విశ్వేశ్వరరావుగారు పిచ్చివాడైతే, అతను నిజాన్ని నిర్భయంగా మాట్లాడుతున్న పిచ్చివాడా? లేక నిజాన్ని దాయడానికి ప్రభుత్వమే పథకం ప్రకారం ఎస్‌ఇ ని పిచ్చివాడని ముద్ర వేస్తోందా? అతను పిచ్చివాడని ప్రభుత్వ అధికారులేమైనా ధృవీకరించారా? లేకపోతే మీకు ఎదురు తిరుగుతున్నాడనే కోపంతో అతన్ని పిచ్చివాడిగా ప్రచారం చేస్తున్నారా? పిచ్చివాడైతే అతన్ని ఎందుకు ఉద్యోగంలో కొనసాగిస్తున్నారు? విశ్వేశ్వరరావుగారు ఒక మాట చెప్పారు, నాకు నేనుగా తప్పు చేయలేదు, తప్పు చేసి వుంటే నా మీద ఇప్పటి వరకు ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని పత్రికా ముఖంగా, బాహాటంగా, బహిరంగంగా ఆయన చెప్పడం జరిగింది. ఈనాటి వరకు ఆయన ఉద్యోగంలోనే కొనసాగుతున్నారు. అతను నిజంగా పిచ్చివాడైతే, మరి పిచ్చివాణ్ణి ఉద్యోగంలో కొనసాగించవచ్చా? ఆయన మీద ఎందుకు యాక్షన్ తీసుకోలేదు? నామీద ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆయన ఛాలెంజ్ చేస్తున్నపుడు ఇది ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధికి సవాలు లాంటిది. ఇది చట్టసభకు సవాలు, సభలో వున్న సభ్యులందరికి సవాలు . మంట కలిసిపోతున్న ప్రజాస్వామిక విలువలకు సవాలు, నైతిక విలువలకు సవాలు . అందుకే సభాపతి ముందు ఫైల్స్ పెట్టి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకో

వాలి, ప్రజాస్వామ్య విలువలు కాపాడాలని మా బహుజన సమాజ్‌వాది పార్టీ తరపున మీద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీమతి డి.కె. అరుణ (గద్వాల) : అధ్యక్షా, తెలుగుదేశం పార్టీకి ముఖ్యమంత్రిగారు జలయజ్ఞం పేర చేపట్టిన సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం మింగుడు పడడం లేదు. వాళ్లు అధికారంలో ఉన్నంత కాలం .........

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, వాళ్లు అధికారంలో ఉన్నంత కాలం సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి వ్యవసాయమే దండగ అన్న మహానుభావులు సార్ వాళ్లు, అందుకే ఈనాడు ప్రతిపక్షంలో కూర్చున్నారు. రైతు సంక్షోభానికి కారణమై, రైతుల ఆత్మహత్యలకు దోహదపడిన వాళ్లు సార్. వ్యవసాయ రంగాన్ని, దాని ప్రాముఖ్యతను పూర్తిగా విస్మరించడం వల్ల ఎన్నికల్లో ఓటమి పాలై ఆ ప్రక్క నుంచి ఈ ప్రక్కకు వచ్చి కూర్చున్నారు. వారు ఆ విషయాన్ని విశ్లేషించుకోవడం కూడా జరిగింది.

(అంతరాయం )

మ.12.10

అధ్యక్షా, వారు నిశబ్దంగా వుంటేనే నేను మాట్లాడుతాను. వాళ్లు మాట్లాడినపుడు నేను డిస్టర్బ్ చేయలేదు. వినే ఓపిక వుండాలి వారికి . వాళ్లను మెచ్చుకుంటే వింటారా?

(శ్రీ నాదెండ్ల మనోహర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు. )

గతంలో వ్యవసాయ రంగాన్ని,దాని ప్రాముఖ్యతను పూర్తిగా విస్మరించిన వాళ్లు సార్ వాళ్లు . ఈరోజు ఏమి చేయాలో వారికి పాలుపోవడం లేదు. ఈ ప్రాజెక్టుల నిర్మాణం పూర్తయితే, రాజకీయంగా తమ ఉనికికే ప్రమాదం వస్తుందని లబోదిబోమని మొత్తుకుంటున్నారు. వారికి ప్రాజెక్టులు అవసరం లేదు. అధ్యక్షా, పచ్చకామెర్ల రోగికి లోకమంతా పచ్చగా కనబడుతుందట . వారికి పచ్చ కామెర్లు వచ్చాయి. వాళ్లు అవినీతిపరులు, వాళ్లకు లోకమంతా పచ్చగా కనబడుతోంది.

(అంతరాయం)

వారికి ఒక అలవాటుంది. వాళ్లు conspiracy చాలా చక్కగా చేస్తారు. ఫస్ట్ పేపర్లలో న్యూస్ ఐటెమ్స్ వ్రాయిస్తారు .

(అంతరాయం)

అధ్యక్షా, వారికి ఢంకా కొట్టే పేపర్లు కొన్ని ఉన్నాయి. ఆ పేపర్లలో ఫస్ట్ న్యూస్ ఐటెమ్స్ వ్రాయించి తర్వాత నెక్స్ట్ డే దాని మీద ప్రెస్ కాన్ఫరెన్స్ పెడతారు, దాని తర్వాత అసెంబ్లీలో చర్చ అంటారు. వాళ్లకు ఈరోజు కావలసిందేమంటే .......

(ఈ సందర్భంలో శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి మైకు లేకుండా తెలుగుదేశం పార్టీ సభ్యులనుద్దేశించి ఏదో అంటున్నారు.)

ఛైర్మన్ : రంగారెడ్డిగారు దయచేసి కూర్చోండి. Lady Member is speaking, let her continue. I am advising you, please sit down. This is not correct.

(INTERRUPTIONS)

* An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట)(మైకు లేకుండా గట్టిగా మాట్లాడుతూ) ః మీకు సిగ్గు లేదు. మీరే దొంగలు . ఫోనులో గంటలు గంటలు మాట్లాడి పేపర్లలో వ్రాయిస్తే అయిపోతుందా?

శ్రీమతి డి.కె. అరుణ ః సార్, వాళ్లకు నిజాలు అవసరం లేదు.

శ్రీ పి. శశిధర్ రెడ్డి (మైకు లేదు) ః సార్, ఒక ఆడ బిడ్డ శాసనసభలో మాట్లాడుతున్నపుడు ఈవిధంగా అడ్డుకోవడం మంచిది కాదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) ః అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ . గౌరవ సభ్యురాలు మాట్లాడుతున్నపుడు చర్చ ప్రశాంతంగా సాగుతున్న సందర్భంలో, కొంత ఆందోళన వెలిబుచ్చినప్పటికీ మళ్లీ సద్దుమణిగి , చర్చ సంతృప్తికరంగా, ప్రశాంతంగా కొనసాగుతున్న సందర్భంలో అమాంతంగా చర్చ విషయం మీద గాకుండా ఒక పార్టీ పేరు పెట్టి, పార్టీతో సహా నాయకుల పేరు పెట్టి మాట్లాడడమే గాకుండా, ఈ శాసనసభలో చర్చించకూడని, మాట్లాడకూడని అన్‌పార్లమెంటరీ భాషను మాట్లాడుతూ అవన్నీ జరగడం వల్ల సభ గందరగోళంలో పడిపోవడం దానికి సమాధానం చెప్పడం లేకపోతే ప్రతిగా మాట్లాడడం ఏమాత్రం కూడా సభా సంప్రదాయానికి న్యాయం కానే కాదు. దయచేసి అటువంటి భాషను ప్రొసీడింగ్స్ నుంచి ఉపసంహరింపజేయాలని తమరిని కోరుతున్నాను. మళ్లీ రిపీట్ చేయడం నాకు ఇష్టం లేదు గాని , సిగ్గు లేదని, దొంగలని పదేపదే మాట్లాడడం ఏమాత్రం న్యాయం కాదు. ఆ మాటలను ఎక్స్‌పంజ్ చేసి సభ సవ్యంగా నడిచేలా చూడాలని తమరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

CHAIRMAN : Nothing has gone on record.

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, ఒక మహిళా సభ్యురాలు మాట్లాడుతున్నపుడు ఆవిధంగా అడ్డుకోవడం భావ్యం కాదు. మనం మహిళలకు ఇవ్వవలసిన గౌరవం గురించి రెండు రోజుల క్రింద డిస్కస్ చేసుకున్నాం . ఒకవేళ ఆమెగారు మాట్లాడుతూ ఏదైనా అన్‌పార్లమెంటరీ పదం ప్రయోగించివుంటే, తమరు ఛైర్‌లో వున్నారు, అటువంటి పదాన్ని తొలగించడం గాని, దాన్ని సవ రణ చేసుకోమని చెప్పే అధికారం మీకుంది. లేదూ, అవతలివైపు నుంచి ఎవరైనా లేచి , మీ అనుమతితో ఇదిగో ఈ పద ప్రయోగం బాగాలేదు, ఇది అభ్యంతరకరం, ఇది అన్‌పార్లమెంటరీ అని తమరి నోటీసుకు తీసుకరావచ్చు, మీరు తీర్పునివ్వవచ్చు . కాని మహిళ అనే గౌరవం లేకుండా ఒక్క ఉదుటున అనేక మంది లేచి ఆమెగారిని ఉద్దేశించి మాట్లాడడం, తిరిగి మళ్లీ ఇటువైపు నుంచి మాట్లాడడం బాగాలేదు. రానురాను ఎక్కడికి పోతున్నామంటే, ఒకరిని ఒక మాటంటే మరొకరు రెండు మాటలనడం, రెండంటే మూడు అనే విధంగా పోతోందే తప్ప సవ్యంగా ఉండడం లేదు. దయచేసి ఇప్పటికైనా మహిళా శాసనసభ్యుల పట్ల వుండవలసిన గౌరవాన్ని మనం కాపాడుదాం . ఆమెగారు మాట్లాడుతున్న సందర్భంలో ఏదైనా అనుచితమైన వ్యాఖ్యలు గాని లేదా నిబంధనలకు విరుద్ధంగా మాట్లాడడం ఏమైనా వుంటే కూడా తమరు ఛైర్‌లో వున్నారు, వాటిని రికార్డుల నుంచి తొలగించే అధికారం మీకుంది. ఒకవేళ మీరు ఏమరుపాటున వుంటే, మీ నోటీసుకు తీసుకరావడానికి వారికి సంపూర్ణమైన స్వేచ్ఛ వుంది. ఇదంతా తమరి అనుమతి తీసుకునే చేయాలే తప్ప నేరుగా ఆమెగారిని ఉద్దేశించిగాని, మరొక సభ్యుని గురించి గాని మాట్లాడడం సబబు కాదు. ఈవిధంగా మాట్లాడుతూ మరొక సాంప్రదాయం తీసుకరావడం మంచిది కాదు. దయచేసి ఆమెను మాట్లాడ నిద్దాం. అమూల్యమైన సభా సమయం వృధా అవుతోందని మనమంతా ఆవేదన చెందుతున్నాం . ఆవేదన పడుతున్న మాట అర్థ వంతంగా వుండాలంటే ఆమెగారిని మాట్లాడనిద్దాం, ఆమెగారి ప్రసంగం పూర్తయిన తర్వాత మరొకరు మాట్లాడవలసి వుంటుంది, వారి ప్రసంగం కూడా విందాం .

( INTERRUPTIONS)

ఛైర్మన్ ః శాసనసభ అన్నది this is a place for debate. We should respect every Member's opinion and sentiments. Nothing unparliamentary has been said. I request you please cooperate and let the Lady Member continue her speech. We will leave it here. ఆమెగారు మాట్లాడనివ్వండి, తర్వాత మీకు అవకాశం ఇస్తాను. I wanted you please cooperate with the Chair. మీరు మాట్లాడండమ్మా .

శ్రీమతి డి.కె. అరుణ ః అధ్యక్షా, నేను మాట్లాడుతుంటే వాళ్లు మధ్యలో interefere అయ్యారు. నేను చెప్పినట్లు ముందు పేపర్లలో న్యూస్ ఐటెమ్స్ వ్రాయిస్తారు. ఏవిధంగా ఎటాక్ చేయాలో ముందు సిద్ధం చేసుకుంటారు. వాళ్లు ఏమి ఆరోపణలు చేసినా నేను భయపడడానికి సిద్ధంగా లేను. భయపడే సమస్యే లేదు. తప్పులు చేసింది వాళ్లు అధ్యక్షా .

(అంతరాయం)

మహిళలకు గౌరవం ఇవ్వడం తెలియదు వాళ్లకు. లాస్ట్ టైము నేను మాట్లాడుతున్నపుడు కూడా దయాకర్‌రావుగారు మధ్యలో జోక్యం చేసుకుని – ఎవరు వ్రాసిచ్చారని అన్నారు. ఎవరు వ్రాసి ఇస్తారు అధ్యక్షా? ఆయన ఉద్దేశ్యమేమిటి? మహిళా శాసనసభ్యులకు అంత తెలివి లేదా? మగవాళ్లే అంత తెలివిమంతులా? దయాకర్‌రావుగారు ఆవిధంగా అన్నపుడు ఆరోజే దానికి సమాధానం చెప్పాను. మళ్లీ ఈరోజు నా ప్రసంగానికి అడ్డుతగులుతున్నారు.

(అంతరాయం)

డా. జె. గీతారెడ్డి ః సార్, ఒక మహిళా శాసనసభ్యురాలు మాట్లాడుతుంటే మాటిమాటికి అడ్డుతగులుతున్నారు. We definitely on our behalf, we support her and register our protest. This is not the behaviour towards women. అగౌరవపరుస్తున్నారని చెబుతున్నాను.

(అంతరాయం )

CHAIRMAN : Let us continue her first. మీ పార్టీ తరపున రాజేశ్వరరావుగారికి అవకాశం ఇచ్చాను గదా . అరుణగారూ, మీరు మాట్లాడండమ్మా . Let us all support the Lady Member. Let her complete, I will come back to you again. ఆమె ఏమాత్రం కూడా అన్‌పార్లమెంటరీ మాట్లాడలేదు. This is the beginning of her speech. మీరు మాట్లాడండమ్మా .

శ్రీమతి డి.కె. అరుణ ః అధ్యక్షా, నేను ముందే చెప్పాను. పచ్చకామెర్ల రోగికి లోకమంతా పచ్చగా కనబడుతుందని . గతంలో వారు చేసిన అవినీతిని ఈరోజు అందరికీ అంటగట్టాలనే ప్రయత్నం చేస్తున్నారు. ఈరోజు వారికి అవినీతి తప్ప అభివృద్ధి కనబడడం లేదు. అవినీతి, అక్రమాలని ఆరోపిస్తూ లేనిపోని ఆధారాలు స్వయంగా సృష్టించడానికి కూడా వారు వెనకాడడం లేదంటే వారిలో ఎంత అభద్రతాభావం నెలకొనివుందో మనకు అర్ధం అవుతుంది.

(అంతరాయం)

సభలో కూర్చోవాలనుకుంటే ముందు సంస్కారం నేర్పించండి అధ్యక్షా వాళ్లకి. చంద్రబాబుగారు మహిళల గురించి చాలా గొప్పగా మాట్లాడుతారు. కాని వాళ్ల సభ్యులు మహిళల పట్ల సంస్కారం లేకుండా మాట్లాడారు. ఏమాత్రం కూడా గౌరవం లేకుండా మాట్లాడారు. అధ్యక్షా, మొన్న జనార్థన్ రెడ్డిగారు మాట్లాడుతూ ........... నేను జనార్థన్‌రెడ్డిగారు అని అనదలుచుకోలేదు గతంలో, జనార్థన్‌రెడ్డి అందామనుకున్నాను , కాని మనకు సంస్కారం అడ్డువస్తోంది. జనార్థన్‌రెడ్డిగారు అని అన్నాను, ఇప్పుడు కూడా అదే విధంగా అన్నాను. అయితే వారు గతంలో మాట్లాడుతూ, ఆమె, ఆయన,ఈమె అని మాట్లాడారు. అది పద్ధతి కాదు.

మ. 12.20

సభలో మహిళా శాసనసభ్యులను గౌరవించడం నేర్చుకోమని చెప్పండి వారికి (డా.ఎన్. జనార్ధన రెడ్డి) .

CHAIRMAN: Aruna garu please come back to the subject. Time is very short.

శ్రీమతి డి.కె. అరుణ: అధ్యక్షా, వచ్చే ఖరీఫ్‌కల్లా 7.5 లక్షల ఎకరాలకు నీళ్లు అందిస్తామని మొన్న ముఖ్యమంత్రి గారు ఈ సభలో చెప్పడం జరిగింది. అప్పటికప్పుడు నిజామాబాద్‌కి వెళ్లి రెవ్యూ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి గారు ఒక పక్క ప్రాజెక్టులను పూర్తి చేయాలనే చిత్తశుద్ధితో శాసనసభ్యులను, అధికారులను, కాంట్రాక్టర్లను పెట్టి రెవ్యూ చేయిస్తుంటే, వీళ్లేమో ఈ విధంగా రాద్ధాంతం చేస్తున్నారు. చిత్తశుద్ధి వారికి ఉందా వీరికి ఉందా అని అడుగుతున్నాను. ఎందుకు ఇంత రాద్ధాంతం చేస్తున్నారో అర్థం కావడం లేదు. వీళ్లు ఒకొక్క సెషన్‌లో ఒకొక్క ప్రాజెక్టును పట్టుకొస్తున్నారు. ఒకొక్క ప్రాజెక్టు పట్టుకొచ్చి దాని మీద రాద్ధాంతం చేస్తున్నారు. దాని మీదే డిస్కషన్ అయితే ఇంక వేరే ఇష్యూస్ మీదా ఎట్లా అధ్యక్షా? ఒకటే ఇష్యూ మీద నెలలు, నెలలు చర్చలు జరగాలా? ఈ బడ్జెట్ సెషన్‌లో, శ్రీపాదసాగర్ ప్రాజెక్టు విషయంలో ఒక లక్షా 36 ఎకరాల నుండి రెండు లక్షల ఎకరాలకు ఆయకట్టు పెంచడం జరిగింది, ఎస్టిమేట్స్ పెంచడం జరిగింది, ఎస్.ఇ గారు కంప్యూటర్‌లో లోడ్ చేసేటప్పుడు పొరపాటు జరిగిందని ఎస్టిమేట్స్‌లో తేడా ఎందుకు వచ్చిందని రాద్ధాంతం చేస్తున్నారు. అధికారులు ఎంక్వయిరీ చేసుకుంటారు, ప్రభుత్వం ఉంది కదా ! దానికి ఇంత పెద్ద రాద్ధాంతమా? వీళ్లు అడిగిన దానికల్లా ఫైల్ పెడితే ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్లు లేకపోతే లేనట్లు. వీళ్లు అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షం అడిగినట్లు చేశారా? వాళ్లు చెప్పిందే జరగాలి, వాళ్లు చెప్పిందే వినాలి అనడం కరెక్ట్ కాదు అధ్యక్షా. గతంలో తెలంగాణా అభివృద్ధి పట్ల పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్లనే ప్రాంతీయ అసమానతలు పెరిగాయి. తెలంగాణా ఉద్యమం వచ్చింది. ముఖ్యమంత్రి గారు ఒక వైపు తెలంగాణాకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తామన్నారు. సాగునీటి ప్రాజెక్టులను తొందరగా పూర్తి చెయాలనే చిత్తశుద్ధితో ముందుకు వెళ్తున్నారు. ఈ పార్టీ వాళ్లు మరొక పక్క ప్రాణహిత నుండి పాదయాత్ర మొదలుపెట్టారు. పాదయాత్ర నిర్వహిస్తుంటే ప్రజల సంతోషం దేవుడికి తెలుసు కాని వాళ్ల స్వంత పార్టీ నుండే స్పందన లభించలేదని పత్రికలలో వచ్చింది. ఈరోజు ఏమి చెయ్యాలో పాలుపోక, ఏమిచెయ్యాలో అర్థం కాక శ్రీపాదసాగర్ ప్రాజెక్టును చర్చకు తెచ్చారు. ఇందులో నాలుగు వందల కోట్ల రూపాయలు గోల్‌మాల్ అయ్యాయి, పెరిగిపోయాయి అంటున్నారు. నాలుగు వందల కోట్ల రూపాయల అంచనాలు పెంచారని ఆరోపణ చేశారు. శ్రీపాదసాగర్ ప్రాజెక్టు పనులకు రాద్ధాంతం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇది వాళ్లకు కొత్తకాదు అధ్యక్షా. అధికారం కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్నారు వాళ్లు. ప్రభుత్వం మీద బురద జల్లడమే వాళ్ల ఆనవాయితీ. దేశంలోనే కాదు బహుశ : ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ప్రాజెక్టులపైన చర్చ పెట్టారు. శ్రీపాదసాగర్ ప్రాజెక్టు మీద పోయిన సంవత్సరం నవంబర్, 13వ తేదీన చర్చ జరిగింది. రామగుండంలో ఈ చర్చ జరిగింది. టి.టి.పి తరపున మారుతి గారు అక్కడ పాల్గొన్నారు. ఆరోజు ఎందుకు మాట్లాడలేదు, ఇన్ని రోజులు ఎందుకు ఊరుకున్నారని వారిని అడుగుతున్నాను. ఈరోజు అసెంబ్లీలో వాళ్ల ఉనికిని చాటుకోవడం కోసమే ఈ తప్పుడు రికార్డులని, సభను స్టాల్ చేయడం, ఒక ఇష్యూని తీసుకొచ్చి కొన్ని రోజులు సభ నడవకుండా అడ్డుకోవడం వారికి న్యాయమా అని అడుగుతున్నాను. ఇది ఏమి పద్ధతి? గతంలో వాళ్లు అధికారంలో ఉన్నారు. వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఈవిధంగా ఎప్పుడైనా జరిగిందా? ఎంతో మంది కొత్త శాసనసభ్యులు ఇక్కడ ఉన్నారు. వాళ్లను చూసి ఈ విధంగా నేర్చుకోవాలా లేక సమస్యల పైన చర్చించాలా? ఏ ప్రాజెక్టు విషయంలోనైనా ఫస్ట్ లైన్ ఎస్టిమేట్ చేస్తారు. లక్షా ముప్పై ఆరు వేల ఎకరాలకని చెప్పారు. 13 వేల 66 కోట్లకు అంచనాలను రూపొందించారు, తరువాత రెండు లక్షలకు పెంచారు, దాని అమౌంట్ కూడా పెరిగిందని అంటున్నారు.

అధ్యక్షా, మా మహబూబ్‌నగర్ జిల్లాను మన మాజీ ముఖ్యమంత్రి గారు దత్తత తీసుకున్నారు. నాలుగు ప్రాజెక్టులలో అన్ని అనుమతులున్న బీమాను కూడా వారు ప్రారంభించలేదు. మహబూబ్‌నగర్ జిల్లా కరువు జిల్లా. వలసల జిల్లా. ఈరోజు ఈ

ప్రాజెక్టును చేపట్టడం వల్ల జిల్లాకు రూపురేఖలు మారుతాయని, ఆ కరువు నుండి బయటకు వచ్చే పరిస్థితి ఉందని మనవి చేస్తున్నాను. ఈరోజు కేవలం రెండు లక్షల ఎకరాల ఆయకట్టు భూమి మా జిల్లాలో ఉంది. ఈ నాలుగు ప్రాజెక్టుల ద్వారా ఎనిమిది లక్షల ఎకరాలకు అధనంగా నీళ్లు ఇవ్వబోతున్నారు. నెట్టెంపాడు విషయంలో ఇరవై ఏడు వేల ఎకరాలకని శంఖుస్థాపన చేశారు. తరువాత రెండు లక్షల ఎకరాలకు పెంచడం జరిగింది. దీంట్లో అవినీతి ఉందంటే న్యాయంగా ఉందా అధ్యక్షా? స్థానిక ఎం.ఎల్.ఏలు సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేయడానికి కృషి చేస్తున్నారు. అక్కడ ఉన్నటువంటి ఎం.ఎల్.ఏలు, ప్రజల యొక్క కోరిక మేరకు ఆయకట్టు పెంచమని అడుగుతున్నారు. వాళ్ల భూములను సశ్యశ్యామలం చేసుకోవాలనే కోరికతో ఉన్నారు. కల్వకుర్తి విషయంలో కూడా అయిదు లక్షల ఆయకట్టు కావాలని అడుగుతున్నారు. గతంలో రెండు లక్షలు ఉండేది, ఇప్పుడు అయిదు లక్షల ఎకరాలకు కావాలని అంటున్నారు. ఇవన్నీ అలోచించాలి. ఏదో ప్రభుత్వం మీద బురదజల్లుతూ ముందుకు పోవడం కరెక్ట్ కాదు. ఈరోజు ప్రాజెక్టులనేవి చాలా అవసరం. అక్కడ తప్పులు ఏవైనా జరిగి ఉంటే ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది, ఎంక్వయిరీ చేయిస్తుంది, ప్రభుత్వానికి ఆ బాధ్యత ఉంది. ఫైల్స్ పెట్టమనడం తప్పు. ప్రాజెక్టులు ఎక్కడా ఆగకుండా పనులు పూర్తి జరగాలి, దానికి అందరూ కలిసి రావాలి. వేరే రాష్ట్రాలలో ప్రాజెక్టుల విషయంలో అందరూ ఏకమవుతున్నారు. ఇక్కడ ఒకొక్కరిది ఒకొక్క మాట. నీళ్ల గురించి ఎవరూ మాట్లాడడంలేదు. నీళ్లు ఎట్లా తెచ్చుకుందాము, ఏ విధంగా కృషి చేద్దామనే ఆలోచన ఎవరికీ లేదు. ప్రాజెక్టులు కడుతున్నారు, అవినీతి అంటున్నారు తప్ప ఏ విధంగా నీళ్లను తీసుకొద్దామనే ఆలోచన లేదు. కాబట్టి అందరూ కలిసి ఆలోచించాలి. తెలంగాణాలో తెలంగాణా ప్రాజెక్టులను వారి సమయంలో నిర్లక్ష్యం చేశారు. తెలంగాణాలో చాలా ప్రాజెక్టులు చేపడుతున్నారు. ప్రభుత్వం చేపడుతున్న ఈ ప్రాజెక్టుల వల్ల ఈ ప్రాజెక్టులను అడ్డుకోవద్దని, ప్రజల నోట్లో మట్టికొట్టొదని, జల యజ్ఞానికి సహకరించాలని, ప్రాజెక్టులను అనుకున్న సమయానికి పూర్తి చేయడానికి అందరూ కలిసి రావాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారికి నేను చేతులు జోడించి ఒకటే అడుగుతున్నాను. వీళ్లు (తెలుగుదేశం) ప్రతిసారి ఇలాంటి ఆరోపణలే చేస్తారు. ప్రాజెక్టులని అడ్డుకోవాలనే వీళ్ల దృక్పధాన్ని ఎండగట్టి అనుకున్న సమయంలోపల ప్రాజెక్టులని పూర్తి చెయ్యాలని, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ) : అధ్యక్షా, ఇంతకు ముందే స్పీకర్ గారికి ఒకటి విన్నవించాను. మెయిన్ అపోజిషన్‌గా ఈరోజు మా వాయిస్ వెళ్లాలి. మేము చెప్పాలి అనుకుంటున్నాము అంటే, స్పీకర్ గారు మీకే అవకాశం ఇస్తామని చెప్పారు. తమరు (శ్రీ ఎన్. మనోహర్) ఛైర్ లోకి వచ్చారు, ఇద్దరి మెంబర్స్‌కి అవకాశం ఇచ్చారు. దానిని మేము అబ్జెక్ట్ చెయ్యలేదు. పన్నెండు గంటలకు స్టార్ట్ అయితే ఇప్పుడు పన్నెండున్నర అయ్యింది. ఒక్క మెంబర్ ఉన్న పార్టీకి ముప్పై నిమిషాలు ఇస్తే, మేము నలభై అయిదు మందిమి ఉన్నాము. మేము ఎప్పుడు మాట్లాడాలి? దయచేసి అర్థం చేసుకొని మాకు అవకాశం ఇవ్వండి. స్పీకర్ గారు ఫెయిర్‌గా ఉన్నారని అనుకోవాలి. దయచేసి మాకు అవకాశం ఇప్పించండి.

మ 12.30

(అంతరాయం)

SRI T. DEVENDER GOUD: I have a lot of respect on the Chair. I would like to submit one issue. సర్ మేము టీ బ్రేక్‌లో స్పీకర్ గారి దగ్గరకు వెళ్లాము. టీ బ్రేక్‌లో స్పీకర్ గారిని మేము రిక్వెస్ట్ చేస్తే వారు అన్నారు. ఇమీడియట్‌గా మా లీడర్ మాట్లాడతారు అంటే ఇమీడియట్‌గా మీరు మాట్లాడండి. నేను అవకాశం ఇస్తాను అన్నారు.

(INTERRUPTIONS)

Kinldy understand one thing. ఒక సబ్జెక్ట్ పైన 10, 12 రోజుల నుంచి డిబేట్ జరుగుతోంది. మేము కొన్ని డిమాండ్స్ పెట్టాము. మా పార్టీ తరఫున నేను ఒక్కడినే మాట్లాడాను. మిగతా వారు చాలా మంది మాట్లాడారు. మేము ఇప్పటికి

కూడా ఒక్కటే రిక్వెస్ట్ చేస్తున్నాము. మీరు ఏదో ఒక రకంగా time gain చేసుకోవాలని చూస్తున్నారు. ఇప్పటికే ఆఫీసర్సు ఫీల్డ్ లోకి పోయి ఉన్న కాగితాలు చింపి కొత్తగా కాగితాలు తయారు చేస్తున్నారు. ఉన్నటువంటి రికార్డులు తారుమారు చేస్తున్నారు.

(అంతరాయం)

ఇవ్వాళ మీరు దీనికి జవాబు చెప్పించండి. ఈ హౌస్ లోపల ఎన్నో సందర్భాలలో చూశాము. ఈ డిబేట్ ఈరోజు సాయంకాలం వరకు కూర్చుని కంప్లీట్ చేసి జవాబు ఇప్పించండి. ఆ విధంగా కూర్చున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అదే రకంగా ఈ రోజు మా లీడర్ మాట్లాడతారు. మీరు కూడా జవాబు చెప్పండి. ఆ తరువాత రికార్డులు పెట్టమని మేము రిక్వెస్ట్ చేస్తున్నాము. మీరు ఏదో ఒక రకంగా time gain చేసుకుంటూ పోస్ట్‌పోన్ చేస్తున్నారు. (ఈ సందర్భంలో మైక్ కట్ చేయబడినది)

(అంతరాయం)

మైకు ఎందుకు తీసి వేస్తున్నారు?

శ్రీ పి. కేశవ్:- వారు మాట్లాడినప్పుడు మైక్ ఇస్తారు. మేము మాట్లాడుతుంటే ఎందుకు మైక్ కట్ చేస్తున్నారు?

(అంతరాయం)

శ్రీ ఇ.దయాకర రావు (వర్ధన్నపేట):- ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతుంటే ఎందుకు ఇవ్వరు?

చైర్మన్:-What is your point? దేవేందర్ గౌడ్ గారూ మాట్లాడండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- I want one clarification from the Chair. మేము మా గౌరవ సభ్యులం వెళ్లి స్పీకర్ గారి మాట తీసుకున్నాము. స్పీకర్ గారు ఇమీడియట్‌గా అవకాశం ఇస్తామని చెప్పారు. అది వాస్తవమా, కాదా? చెప్పండి. మేము ఆ విధంగా మీ అందరికీ కోఆపరేట్ చేసి ఈ డిబేట్ అంతా కూడా 12 రోజుల నుంచీ చర్చ అవుతోంది. దీనిపైన చర్చ జరగాలి, చర్చ జరిగి గవర్నమెంట్ నుంచి సమాధానం వస్తుంది అని మేము ఆశతో ఉంటే ఉన్న సభ్యులందిరినీ ప్రతి ఒక్కరినీ మాట్లాడండి అని 1.30 గంటలు కాగానే క్లోజ్ చేస్తున్నారు. ఏదో ఒక రకంగా టైమ్ గెయిన్ చేసి ఈ లోగా ఆఫీసర్స్ ఫీల్డ్స్‌కు వెళ్లి ఒకవైపు రికార్డులను మార్చేసి రేపు మొత్తం ఏదో ఒకటి పెట్టాలనే ప్రయత్నంలో ఉన్నారు. ప్రభుత్వానికి ఆన్సర్ ఇవ్వమని చెప్పండి. దీనిని సాయంకాలం వరకు కంటిన్యూ చేయండి. మాకు అభ్యంతరం లేదు. మేము కూర్చుంటాము. ఎన్నో సందర్భాలలో అలా చేశాము. మొన్న గవర్నరు గారి ప్రసంగం పైన కూడా కూర్చున్నాము. ఇంకా అనేక సందర్భాలలో కంటిన్యూ చేశారు. Please continue the debate. స్పీకర్ గారిని మేము రిక్వెస్ట్ చేస్తున్నాము. ఏ మాత్రం మా మీద గౌరవం లేకపోతే ఎలా?

CHAIRMAN; Please resume your seats. కృష్ణారావు గారూ మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (వాయల్పాడు):- అధ్యక్షా, ఒక సీనియర్ మెంబర్ దేవేందర్ గౌడ్ గారు. ఫైల్స్ ఎట్లా మారుస్తారండి? వారి ప్రభుత్వంలో అలాగే చేశారా? చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వంలో ఫైల్స్ మారుస్తూ ఉన్నారా? What is this? ఏమైనా మాట్లాడినప్పుడు కొంచెం constraint ఉండాలి. 9 సంవత్సరాలు పరిపాలన చేశారు. Constraint గా పద్ధతి

ప్రకారం మాట్లాడాలి. ఇక్కడ డిస్కషన్ జరగాలి. వారు 45 మంది ఉన్నారు. 40 నిముషాలు మాట్లాడారు. మాలో 190 మంది ఉన్నారు. ఈ సబ్జెక్ట్ పైన మా సభ్యులు కూడా మాట్లాడే వారు ఉన్నారు. డిస్కషన్ అయిన తరువాత we can go ahead.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:- అవకాశం దొరికింది కదా అని, మైకు వచ్చింది కదా అని అదేదో రికార్డులు పూర్తిగా నాశనం చేస్తున్నారని, తారుమారు చేస్తున్నారనీ, అదంతా నష్టం జరుగుతోందని వారు చెప్పే దానిలో అర్థం లేదు. ఈ ప్రభుత్వం గతంలో కానీ, ఇప్పుడు కానీ ఇక ముందు కానీ కాగితాలు మార్చే ప్రసక్తి ఉండదు. ఆందోళన అక్కరలేదు. అది మీరు ఏమైనా చేసి ఉంటే అది మీ విజ్ఞతకే వదిలిపెడుతున్నాను. గతంలో ఈ అసెంబ్లీలో మీరు ఏమి మాట్లాడారో అందరికీ తెలుసు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- Let me clarify. ఒక వైపు డిబేట్ ఇక్కడ జరుగుతోంది. మినిస్టర్ గారిని చెప్పమనండి. ప్రిన్సిపల్ సెక్రటరీ గానీ, ఇ.ఇ ప్రభాకర్ రెడ్డి గానీ, సి. ఇ.. నారాయణ రెడ్డి గానీ వీరంతా ఆదివారం వెళ్లి అక్కడ ఆఫీసులో ఏమి చేస్తున్నారు? అదే విధంగా --

(అంతరాయం)

చైర్మన్:- మీరు టైమ్ ఇలా వేస్ట్ చేస్తున్నారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- అది కాదు సర్. ఇక్కడ లైన్ ఎస్టిమేట్స్ మీద జరుగుతోంది. రెండు లక్షల ఎకరాలకు జరిగిన ఎస్టిమేట్స్ పైన డిబేట్ జరుగుతోంది. కాబట్టి --

చైర్మన్:- కూర్చోండి దేవేందర్ గౌడ్ గారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:- ఆది వారం కూడా అధికారులు అక్కడకు పోయి ఏమి చేస్తున్నారు అని ఆందోళన పడుతున్నారు. మేము ఎంతో ఆందోళనతో ప్రజలకు ఇచ్చిన వాగ్దాలను, ప్రాజెక్టులను పూర్తి చేయడానికి 24 గంటలూ కష్టపడుతున్నాము. మీరు గతంలో ఏమి చేశారు? పని చేస్తే పని చేస్తున్నారని ఆరోపణలైతే ఈ కుతంత్రం మంచిది కాదు.

(అంతరాయం)

శ్రీ జె. కృష్ణారావు (కొల్లాపూర్):- అధ్యక్షా, ఈ శ్రీపాదసాగర్ గురించి గత వారం రోజులుగా చర్చిస్తున్నాము. ఈ ప్రాజెక్టు రెండు లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వడానికి. మేజర్ లిఫ్ట్ ఇరిగేషన్. ఇది టోటల్ లిఫ్ట్ 6 స్టేజెస్. 12 TMC of Wate..326 మీటర్ల ఎత్తిపోతల.. అంటే 6 సార్లు లిఫ్ట్ ఉంటున్న ఇరిగేషన్ ప్రాజెక్టు. ఏదైతే ఈ ఆరోపణలు జరుగుతున్నాయో ఇందులో అవినీతి జరిగిందని రు.400 కోట్లు అన్నది ప్రధాన ఆరోపణ. అంచనాలు పెంచారని ఆరోపణ. అసలు మనం ఆలోచన చేసినప్పుడు ప్రధానంగా వీరు తీసుకున్న రీజన్ బెంచ్‌మార్క్.. బెంచ్ మార్క్‌ను ఏ విధంగా మార్చారు? సిస్టమ్‌లో కంప్యూటర్‌లో అప్‌లోడ్ చేయడం, డౌన్ లోడ్ చేయడం. కాస్ట్ బూస్టప్ చేశారని ప్రధానమైన ఒక ఆరోపణ. ఆరోపణ చేసినప్పుడు అంచనాలు పెంచారని. అంచనాలు పెంచారని మీరు దేనితో కంపేర్ చేశారు. ఇక్కడ ప్రధానంగా రు.1770 కోట్లు – నేను డేట్స్ కానీ, ఎస్. ఇ కానీ ఇ.ఇ కానీ వాటి డీటెయిల్స్‌లోకి పోవడం లేదు. Coming to the realities ఇందులో ప్రధానంగా రు.1770 కోట్లలో ప్రభుత్వం అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చింది రు.1688 కోట్లు. ఇందులో 1 లక్షా, 79 వేల మెట్రిక్ టన్స్ స్టీల్. ఈ స్టీల్ కూడా స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా ద్వారా కొనే స్టీల్. 1 లక్షా, 79 వేల స్టీల్ ఏదైతే ఉన్నదో 70 కి. మీటర్లకు with variation 3 meters డయా నుంచి 2, 2 1/2 మీటర్స్ డయా ప్రకారం the given thickness ఉన్నదో 16 MM నుంచి 22 MM దాకా ఉంది. అంటే ఇక్కడ quantity fixed. 1 లక్షా, 79 వేల మెట్రిక్ టన్స్‌కు క్వాంటిటీకి ఏదైతే రేటు ఫిక్స్ చేశారో అది రు.54,800 లు per metric tonne including cost, moulding fabrication అంతా కలిపి.

మ. 12.40

అంటే ఈ కాస్ట్ ఎక్కువ వుందా, తక్కువ వుందా అనేది ఆలోచన చేయవలసిన అవసరం వుంది. గతంలో కూడా దేవాదుల ఇతర ప్రాజెక్టులకు సంబంధించి ఫిక్స్ చేసిన రేటు , అది యిది ఒకటే రేటా? SAIL సరఫరా చేసే స్టీల్ కాస్ట్ ఫిక్స్డ్ అన్నప్పుడు 1 లక్షా 79 వేల మెట్రిక్ టన్స్‌కు , మెట్రిక్ టన్నుకు రు. 54,800 వేల చొప్పున టోటల్ కాస్ట్ రు. 1068 కోట్లు అవుతుంది . మీరు రు. 400 కోట్ల అవినీతి జరిగిందని అంటున్నారు. వారన్నట్లుగా ఆ యొక్క రు. 400 కోట్లు రు. 1068 కోట్ల నుండి తీసివేస్తే యిక మిగిలేది రు. 300 కోట్లు . ఆయొక్క రు. 300 కోట్లతో 368 మీటర్లు, ఐదుసార్లు ఎత్తిపోతల పథకం , మోటర్స్, పంప్‌సెట్స్, పవర్ సిస్టమ్స్, పవర్ ట్రాన్స్‌ఫార్మర్స్ యివన్నీ చేయడానికి ఎంత అవుతుందో కంపేర్ చేయవలసిన అవసరం వుంది. బెంచ్ మార్క్ గురించి వారు మాట్లాడుతున్నారు. వాస్తవంగా అవినీతి జరిగిందా, బెంచ్ మార్క్ తక్కువ వుందా అనేది ఆలోచించవలసిన అవసరం వుంది. ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతూ రు. 900 కోట్లు ఎస్టిమేషన్ వున్నప్పుడు 1.2 టియంసి ఆఫ్ వాటర్ రిజర్వాయర్‌కు రు. 8 కోట్లు అంచనా యిచ్చారని, అదే విధంగా రు. 1330 కోట్లు ఎస్టిమేషన్ వున్నప్పుడు 1.2 టియంసి ఆఫ్ వాటర్ రిజర్వాయర్‌కు రు . 8 కోట్లే అంచనా యిచ్చారని , అదే విధంగా రు. 1770 కోట్లు ఎస్టిమేషన్ యిచ్చినప్పుడు 1.2 టియంసి ఆఫ్ వాటర్ రిజర్వాయరుకు రు. 80 కోట్లు అంచనా యిచ్చారని ఆరోపణలు చేస్తున్నారు. 1.2 టియంసి ఆఫ్ వాటర్‌కు రు. 8 కోట్లు ఖర్చయ్యేది వాస్తవమా? దానికి మీరు కట్టుబడి వుంటారా? ఆ విషయం నిరూపించగలరా? అధ్యక్షా, మా జిల్లాకు సంబంధించి కల్వకుర్తి ప్రాజెక్టు విషయంలో నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో 1 టియంసి ఆఫ్ వాటర్ రిజర్వాయర్ కట్టడానికి రు. 60 కోట్లు ఖర్చవుతుందని గత ప్రభుత్వం అంచనా వేసింది. ఈరోజు పని పూర్తి కావచ్చింది. గత నాలుగు సంవత్సరాల క్రితం అంచనా ప్రకారం వన్ టియంసి ఆఫ్ వాటర్ రిజర్వాయర్ కట్టడానికి రు. 60 కోట్లు ఖర్చయినప్పుడు , మీరు చెప్పేది 1.2 టియంసి ఆఫ్ వాటర్ రిజర్వాయర్ కట్టడానికి ఒకసారి రు. 8 కోట్లు అన్నారని, మరొకసారి రు. 80 కోట్లు అన్నారని అంటున్నారు. దీన్నిబట్టి ఏమి అర్థం అవుతోంది? బెంచ్ మార్క్ తప్పంటారా, లేక అంచనాలు తప్పంటారా? బెంచ్‌మార్క్ అప్‌లోడ్ చేశారు కాబట్టి అవినీతి జరిగిందని అంటున్నారు. Shall we go by actual realities? పేపర్లు మార్చారు కాబట్టి, కంప్యూటర్‌లోఅప్‌లోడ్ చేశారు కాబట్టి అవినీతి జరిగిందని అంటారా? ఈ ప్రకారం చూస్తే ఇంత పెద్ద ప్రాజెక్టులో 1.2 టియంసి ఆఫ్ వాటర్ రిజర్వాయర్ కట్టడానికే రు. 60 కోట్లు అంచనా అయినప్పుడు మీరు చెప్పిన అవినీతి రు. 400 కోట్లతో జరిగినట్లా? 1 లక్షా 79 వేల మెట్రిక్ టన్స్ స్టీల్‌కు రు. 1065 కోట్లు అవుతుంది. అధ్యక్షా, మోటర్స్ విషయానికి వచ్చినప్పుడు 12 టియంసి ఆఫ్ వాటర్‌ను ఆరుసార్లు లిఫ్ట్ చేసి 326 మీటర్లు లిఫ్ట్ చేయడానికి ఎంత ఖర్చు అవుతుంది? ఇందులో అవినీతి అంటున్నారు. గతంలో భీమా ఇతర ప్రాజెక్టులకు సంబంధించి చూసినప్పుడు 11 టియంసి ఆఫ్ వాటర్ కేవలం 56 మీటర్లు ఎత్తిపోయడానికి, వన్ టైమ్ ఆర్ టు టైమ్స్ లిఫ్ట్ చేస్తే , రు. 350 కోట్లు ఖర్చయినప్పుడు , 12 టియంసి ఆఫ్ వాటర్ ఆరుసార్లు లిఫ్ట్ చేసి 326 మీటర్లు లిఫ్ట్ చేయడానికి ఎంత ఖర్చు కావాలి? రు. 1068 కోట్లలో SAIL కు రు. 700 కోట్లు పే చేయవలసియున్నది. గత ప్రభుత్వంలో భీమా ప్రాజెక్టుకు ఖర్చు చేసిన ప్రకారం ఈ ప్రాజెక్టుకు ఖర్చు చేస్తే రు. 700 కోట్లు అవుతుంది. మొత్తం రు. 1080 కోట్లలో స్టీల్‌కురు. 700 కోట్లు అయితే వాస్తవంగా అవినీతి ఎక్కడ జరిగిందో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. ఖర్చులు గతంలో చేసిన ప్రాజెక్టులకు ఎక్కువ వున్నాయో, దీనికి ఎక్కువ వున్నాయో కంపేర్ చేయవలసిన అవసరం వుందా, లేదా? గతం వారం రోజులుగా చర్చ కొనసాగుతోంది. ఆయొక్క డేట్స్, అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్స్ , అప్‌లోడ్, డౌన్‌లోడ్ , బెంచ్ మార్క్స్ మార్చాలి అంటూ రకరకాలుగా వారు మాట్లాడుతున్నారు. వాస్తవంగా ఆలోచించినప్పుడు రియాలిటీ ఎలా వుంది? టెక్నికాలిటీస్‌కు సంబంధించి 16 యంయం నుండి 17 యంయంకు మార్చారని అంటున్నారు. టెక్నికల్ డిటెయిల్స్‌లోకి పోతే 16 యంయం

నుండి 22 యంయం వరకు , వాటర్ క్వాంటిటీ రెడ్యూస్ అవుతూ వుంటే మూడున్నర మీటర్ల డయామీటర్స్ నుండి రెడ్యూస్ అవుతూ వుంటుంది. థిక్‌నెస్ కూడా అదే పద్ధతిలో రెడ్యూస్ అవుతుంది. వాస్తవాలు తెలుసుకోకుండా కుంభకోణం జరిగిందనడం న్యాయం కాదు. థిక్‌నెస్ కూడా అదే పద్ధతిలో రెడ్యూస్ అవుతుంది . ఇది వాస్తవం అధ్యక్షా, కావాలంటే కంపేర్ చేయమనండి. ఈ గవర్నమెంట్ వచ్చిన తరువాత , గత గవర్నమెంట్‌లో రిజర్వాయర్స్ నిర్మాణానికి కానీయండి, మోటర్స్, లిఫ్ట్స్ మొదలైన వాటికి ఎంత ఖర్చయిందనేది, గతంలో కంటే ఎక్కువ వుందా, తక్కువ వుందా అనేది చర్చ పెట్టండి. లేదా ఒక కమిటీ ఫార్మ్ చేయండి. నేను ఛాలెంజ్ చేస్తున్నాను, వారిని ప్రూవ్ చేయమనండి. దీనిలో అవినీతి అనేదే లేదు. మీరు పూర్తి డిటెయిల్స్‌లోకి పోకుండా ఫలానా డేట్ నాడు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ యిచ్చారని, ఫలానా తేదీనాడు బెంచ్ మార్క్ మార్చారని అనడం తప్పు. అందులో రియాలిటీ లేదు. ఇది సాఫ్ట్‌వేర్ కాదు. మెటీరియల్ వుంటుంది, ప్రాజెక్ట్ వుంటుంది, మోటర్స్, స్టీల్, స్టీల్‌పైప్స్ అన్నీ వుంటాయి. ఇవి మనకళ్లకు కనబడుతున్నాయి. కేవలం పేపర్స్ చూసి మాట్లాడుతున్నాము. ఎర్రర్స్ అనేవి క్వయిట్ కామన్. యస్ఇ కావచ్చు, సిఇ కావచ్చు , మరొకరు కావచ్చు , తప్పు మానవ సహజం . బెంచ్‌మార్క్ తక్కువగా వుందా, బూస్ట్ అప్ చేశారా అనేది చూడాలి. బెంచ్ మార్క్‌కు సంబంధించి ఈ ఒక్క ప్రాజెక్ట్ విషయంలోనే కాదు, కల్వకుర్తి ప్రాజెక్టులో కూడా ఒక ప్యాకేజ్‌లో సర్వే చేయకుండా మూడుసార్లు మార్చడం జరిగింది. మొదట రు. 900కోట్లు వున్న దాన్ని తరువాత రు. 1300 కోట్లు చేశారు. తరువాత రు. 1770 కోట్లు అన్నారు. రు. 900 కోట్లు అంచనా ఎప్పుడు అధ్యక్షా? సర్వే చేయకుండా జస్ట్ లైన్ ఎస్టిమేషన్ . వారి ఎజమ్షన్ రు. 1300 కోట్లు ఎప్పుడు చేశారంటే 1 లక్షా 36 వేల ఎకరాలకు సంబంధించి డిటెయిల్డ్ యిన్వెస్టిగేషన్ చేసినప్పుడు క్వాంటిటీస్, క్వాలిటీస్ చెక్ చేసినప్పుడు రు. 1300 కోట్లయింది. ఆయకట్ యింక్రీజ్ చేసినప్పుడు రు. 1700 కోట్లయింది. కేవలం కాగితాలు పట్టుకొని అవినీతి జరిగింది, తప్పు జరిగింది అనడం పొరబాటు. ప్రతిపక్షం వారు పేపర్స్‌కే పరిమితం కాకుండా టోటల్ క్వాంటిటీ చూడండి. కంపేర్ చేయండి. డిటెయిల్స్‌లోకి వెళ్లండి. వాస్తవాలు ఆధారంగా చేసుకొని ఆరోపణలు చేయండి. ప్రతిపక్షం వారు మాట్లాడినా, మేము మాట్లాడినా, అధికార పక్షం మాట్లాడినా, అందరి వుద్దేశం రైతులకు త్వరగా నీరు రావాలనేదే. స్టేట్ ఎక్స్‌ఛెకర్‌కు లాస్ రాకూడదని అందరూ చెబుతున్నారు. ఆ విషయంలో నిజంగా వారిని ఎప్రిషియేట్ చేస్తున్నాను. రైతులకు త్వరగా నీరు రావాలని, ప్రభుత్వానికి ఎక్కువ డబ్బు ఖర్చు కాకూడదని ప్రతిపక్షం వారు తాపత్రయపడుతున్నారు. అందుకు వారిని అభినందిస్తున్నాను. మనం కొంత వెనక్కు వెళ్లి కూడా చూడవలసి వుంది. జూరాల ప్రాజెక్టుకు సంబంధించి .......

చైర్మన్: ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ జె. కృష్ణారావు: నష్టాలు వస్తే నష్టాలు ఏ రూపంలో వుంటాయనేది కంపేర్ చేయవలసిన బాధ్యత ప్రధానంగా ముఖ్యమంత్రులపైన వుంటుంది. గతంలో జూరాల ప్రాజెక్టు విషయంలో ఎంత నష్టం జరిగింది? ఇపిసి విధానం పెట్టడంవల్ల ఈరోజు ఒకటిన్నర సంవత్సరాల కాలంలో ప్రాజెక్టులు ముందుకు పోతున్నాయి. జూరాల ప్రాజెక్టు విషయంలో 1981లో అంజయ్య గారు ముఖ్యమంత్రిగా వుండగా రు. 76 కోట్లు ప్రాజెక్టు అంచనా.

చైర్మన్: త్వరగా ముగించండి.

శ్రీ జె. కృష్ణారావు: అధ్యక్షా, వారం రోజులుగా చర్చ జరుగుతోంది. ఇంకా ఒక రోజైనా ఫరవాలేదు. వాస్తవంగా ఏమి జరుగుతోందనేది, ఏవిధంగా మిస్‌లీడ్ చేస్తున్నారనేది రాష్ట్ర ప్రజానీకానికి తెలియాలి. జూరాల ప్రాజెక్టు విషయంలో 2004 సంవత్సరం వరకు మనం ఖర్చు చేసింది రు. 760 కోట్లు. అంటే పది రెట్లు ఎక్కువ ఖర్చు చేశాము. లక్ష ఎకరాలకు నీరు యివ్వాలనేది లక్ష్యం . పాలమూరు జిల్లాను గురించి అందరూ మాట్లాడతారు. పాలమూరు జిల్లాను ఉద్ధరిస్తామని, వలసలను ఆపుతామని, ఆత్మహత్యలను ఆపుతాము అనే పద్ధతిలో మాట్లాడుతూ, మాటల్లో ప్రేమ ఒలకబోస్తున్నారు.
మ.12.50

మరి ఇదే వాస్తవమయితే, గతంలో ఈ ప్రాజెక్టును 1981 సం.లో ప్రారంభించి, ఇంతవరకు పూర్తి చేయలేదు. అంటే 25 సంవత్సరాలు ఆలస్యమయింది. ఎవరైన బాధ్యత గల వ్యక్తులు ఈ విషయమై ఆలోచించి, ఆనాడే ఇపిసి విధానం ద్వారా జూరాల ప్రాజెక్టును పూర్తి చేసి ఉంటే బాగుండేది. కాని అలా చేయక, 25 సంవత్సరాల పాటు లక్ష ఎకరాల్లో జరిగిన పంట నష్టం విలువ మొత్తం మన స్టేట్ బడ్జెట్‌కు సమానం. ఇది వాస్తవము.

అధ్యక్షా, ఎన్నో రోజుల నుండి శ్రీపాదసాగర్ ప్రాజక్టు విషయమై చర్చ జరుగుతోంది. దీనికి కారణం ఏమిటి? ప్రధానంగా ఇపిసి విధానం ద్వారా టెండర్లు పిలవడమే. ఆ విధంగా టెండర్లు పిలవవలసిన పరిస్థితి ఎందుకు వచ్చింది? గతంలో మీరు ప్రాజెక్టులు కట్టకపోతే కట్టకపోయారు. ప్రపంచ బ్యాంక్ నుండి 50 వేల కోట్ల రూ.లు తీసుకుని వచ్చి ఒక్క ప్రాజక్టు కట్టలేదు. మీరు విజన్ 2020 అని మాట్లాడేవారు. అంటే 20 సంవత్సరాల భవిష్యత్తు గురించి. మరి అది దూరదృష్టో, దివ్యదృష్టో మాకు తెలియదు. కనీసం మీరు ఈ ప్రాజక్టును సర్వే చేసి ఉండి ఉంటే, ఈనాడు ఇపిసి విధానం ద్వారా టెండర్లను పిలవవలసిన పరిస్థితి వచ్చేదా? ఎందుకు సర్వేలు చేయలేదు? ఎందుకంటే మళ్లీ మేమే అధికారంలోకి వస్తాము, వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి కాడు, కాబట్టి మేము 50 వేల కోట్లు కాదు, లక్ష కోట్ల రూ.లు తెచ్చి, ప్రాజక్టులు కట్టకుండా, ఈ రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తామనే ధైర్యంతో సర్వే చేయలేదు.....

(తెదేపా నుండి అంతరాయం)

అధ్యక్షా, కంట్రాక్టులో అయిదో, పదో శాతం లాభం ఉంటే ఉండవచ్చు. కొంత అటు ఇటు ఉండొచ్చు. మరి ఇప్పుడు ఏమి చేద్దాము? అంటే ఈ టెండర్లను క్యాన్సిల్ చేద్దామా? ఈ ప్రాజక్టును ఆపేద్దామా? మొత్తం టెండర్లు క్యాన్సిల్ చేద్దామా? మళ్లీ టెండర్లు పిలిచే కార్యక్రమం చేపట్టుదామా? అలా అయితే ఈ సమావేశాల్లో ఈ ప్రాజక్టు గురించి మీరు మాట్లాడారు. మీరు మాట్లాడిన దాని ప్రకారం టెండర్లు క్యాన్సిల్ చేసామనే అనుకుందాము. మళ్లీ రాబోయే సెషన్‌లో ఇంకొకటి చెపుతారు. దానిని కూడా క్యాన్సిల్ చేయాలా? ఇలా చేసుకుంటూ పోతే, ఈనాడు రాష్ట్ర ప్రభుత్వం 56 వేల కోట్ల రూ.లతో 22 ప్రాజక్టులు పూర్తి చేయబోతుంటే, మీరు చేసిన ఆరోపణల ప్రకారం అన్నీ కూడా క్యాన్సిల్ చేసుకుంటూ పోవాలా? అంటే టెండర్లు క్యాన్సిల్ చేసి, పనులు జరగకుండా చేయాలన్నదే మీ ఆలోచనా? మీ లక్ష్యమా? అదేనా? వాస్తవాల్లోకి వెళ్లండి. వాస్తవాల్ని పరిశీలించండి. అంతే తప్ప ఏదో పేపర్లో వచ్చింది, అన్యాయం జరిగిందని, అవినీతి జరిగిందని తప్పుడు ఆరోపణలు చేయడం సభ్యత కాదు. వాళ్ల పార్టీలో కూడా ఇంజనీర్లు ఉన్నారు. నేను చెప్పింది వాస్తవమా కాదా చెప్పమనండి. ఒక టిఎంసి నీటిని నిల్వ చేసే రిజర్వాయర్ కట్టాలంటే ఎంత ఖర్చు అవుతుంది అధ్యక్షా? ఎస్టిమేషన్‌లో ఎంత ఉంది, బెంచ్ మార్క్ ఎంత ఉంది అనేది ఖచ్చితంగా కనిపిస్తుంది. వారేమో పెంచామంటున్నారు. ఏది కరక్టు? Let us not try to mislead the House. మీరు గాని, ముఖ్యమంత్రి గాని అందరూ కూడా బాధ్యత గల వ్యక్తులు. అందరి ఉద్దేశ్యం గాని, లక్ష్యం గాని ప్రాజక్టులు త్వరితగతిన పూర్తి చేయాలన్నదే.....

ఛైర్మన్ : కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ జె. కృష్ణారావు : అధ్యక్షా, స్పీకర్ టేబుల్ మీద ఫైల్స్ పెట్టమని వారు అడుగుతున్నారు. గతంలో మేము కూడా అయిదు సంవత్సరాలపాటు శాసనసభ్యులుగా ఉన్నాము. గతంలో ఎప్పుడు కూడా స్పీకర్ టేబుల్ ముందు ఫైల్స్ పెట్టలేదు అంటే దాని అర్థం అవినీతి జరగలేదనా? గతంలో Right to Information Act లేదు. గతంలో కూడా అవినీతి గురించి ఇక్కడ మాట్లాడిన సందర్భాలున్నాయి. ఎన్నోసార్లు గతంలో ఉన్న ప్రతిపక్షనాయకులు గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూకుంభకోణాల గురించి, పి.పి.ఏ.ల గురించి ........

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

స్కాలర్‌షిప్పుల కుంభకోణాల గురించి, పోలవరం బియ్యం కుంభకోణం గురించి, మరికల్ బియ్యం గురించి, మరుగుదొడ్ల కంపు గురించి ......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు)

ఛైర్మన్ : కృష్ణారావుగారు కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ జె.కృష్ణారావు : ఒక్క నిమిషం అధ్యక్షా. స్పీకర్‌గారి టేబుల్ ముందు ఫైల్స్ పెట్టాలంటున్నారు. అయితే ప్రతి దానికీ, ఈ శాసనసభకు కాని, ప్రభుత్వానికి కాని ఒక విధి, విధానం ఉంటుంది. మీరు ఫైల్స్ పెట్టాలంటున్నారు. అయితే ఏ సంవత్సరం నుండి పెట్టాలి? ఎవరు అడిగితే పెట్టాలి? అటు ప్రధాన ప్రతిపక్షం వాళ్లు 45,50 మందో ఉన్నారు. మేము కూడా పది మంది independent సభ్యులం ఉన్నాము. సభ దృష్టికి రానివి చాలా ఉన్నాయి. అవి గ్రామ స్థాయి కావచ్చు, నియోజకవర్గ స్థాయి కావచ్చు, జిల్లా స్థాయి కావచ్చు. కాబట్టి మేము కూడా ఫైల్స్ టేబుల్ మీద పెట్టమని అడుగుతాము. కాబట్టి టేబుల్ మీద ఫైల్స్ పెట్టే విషయం గురించి నిర్ణయం తీసుకోవడానికి ఒక చట్టాన్ని తీసుకుని రండి. లేకపోతే, ఒక కమిటీని వేయండి. ఏ పరిమాణంలో, ఏ స్థాయిలో ఉంటే ఫైల్స్ పెట్టాలి, పెట్టవద్దు అన్నీ నిర్ణయించండి. గత తొమ్మిది సంవత్సరాల్లో వారు ఎందుకు ఒక్క ఫైలు కూడా పెట్టలేదని అడుగుతున్నాను. ....

(అంతరాయం )

ఛైర్మన్ : కృష్ణారావుగారు కూర్చోండి.

శ్రీ జె.కృష్ణారావు : అధ్యక్షా, అవినీతి గురించి వాళ్లు మాట్లాడమంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా ఉంది.....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర ఆక్షేపణ)

ఇది వాస్తవం కాదా? గవర్నమెంట్ విషయానికి వస్తే, మీతో సవినయంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా ప్రతిపక్షనాయకులతో, ప్రతిపక్ష మిత్రులతో మనవి చేస్తూ, ముఖ్యమంత్రిగారికి వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. భారతదేశంలో ఎవరూ సాహసించని విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం జలయజ్ఞం పేరుతో నదుల అనుసంధానం చేస్తూ, వచ్చే మూడు సంవత్సరాల్లో నీటిపారుదల ప్రాజక్టులన్నింటిని పూర్తి చేయడానికి కంకణం కట్టుకున్న ఈ ప్రభుత్వానికిగాని, ముఖ్యమంత్రికి గాని మీరు కూడా సహకరించి, ప్రాజక్టులు పూర్తి అయ్యేటట్లు చూడండి......

ఛైర్మన్ : కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ జె.కృష్ణారావు : I am not going into any controversies. నీళ్లు ఎక్కడవి, నిధులెక్కడివి అని వారు మాట్లాడుతున్నారు. ఈ సందర్భంగా గౌ.ముఖ్యమంత్రిగారికి సవినయంగా మనవి చేసుకుంటున్నాను. ఆ లక్ష్యంతో మీరు ముందుకు పోతున్నారు కాబట్టి వాళ్ల మాదిరిగా నిధుల కోసం ప్రపంచ బ్యాంక్ దగ్గరకు వెళ్లి 50 వేల కోట్ల రూ.ల అప్పు తెచ్చి, సంవత్సరానికి 10 వేల కోట్ల చొప్పున వడ్డీ చెల్లించే బదులు, నిరుపయోగంగా పడి ఉన్న ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులెన్నో ఉన్నాయి. వీలైనకాడికి ఆ నిరుపయోగ ఆస్తుల్ని బహిరంగ వేలం ద్వారా అమ్మి, వచ్చే వేలాది, కోట్లాది రూ.లను ప్రభుత్వ ఖజానాకు జమ చేసి, ఈ ప్రాజక్టులను పూర్తి చేసే కార్యక్రమం చేయాలని చెప్పి మనవి చేస్తున్నాను.........

(మేము సభ నుండి వెళ్లిపోవాలా అని తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు ఛైర్మన్‌ను ప్రశ్నించడం జరిగింది)

ఛైర్మన్ : కృష్ణారావుగారు కూర్చోండి.

శ్రీ జె. కృష్ణారావు : అధ్యక్షా, చివరగా, ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది. ప్రాజెక్టులను పూర్తి చేసే కార్యక్రమం చేపట్టారు. అయితే గత 25 సంవత్సరాల్లో సుమారు 17,18 సంవత్సరాలు పరిపాలించిన వారు కల్వకుర్తి, భీమా, నెట్టంపాడు, కోయల్‌సాగర్ వంటి ఏ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదు. అటువంటి వారు ఈనాడు ప్రాజక్టులు చేపట్టి, పూర్తి చేసే కార్యక్రమం చేపడుతున్న ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక హక్కు, ముఖ్యంగా పాలమూరు జిల్లా గురించి మాట్లాడే నైతిక హక్కు వారికి లేదు.............

(మైక్ కట్ చేయబడింది)

ఛైర్మన్ : ఎస్.....చంద్రబాబునాయుడుగారు.

మ.1.00

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : అధ్యక్షా, మా మెంబరు ఇంకొకరున్నారు. ముందు ఎలవ్ చేస్తారా? తర్వాత ఎలవ్ చేస్తారా? It is left to the discretion of the Hon'ble Chair.

శ్రీ వై. రామకృష్ణుడు (తుని) : అధ్యక్షా, హౌస్‌ను 1.30కి వాయిదా వేస్తారా? లేక తర్వాత వేస్తారా? దానిని బట్టి మాట్లాడతాము.

ఛైర్మన్ : 1.30కి క్లోజ్ చేస్తాము.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం ) : అధ్యక్షా, మీరు ప్రామ్ప్టుగా 1.30 గంటలకు క్లోజ్ చేస్తామంటున్నారు. ప్రజలకు కొన్ని విషయాలు తెలియాలి అపోజిషన్ గా మా నుంచి. ఇప్పుడు అపోజిషన్ పార్టీస్ అందరూ ఉన్నారు. రెండవ తేదీ క్వశ్చన్ అవర్‌లో వచ్చి, ఈ రోజు 14వ తేదీ. అంటే 12 రోజులు అయింది. 12 రోజులు మాట్లాడేక ఇంకా చర్చ జరుగుతోంది. దీనికి పరిష్కారం మాత్రం రాలేదు. కావాలని రూలింగు పార్టీ చేస్తోందని చాలా సందర్భాలలో అనిపిస్తోంది. ఆల్ అపోజిషన్ పార్టీస్ ఈ ఇష్యూ మీద సస్పెండ్ అయ్యాము. తెలుగుదేశం పార్టీని రెండవ సారి క్వశ్చనవరులో సస్పెండ్ చేశారు. అదే మాదిరిగా ఫైల్సు పెట్టమని అన్నాము. గవర్నమెంటు ఒప్పుకుని ఫైల్సు పెట్టినా, స్పీకరు గారు డైరెక్టు చేసి ఫైల్సు పెట్టమన్నా ఈ సమస్య వచ్చేది కాదు. రెండవ విషయం, ప్రజలకు తెలియాలి. స్పీకరు గారు కొన్ని నిర్ణయాలు తీసుకుంటున్నారు. గవర్నరు ఎడ్రసు మీద సాయంత్రం వరకూ మాట్లాడేక క్లోజ్ చేయించారు. బడ్జెట్ అయితే సాయంత్రం వరకూ మాట్లాడేక కన్‌క్లూడ్ చేశారు. ఈ ఇష్యూ కావాలని కాలయాపన చేస్తున్నారు తప్ప ఇంకొకటి కనపడటం లేదు.

( గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మీ దృష్టికి కొన్ని విషయాలు తేవాలి. బాధతో చెబుతున్నాము. ఈ సమస్య పైన రాష్ట్ర చరిత్రలో ఇన్ని రోజులు ఒక ఇష్యూ మీద చర్చించిన సందర్భం లేదు. ఒక ఇష్యూ మీద మాట్లాడేక సమస్యకు పరిష్కారం చూపించేవారు. కాని ఈ రోజు 12వ రోజు. 12 రోజులు పూర్తి అయింది. అసెంబ్లీ బడ్జెటు సమావేశాలలో చాలా సమయం దీనికి కేటాయించే పరిస్థితికి వచ్చారు. 50 శాతం

టైము దీనికి పోయే పరిస్థితి. గవర్నమెంటు ముందుకి రాలేదు. ఫైల్సు పెట్టి ఉంటే ఈ సమస్య వచ్చేది కాదు. 2 రోజులలో క్లోజ్ చేసి వుండేవాళ్లం. ఒకవేళ మీరు డైరెక్టు చేసినా ఈ సమస్య వచ్చేది కాదు. గతంలో ప్రిసిడెంట్సు ఉన్నాయి. గవర్నమెంటు ముందుకు రానపుడు స్పీకరు చెప్పే సంప్రదాయాలు ఉన్నాయి. ఈ రోజు తెలుగుదేశం పార్టీ మాత్రమే కాదు, అన్ని పార్టీలూ అడిగేము. మీరు కొన్ని నిర్ణయాలు తీసుకున్నారు. గవర్నరు అడ్రసు క్లోజ్ చేయాలనుకున్నపుడు సాయంత్రం లేట్ నైట్ సమావేశాలు నిరహించారు. ఇదే సమావేశాలలో బడ్జెట్ మీద కూడా కన్‌క్లూడ్ చేయించారు.

ప్యానల్ స్పీకరు గారు ఉన్నపుడు నాకు అవకాశం ఇచ్చారు. నేను మాట్లాడటానికి లేవగానే జీవన్‌రెడ్డి గారు లేస్తే నన్ను కూర్చోబెట్టారు. ఈ రోజు ఉదయం మిమ్మల్ని రిక్వెస్టు చేశాము, నేను మాట్లాడతానని. ఇది టెక్నికల్ సబ్జెక్టు. 5 నిముషాలు మాట్లాడి మిగిలింది రేపు మాట్లాడేది కాదు. ఒక మెంబరు ఉన్న పార్టీ వారు కూడా ఇప్పుడు 30 నిముషాలు మాట్లాడేరు. ఈ సమస్య తెలుగుదేశం పార్టీ ప్రధానంగా తీసుకువచ్చాము. తీసుకువచ్చినపుడు సరైన సమయం ఇచ్చి, దానిని కన్‌క్లూడ్ చేసే పరిస్థితి లేనపుడు ఏ విధంగా ఉంటుంది? మీ ద్వారా ఈ సభకు తెలియజేస్తున్నాము. ఈ రోజు సాయంత్రం వరకూ మాట్లాడుకుందాము. వాళ్ల పార్టీ మెంబరు కూడా మాట్లాడాలంటున్నారు. మాట్లాడనివ్వండి. ఫైల్సు పెట్టించండి. మాకు అభ్యంతరం లేదు. అట్లా కాకుండా 1.30కి క్లోజ్ అయితే మేము మాట్లాడలేము. ఇది టెక్నికల్ సబ్జెక్టు. ఈ రోజు సగం, రేపు సగం అంటే రికార్డుల్లోకి కూడా ప్రోపర్‌గా పోదు. కాబట్టి ఆ విధంగా నిర్ణయం తీసుకుంటే మంచిది.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, ఒక మాట. మామూలుగా వారు ఇప్పుడు సాయంత్రం దాకా కూర్చుందాము అన్నపుడు, నార్మల్‌గా అయితే ప్రభుత్వానికి ఏ రకమైన అభ్యంతరం లేదు. వారికి నోటీసులో ఉందో లేదో గాని, 2.30 గంటలకు క్యాబినెట్ మీటింగు ఉన్నది. రేపు హోలీ హాలిడే . కనుక అనివార్యమైన పరిస్థితులలో ఒక సూచన చేస్తే, అంగీకరించలేకపోతున్నామే తప్ప మాకు ఇష్టం లేక గాని, పొడిగించాలని గాని కాదు. ఒక మాట మనవి చేస్తాను. అసలు ఇది ఎలా ప్రారంభమైంది? ప్రతి రోజు ఎలా జరుగుతోంది? వారికి తెలుసు, మీకు తెలుసు, ప్రజలకు అందరకూ తెలుసు. కార్యక్రమాలు ఆలస్యం చేయాలని, చర్చ కొనసాగిస్తే ప్రభుత్వానికి లాభదాయకంగా ఉంటుందని మేమే కాదు, వారి ప్రభుత్వంలో కూడా ఆలోచించి ఉంటారని అనుకోను. చర్చ సాగుతోంది. ప్రతి పార్టీ మాట్లాడాలనుకుంటున్నారు. ఛైర్‌లో ఉండి తమరు అదుపు చేసేదానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ వేళ ఉదయం ఒక లేడీ మెంబరు మాట్లాడుతూ ఉంటే, నేను అనుకుంటాను, ఆమెను ఆటంకపరచకుండా మాట్లాడనిస్తే 10 నిముషాలలో అయిపోయేది. మధ్యలో అవాంతరాలు,అటూఇటూ మాట్లాడేసరికి ప్రొలాంగ్ అయింది. ఎవరినో ఒకరిని పిన్ పాయింట్ చేసి, ఇది ప్రభుత్వం కావాలని చేస్తున్నది కాదు. నేను చంద్రబాబు నాయుడు గారికి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. బడ్జెటు మీద, గవర్నరు అడ్రసు మీద 5వ రోజు తర్వాత 6వ రోజు రిప్లయి చెప్పాలి, తమకు తెలుసు. నిబంధనల ప్రకారం ఆ ఆబ్లిగేషన్. అందువల్ల కాని, హుష్‌ట్రూ చేయాలని గాని, ఎవరో మాట్లాడకూడదని గాని కాదు. ప్రతి రోజు మాట్లాడుతున్నారు. సమయం వృధా చేసుకోకుండా సద్వినియోగం చేసుకుందాము. ఏ విషయం మీదనైనా చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. అర్థవంతంగా చేసుకుందామంటే, ఆ వాతావరణం రావడం లేదు. దీనిని ప్రత్యేకంగా గవర్నమెంటును అడ్డగిస్తున్నారని, ఆలస్యం చేస్తున్నారని అనడం ఏ మాత్రం న్యాయం కాదని మనవి చేస్తున్నాను.

MR.SPEAKER: I will set the records straight.

డా. నాగం జనార్దన రెడ్డి : ఒక్క నిముషం సార్. ఫైల్సు మీ ముందు పెట్టమనండి. 30వ తేదీ వరకూ చర్చించమనండి. మాకు అభ్యంతరం లేదు. రికార్డులు తారుమారు చేయడానికి అవకాశం ఉంది.

MR.SPEAKER: The Leader of the Opposition has raised a point and he wanted the same to be clarified. వారు అడిగిన దానిలో రెండు మూడు ఇష్యూస్ చెప్పారు. ఒకటి, ఫైల్సు స్పీకరు ముందు పెట్టమన్నాము, పెట్టలేదు

అని. స్పీకరు ముందు అంటే హౌసు ముందు అని. The Chair can also directed the Government in the matter అని చెప్పారు, now there are about two issues వయా మీడియా వర్కవుట్ చేశాము ఈ ఇష్యూ మీద. గవర్నమెంటు నుంచి క్లారిఫికేషను తెప్పించి, మీ ముందు మాట్లాడేక if you are satisfied well and good, otherwise, you have your own course of action అనే మాట చెప్పాము. మీరు శాటిస్‌ఫై కాలేదు. రెండవది, the Chair should have directed the Government to place the files on the Table of the House అనే మాట అన్నారు. మీకు తెలుసు, అందరికీ అనుభవం ఉంది. Never in the history of the Assembly, such a thing had happened. I want to make it quite clear that the Chair directs the Government only in connection with the legislative matters pertained to the House, but in the case of action to be taken by the Executive Body, it was never happened in the history of the Assembly. ప్రతిసారి మీరు ఒక మాట అంటున్నారు. Once for all, let me clarify that the Speaker can interfere only in the legislative matters. సభ కొన్ని సందర్భాలలో సాయంత్రం వరకూ కొనసాగుతుంది. ఈ రోజు ఎందుకు కాదు, అన్నారు. బ్రేక్ కావడం అనేది చెప్పారు. On the third point which you have raised is that already the Minister for Legislative Affairs has very categorically stated that the mood of the House will be taken into consideration. I also agree with the view pointed of the Leader of the Opposition.

మ 1 . 10

Of course, I agree with the Leader of the Opposition. 1 . 30 కి ఎడ్జర్న్ అయితే , Let me complete Rajeswara Rao Garu. After that, I will come to you. ఈ రోజు సగం, రేపు సగం అనే మాట చెప్పారు . Well, on this matter, I assure the Leader of the Opposition. మీరు ఒక గంట మాట్లాడుతామని అన్నారు . If you want to speak today, you can take one hour time. Definitely, you can take your time. Your second option is, there are other Members who want to speak. After they speak, You can speak. I will leave the option to you.

శ్రీ సిహెచ్ రాజేశ్వర రావు : అధ్యక్షా, నేను మొత్తం మన శాసనసభ యొక్క ప్రయోజనాలను ఏ పార్టీ అధికారంలో ఉన్నా, లేకపోయినా, శాసనసభ యొక్క ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తమరు ఇప్పుడు మనవిచేసిన విషయం గురించి ఒక మాట మనవి చేస్తాను . సందర్భం ఏదైనా కావచ్చు . ఒక సబ్జక్టు చర్చకు వచ్చినపుడు హౌస్ ప్రాపర్టీ అయినప్పుడు, దాని గురించి చర్చోపచర్చలు జరిగిన తరువాత ఒక దిశలో ప్రవచింపబడిన తరువాత , స్పీకరుగారికి, కేవలం శాసనసభ యొక్క సంబంధించిన సమస్యల వరకే స్పీకరుగారు నిర్వహించడం, ఆర్డరు వేయడం అనేది కాదు . అంతకంటే మించి మన పరిధిలోకి వచ్చిన సబ్జక్టు ను తీసుకున్న తరువాత దానిని పరిష్కరించడానికి , సౌలభ్యం నిర్ణయించే పద్ధతి , అధికారం స్పీకరుగారికి సంపూర్ణంగా ఉంది . మీకు అధికారం వస్తేనే మాకు వస్తుంది . మేము చర్చిస్తున్నపుడు, దానిని సులువుగా సంపూర్ణంగా సార్థకం చేసే బాధ్యత మీపైన ఉంది . లిజెస్లేటివ్ ఎఫైర్స్, ఎగ్జిక్యూటివ్ ఎఫైర్స్ మన చర్చలోకి వచ్చిన తరువాత మీరు తప్పకుండా డైరెక్షన్ ఇచ్చి చేయాలి . కాళేశ్వర రావుగారు ఇచ్చారు, సుబ్బా రెడ్డిగారు ఇచ్చారు నారాయణ రావుగారు ఇచ్చారు . దయచేసి చూడండి .

MR. SPEAKER : I totally agree with you. There is absolutely no confusion. అందుకు ఇబ్బంది లేదు, కన్‌ఫ్యూజన్ లేదు. The matter is before the House. The subject is being discussed. The matter is not concluded. The reply of the Government has not yet come. The matter is still being debated. చర్చ కొనసాగుతుంది కాబట్టి let the debate conclude. మీరు చెప్పిన పాయింట్స్ చెప్పారు . గవర్నమెంట్ రిప్లయి వస్తుంది . దాని తరువాత క్లారిఫై చేస్తారు . Then the House will take a decision. ఈ చర్చ సభలో కొనసాగుతుంది కాబటి, let

the debate continue. మీకు రెండు ఆప్షన్స్ ఉన్నాయి . Chandrababu Naidu Garu, I leave the option to you. ఇప్పుడు మీరు మాట్లాడాలంటే , you can either take it up today or at a later date. I will leave it to you.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు : నేను మాట్లాడుతాను . నేను మాట్లాడలేను అని చెప్పను . ఈ సబ్జక్టు పూర్తిచేయాలి కాబట్టి టైం ఇవ్వాలని, మీరు 1 . 30 కి ఎడ్జర్న్ చేస్తే చాలదని చెప్పాను . గంట, గంటన్నర కావాలి అధ్యక్షా .

మిస్టర్ స్పీకర్ : మధ్యలో మీరు ఆపవచ్చు . You can go ahead.

శ్రీ జె . సి . దివాకర రెడ్డి : అధ్యక్షా, మాకు మధ్యాహ్నం 2 . 30 లకు క్యాబినెట్ మీటింగ్ ఉంది . We have to attend to the Cabinet Meeting. Please consider this.

MR. SPEAKER : I will close before that.

SRI J.C. DIVAKAR REDDY : That means, we need not have our lunch.

MR. SPEAKER : You can have your lunch. We will close it before 2.30 p.m. చంద్రబాబు నాయుడుగారూ, again, I leave the option to you. I will be compelled to close the House at a certain point of time. ఈ రోజు క్యాబినెట్ ఉందని చెప్పారు . 2 . 30 లకు క్యాబినెట్ మీటింగ్ ఉంది . I will have to close before that. ఈ రోజు మాట్లాడినా ఫరవాలేదు . లేకపోతే, నార్మల్లీ లీడరాఫ్ అపోజిషన్ వైండింగ్ అప్ చేయాలి కాబట్టి that option is also available with you. Whatever is the option, I will leave it to you. Tomorrow also, you can talk. ఎందుకంటే ఆల్‌రడీ 1 . 15 అయింది . I have to close it maximum by 2.00 p.m. మళ్లీ దీంట్లో, చర్చ అవసరం లేదు . I can stretch the House by another half an hour, till 2.00 p.m. But after that, I cannot go because the Government have requested that they have Cabinet Meeting. I leave the option to you. Either you can take it up today or you can talk at a later date.

శ్రీ ఎన్ . చంద్రబాబు నాయుడు : ఏమి చేయమంటారు .

మిస్టర్ స్పీకర్ : రెండు ఆప్షన్స్ ఉన్నాయి . If you can complete by then, go ahead. ఈ రోజు మొత్తం ఐపోయిన తరువాత క్లోజ్ చేద్దాము . Otherwise, you take it up on a later date. I leave the option to you. If you ask me I can make a suggestion. But the option is yours.

శ్రీ కె . రోశయ్య : రెండు గంటల వరకు వారిని ఉపన్యాసం చేయమనండి . 2 గంటలకు ఎడ్జర్న్ చేస్తే మేము క్యాబినెట్‌కు వెళ్లడానికి అవకాశం ఉంటుంది .

MR. SPEAKER : I would suggest one thing. మీకు సమయం సరిపోదు అనుకుంటే, you can take it up at a later date.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయడు : మీరు కూడా వినాలి . మా అభిప్రాయం మీరు తీసుకోకుండా మేము చెప్పింది చేయాలింటే కరక్టు కాదు . దయచేసి మనం ప్రజాస్వామ్యంలో ఉన్నాము . ఇటు కూడా నిర్ణయం తీసుకోండి, మీరు విన్న తరువాత మీ అభిప్రాయం చెప్పండి .

( అంతరాయం )

పక ప్రతిపక్ష నాయకుడుగా నేను మాట్లాడడానికి ఎన్ని ప్రయత్నాలు చేయాలో మీరు చెప్పండి. మీరు ఏమి చెబుతారో అదే చేయాలంటే అదే చేస్తాను. కూర్చోమంటే కూర్చుంటాను. మీరు ఎట్లా కావాలంటే అట్లా చేయండి. నాకు అభ్యంతరం లేదు. మీరు గంటన్నర ఇస్తామని అన్నారు. ప్యానల్ స్పీకరుగారు కూడా అన్నారు. 11.. 30 , 12 .00 గంటల నుండి నేను సిద్ధంగా ఉంటే నన్ను కాదని ఇంకొకరికి ఇచ్చారు. ఉదయం నుండి మా దగ్గర వున్న మెంబర్లు మిమ్ములను వచ్చి అడిగారు. మీరు మాట్లాడమని అన్నారు. నేను మాట్లాడిన తరువాత మిగిలిన వారికి అవకాశం ఇస్తామని అన్నారు. అందరికీ అవకాశం ఇచ్చారు. ఇప్పుడు 1.. 15 అయింది. మీరు గంట ఇస్తామని అంటే నేను గంటన్నర కావాలని అన్నాను. మినిస్టరుగారు లేచి రెండు గంటలకు వెళ్లిపోవాలంటే 45 నిముషాలు ఇస్తామని అన్నారు. 45, 30 నిముషాలలో న్యాయం చేయలేమని చెప్పాను. ప్రజా ప్రాధాన్యం కల విషయాలు రైజ్ చేశాము. దాని పైన పద్ధతి ప్రకారం అవతల వారు వత్తిడి తేవడం వెళ్లిపోతామని అంటే ఎట్లా ? అసెంబ్లీ నడవడం మీ నిర్ణయం ప్రకారం చేయాలిగానీ మా నిర్ణయం ప్రకారం కాదు. మేము చాలా సందర్భాలలో కోపరేట్ చేశాము. బడ్జెట్‌లో మూడ్ ఆఫ్‌ది హౌస్ అంటే కోపరేట్ చేశాము. గవర్నరుగారి అడ్రసులో అదే చెప్పారు. మేము సపోర్ట్ చేశాము. హౌస్‌లో అందరూ కలిసి నిర్ణయం తీసుకోవాలి గానీ ఒకరు కావాలని చెప్పడం కాదు. ఒక గంట అని చెప్పి, 45 నిముషాలు అని మళ్లీ అన్నారు. మధ్యలో మళ్లీ ఇంటరప్ట్ చేయడం కరక్టు కాదు. అందుకని మీరు చెబితే మేము ప్రొసీడ్ అవుతాము.

MR. SPEAKER : Chandrababu Naidu Garu, I would like to set the records straight. ఈ రోజు normal working hours of the House is till 1.30 p.m. I said that I will extend it. మీరు మాట్లాతామని అన్నారు కాబట్టి ఎక్స్‌టెండ్ చేశాను. ఒక గంట టైం అని చెప్పారు. The Government has requested that they have a Cabinet Meeting at 2.30 p.m. which is already fixed. In spite of that, I said, I will definitely allow. You can go ahead till 2.00 p.m. and continue the next day. మీరు సమయం సరిపోదు అంటే I am not closing the subject today. క్లోజ్ చేస్తామని అనడంలేదు. ఈ రోజు సమయం చాలదు అనుకుంటే you can take it up the next day. Definitely, you will get ample time. I will leave the option to you. You either close it today or speak at a later date.

మ.1.20

( అంతరాయం )

చంద్రబాబునాయుడుగారు మీరు మాట్లాడండి.

( అంతరాయం )

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః ఇటువంటి సమస్య వస్తుందని టీ బ్రేక్ వచ్చినప్పుడు తమరి దగ్గరకు వచ్చాము. సి.పి.యంవారు కూడా విట్‌నెస్. మాకు ఒకటిన్నర గంట కావాలంటే 11.30కి ఇస్తాము, సఫీషియంట్ టైమ్‌అని అన్నారు. తమరు లోపలకు వెళ్లిన తరువాత ప్యానల్ ఛైర్మన్ ప్రతి ఒక్కరిని లేపి మాట్లాడమని అంటే ఎలా? తమరి మీద గౌరవంతో మేము ప్రిపేర్ అయి రావాలని ఉన్నాము. 12 రోజులయింది. ఈ రోజు దీని మీద జవాబు వస్తుందనే ఆశతో డిబేట్ క్లోజ్ చేయాలని అన్నాము. ఇంకా చాలా సమస్యలు ఉన్నాయి. చాలా కార్యక్రమాలు ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ః ఇష్యూ ఇంకా క్లోజ్ కాలేదు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: మీరు చెప్పిన వెంటనే వారు గంట సేపు మాట్లాడి ఉంటే సమస్య లేకుండా పోయేది. మీరు 1.05 ని.లకు ప్రతిపక్ష నాయకుడికి చెప్పారు. కొంత సమయం తీసుకొని పూర్తి చేయండని అన్నారు. తరువాత రోశయ్యగారు, దాదాపు ఒక 5, 10 నిమిషాలకు మాకు క్యాబినెట్ మీటింగ్ రెండున్నర గంటలకు ఉందని చెప్పారు. అప్పుడు రెండు గంటల లోపు పూర్తి చేయండని అన్నారు. అప్పుడు 50, 55 నిమిషాల సమయం ఇచ్చారు. వారు కాదు, కూడదు ఇప్పుడే మాట్లాడాలని అంటున్నారు. మాకేమీ అభ్యంతరం లేదు. ఇప్పటికి సమయం మ.1.20 అయింది. ఎవరు మాట్లాడాలని అనవసరంగా టైమ్ వృథా చేయకుండా ఇప్పటికయినా మొదలు పెట్టమనండి. 2.15 ని.లకు పూర్తి చేయండి. తరువాత క్యాబినెట్ మీటింగ్ ఉంటుంది.

మిస్టర్ స్పీకర్ : మళ్లీ మీకు ఇంకొకసారి ఆప్షన్ ఇస్తున్నాను. మీరు కావాలంటే రేపు మాట్లాడవచ్చు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: క్యాబినెట్ మీటింగ్ ఒక అరగంట అటూ, ఇటూ చేసుకున్న సంధర్భాలు ఉన్నాయి. తమ ద్వారా మనవి చేసేదేమంటే, 15 నిమిషాలు అటూ, ఇటుగా పూర్తి చేద్దాము, ఎందుకంటే ఇది కూడా చాలా ముఖ్యమైన సమస్య. కాబట్టి సమయం ఇవ్వవలసిందిగా ప్రభుత్వం ఓపికగా ఉండాలని కోరుతున్నాను.

(ఇంటరప్షన్)

ఇటీవల కాలంలో, ఇంత పెద్ద సమస్య మీద, ఇన్ని రోజులుగా ఒక సమస్య మీద మాట్లాడిన సందర్భాలు చాలా తక్కువగా ఉన్నాయి. అంతేకాకుండా, ఇంతకుముందు కాంగ్రెస్ మిత్ర పక్షాలు చెప్పాయి. మొన్నటి వరకూ అందరం కలిసి పని చేసాము. ఈ ఇష్యూలో మీరు కూడా సరిగ్గా ప్రవర్తించలేదు. కాబట్టి ఫైల్స్ పెట్టాలని వారు కూడా ఒత్తిడి తేవడం జరిగింది. దాని మీద ప్రతిపక్ష సభ్యులందరిని మూకుమ్మడిగా సస్పెండ్ చేయడం జరిగింది. ఇటీవల కాలంలో, అలా ఎప్పుడూ జరగలేదు. ఇప్పుడే జరిగింది. ఈ రోజు ఇరిగేషన్‌కి సంబంధించి చాలా మంది సభ్యులు మాట్లాడినప్పుడు వారు మాట్లాడింది చూస్తే, మేము అంతా జలయజ్ఞం చేస్తామని చెబుతున్నారు. తెలుగుదేశం పార్టీ వారు కూడా చాలా స్పష్టంగా చెప్పాము. మిగిలిన అపోజిషన్ పార్టీలు స్పష్టంగా చెప్పాయి. జలయజ్ఞానికి వ్యతిరేకం కాదు. ఆ పేరుతో అధికార దుర్వినియోగం ఏదైతే జరుగుతుందో, డబ్బులు ఖర్చుపెట్టడంలో విపరీతంగా అవినీతి చోటుచేసుకుంటోంది. దానికి మేము వ్యతిరేకమని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది.

( అంతరాయం )

ఈ రన్నింగ్ కామెంటరీ విన్న తరువాత, అందరి మీద దీని బాధ్యత ఉంది. మీరు గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. ఏదంటే అది మాట్లాడితే ప్రజలు అప్రిషియేట్ చేస్తారంటే అది పొరపాటు అవుతుంది. ఆ విషయం గుర్తు పెట్టుకోవాలి. నేను హౌజ్‌ని తమ ద్వారా అందరి ముందు కోరేదేమంటే, ప్రతిపక్ష సభ్యులందరూ చాలా స్పష్టంగా చెప్పాము. శ్రీపాదసాగర్ ప్రాజెక్ట్ విషయంలో అక్రమాలు జరిగాయి. చాలా దారుణంగా రికార్డులు తారుమారయ్యే పరిస్థితి వస్తోంది. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. దానిని సాక్ష్యాధారాలతోసహా హౌజ్ ముందు పెట్టాము. ఈ రోజు ప్రభుత్వం అనుకొన్న ప్రకారం వారు ఏమీ తప్పు చేయకుంటే అన్ని ప్రతిపక్షాలు ఫైల్స్‌ని స్పీకర్ వద్ద పెట్టమన్నాము. పెట్టి ఉంటే ఈ సమయం వృథా అయ్యేది కాదు. ఎప్పుడో ఈ సమస్య పరిష్కారం చేసుకొని ఇంకో సమస్యకి పోయేవారము. కావాలని ఫైల్స్ పెట్టలేదు. మిత్ర పక్షాలను కూడా, మొన్నటి వరకూ వారితో పోటీ చేసిన వ్యక్తులను సస్పెండ్ చేయడానికి సిద్ధపడ్డారు. వారు ఫైల్స్ పెట్టలేదంటే ఎన్ని అవకతవకలు జరిగాయి, ఎంత భాగవతం జరిగిందో అనేది స్పష్టంగా అర్థమవుతోంది. ఇంకో ప్రక్క ఆలోచిస్తే, అన్ని ప్రతిపక్షాలు, చివరకు బి.ఎస్.పి., కూడా ముక్త కంఠంతో చెప్పడం జరిగింది. ఇప్పటికయినా, ప్రభుత్వాన్ని ముందుకు వచ్చి ఫైల్స్‌ని పెట్టమనండి. పెట్టిఉంటే, చాలా వరకు ఈ సమస్య పరిష్కారం అయ్యేది. అది కావడం లేదు. మీరు ఇప్పుడు ముందుకు వచ్చారు. ఒక మాట

అన్నారు. ఈచర్చ జరగనివ్వండి, తరువాత ఏమి చేస్తానోఅనే పరిస్థితికి వచ్చారు. ముందే నిర్ణయం తీసుకుంటే ఈ సమయం వృథా అయ్యేది కాదని మా అభిప్రాయం.

ఈనాడు క్రానలాజికల్‌గా తేదీలవారీగా ఒక్కసారి చెబుతాను. తరువాత రికార్డ్ డాక్యుమెంట్‌తోసహా ముందు పెడతాను. పరిశీలించి ఎటువంటి నిర్ణయాలు తీసుకోవాలో తీసుకోవలసిందిగా కోరుతున్నాను. శ్రీపాద సాగర్ ప్రాజెక్ట్ ఒక్కసారి ఆలోచిస్తే 1.1.2005లో రు.933 కోట్లకు 1.36 లక్షల ఎకరాలకు డీటేల్డ్ ఎస్టిమేట్స్ తయారుచేయడం జరిగింది.

( అంతరాయం )

ఆ లైన్ ఎస్టిమేట్, డీటేల్డ్ ఎస్టిమేట్ డాక్యుమెంట్ తరువాత పెడతాను. చీఫ్ ఇంజనీర్ పెట్టిన లెటర్, డీటేల్డ్ ఎస్టిమేట్, లైన్ ఎస్టిమేట్ నిర్ణయిస్తే, తరువాత ప్రజలు నిర్ణయిస్తారు. ఎక్స్‌పర్ట్స్ మాట్లాడతారు. డాక్యుమెంట్ ఉంది. ముందు పెడతాను. టెండర్ 19.1.2005న ఫైనలైజ్ చేశారు. ఈ ఆర్గ్యుమెంట్ చేయాలా, చేయవద్దాఅనేది వారికే వదలుతున్నాను. మనఃసాక్షి వారికి ఉంది. ఒక్కసారి వినమంటున్నాను. ఆలోచించమంటున్నాను. అవకతవకలు ఉన్నాయో చూడమంటున్నాను. తరువాత నిర్ణయించమంటున్నాను. ఏదో కావాలని చెప్పి దీనికి సహకరించడం, సపోర్ట్ చేయడం కరెక్ట్ కాదు. 1.2.2005లో రెండు లక్షల ఎకరాలను పెంచుతూ అమెండ్‌మెంట్ ఇచ్చారు. పేపర్ అడ్వర్‌టైజ్‌మెంట్‌లో 2.2.2005న ఇచ్చారు. బిడ్స్ ఫైనలైజ్ చేయడానికి చివరి రోజు 7.3.2005 ఇచ్చారు. టెక్నికల బిడ్ ఓపెనింగ్ 8.3.2005 న, ఫైనాన్షియల్ బిడ్ ఓపెనింగ్ 16.3.2005న అన్నారు. కొన్ని కారణాల వల్ల మళ్లీ అడ్వర్‌టైజ్‌మెంట్ ఇచ్చారు. ఈ బిడ్స్ అన్నీ ఎక్స్‌టెన్షన్ ఆఫ్ డేట్ 16.3.2005అని అమెండ్‌మెంట్ ఇచ్చారు. టెండర్ చేయడానికి ఆఖరు తేది 14.3.2005అనీ, ఓపెనింగ్ ఆఫ్ టెక్నికల్ బిడ్ 17.3.2005అనీ, రు.1,344 కోట్లకు ఐ.బి.యం., వాల్యుయేషన్ పెట్టిన తేది 15.3.2005. చీఫ్ ఇంజనీర్, డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌కి టెలిఫోన్ ద్వారా మెసేజ్ ఇచ్చింది 17.3.2005న నాలుగున్నర గంటలకి. వాల్యుయేషన్ ఐ.బి.యం., రు.13.50 కోట్లకు రద్దు చేయడం, రు.1,325 కోట్లకు కొత్త ఐబియం, వాల్యూ పెట్టింది 18.3.2005. ఇక్కడ ఎక్స్‌టెన్షన్ లెటర్ ఇచ్చింది 31.3.2005న, యాక్సెప్టెన్స్ ఏడున్నర గంటలకు, మళ్లీ అతను ఫోన్ చేసి చెప్పింది రాత్రి ఏడున్నర గంటలకి యాక్సెప్టెన్స్‌లెటర్ ఫైనలైజ్ చేశారు. అగ్రిమెంట్ చేసుకున్నది 3.4.2005న, అది కూడా ఆదివారము. ఇవన్నీ కూడా క్రానలాజికల్ చూస్తే ఎన్ని అవకతవకలు అయ్యాయో తెలుస్తుంది. రాత్రి ఏడున్నర గంటలకుఫోన్ చేస్తే అగ్రిమెంట్ చేసుకొన్నది 3.4.2005న ఆదివారము. స్టాంప్ పేపర్ ఎప్పుడు కొన్నారంటే, ఈ కాంట్రాక్టర్‌కి ముందే తెలుసు. కాబట్టి 31వ తేదీన ఫైనలైజ్ చేస్తే, 29వ తేదీతో స్టాంప్ పేపర్ కొన్నారు. ఒక్కసారి చూస్తే, క్రానలాజికల్‌గా ఈవెంట్ మీద ఈవెంట్ జరిగినట్లు తెలుస్తుంది. ఇవి కూడా ఆఫీస్‌లో జరిగాయి. కొంత మంది కాన్ఫరెన్స్ పెట్టుకొని ఎంతో సిస్టమ్యాటిక్‌గా తేదీలు లెక్కపెట్టుకోకుండా ఏమవుతుంది, చూద్దాముఅనే ఉద్దేశ్యంతో ముందు పోయారు. పరిపాలనా అనుమతి వచ్చింది 16.8.2005న. నేను కూడా ముఖ్యమంత్రిగా తొమ్మిదిన్నర సంవత్సరాలు పని చేసాను. ఇదే ఆఫీస్‌లో ఉన్నాను. ఒక్క పరిపాలనా అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ లేకుండా టెండర్స్ పిలిచిన సందర్భం ఎప్పుడూ లేదు.

మ.1.30

ఈ ప్రభుత్వం చరిత్ర సృష్టిస్తున్నది. మీరు వెరిఫై చేయవచ్చు, మాట్లాడవచ్చు, ప్రజలు ఈ డాక్యుమెంట్స్‌ని కూడా చూస్తారు. మేము చెప్పేది మీ కోసమే కాకుండా ప్రజల కోసం చెపుతున్నాము. ప్రజలే నిర్ణయిస్తారు. మాకు అభ్యంతరం లేదు. అగ్రిమెంటైన తరువాత, బ్యాంక్ గ్యారెంటీ ఎప్పుడు తీసుకొంటారు. వర్క్ వస్తే, బ్యాంకు గ్యారెంటీ తీసుకొంటారు. కానీ, ఈ కేసులో 31.3.2005న రాత్రి 7.30ని.లకు టెలిఫోను వెళుతుంది, ఆక్సెప్టెన్స్ లెటర్ అప్పుడు ఇస్తారు. 31వ తేదీ ఉదయం బ్యాంకు గ్యారెంటీ తీసుకొంటారు. అంటే, కాంట్రాక్టర్లు ఎంత తెలివైన వారో, ఇక్కడ సమర్థించే వారు ఇంకెంత తెలివైన వారో దీనిని బట్టే అర్థమౌతుంది. ఇక్కడ, మొదటిసారి హౌజ్‌లో మంత్రిగారు ఒక స్టేట్‌మెంట్ పెట్టారు. దానిపైన ముఖ్యమంత్రి గారు మాట్లాడారు. దీనిపైన మీరు ఆలోచేసి డిస్కషన్ చేస్తే ఒక నోట్ ఇచ్చారు. దానిపైన నిన్న సెక్రెటరీ గారు జిల్లాకి వెళ్లినప్పుడు

ఆయన మాట్లాడారు. ఈ నాలుగింటిని ఒకసారి కంపేర్ చేయండి. ఎక్కడైనా దొంగతనం జరిగితే, దొంగ తప్పకుండా ఏదో ఒక క్లూ వదిలి పోతాడు. దాన్ని బట్టే పోలీసులు పట్టుకొంటారు. రికవరి జరుగుతుంది. ఇక్కడ కూడా వీరు తప్పు చేశారు కాబట్టి, ఆ తప్పు కప్పిపెట్టుకోడానికి వంద తప్పులు చేస్తున్నారు. తప్పు చేసిన తరువాత మీరు తప్పించుకొనే పరిస్థితి లేదు. దీంట్లో స్పష్టంగా కనిపిస్తోంది. మంత్రి గారు ఒక రిటెన్ ఆన్సర్ ఇచ్చారు. 'సింగల్ పైపుతో 6.5 టి.ఎమ్.సి.ల నీటిని తోడిపోయడం ద్వారా ఒక లక్షా 36వేల ఎకరాలకు నీరు అందించడానికి రూ.930 కోట్లకు లైన్ అంచనాలను వేయడం జరిగింది. స్థానిక ప్రజల ఆంక్షల ప్రకారం, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు రెండు పైపులతో 12 టి.ఎమ్.సి.ల నీటిని తోడివేయడం ద్వారా కరీం నగర్ జిల్లాలో సాధ్యమైనంత విస్తీర్ణం మేరకు రెండు లక్షల ఎకరాల ఏర్పాటు చేయడం కోసం అంతిమంగా రూ. 1757.18 కోట్ల అంచనాలు తయారుచేయడం జరిగింది. టెండర్లు ఆహ్వానించి ఈ విలువ ఆధారంగా మాత్రమే ఖరారు చేయడం జరిగింది. అంతర్గత బెంచ్ మార్క్‌లో ఎటువంటి పెరుగుదల లేదు. మీరు చాలా స్పష్టంగా లక్షా36వేల ఎకరాలకు ఇచ్చారు. ఇచ్చి, ముందుగా చెప్పింది రూ.935 కోట్లు. అందులో 186 crore rupees distribution network.కి పెట్టారు. లైన్ ఎస్టిమేట్ కాదు. ఆ విషయంలోకి కూడా తరువాత వస్తాను. లైన్ ఎస్టిమేషన్‌కి మీ సి.ఇ.గారు గవర్నమెంట్‌కి administrative sanctionకి పంపించారు. ఒకవేళ లైన్ ఎస్టిమేషన్‌తో మీ ఇంజనీర్స్ మీకు administrative sanctionకి పంపించే మహానుభావులు ఉన్నారంటే వారిపై ఏమి యాక్షన్ తీసుకోవాలో నాకైతే అర్థం కాదు. ఏమి చర్యలు తీసుకొంటారో మీరే తీసుకోండి.

మంత్రి గారు మాట్లాడారు.1.1.2005లో ఒక లక్షా 36వేల ఎకరాల కోసం స్టేజ్ 2 లో ఫేజ్ 1 కి రూ. 930 కోట్ల లైన్ అంచనాలు ఏర్పాటు చేశారు. ఒక లక్షా 30 వేల ఎకరాలకు Stage II, Stage I లో జనవరి 1, 2005లో 19.1.2005న 18 రోజుల తరువాత లైన్ ఎస్టిమేట్స్ ఒకలక్షా35వేల ఎకరాలకు టెండరు ప్రక్రియ ప్రారంభమైంది. నోటీసు నెం.4 ఇచ్చారు. తరువాత ప్రజల కోరిక మేరకు, ఈ టెండర్లను పిలిచిన తరువాత, రెండు లక్షల ఎకరాలకు కావాలనే దానిపైన నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ రెండు లక్షల ఎకరాలకు సవరిస్తూ టెండరు ప్రక్రియను ఫిబ్రవరి 1,2005న అమెండ్‌మెంట్ ఇచ్చారు. ఇది రెండు లక్షల ఎకరాలు అయింది కాబట్టి 12.3.2005 నాడు ఈ లైన్ ఎస్టిమేట్స్ వేసి శ్రీపాదసాగర్ ప్రాజెక్టు నుండి మంచిర్యాల1757.18 లక్షలు. This is on 12th March. ఆ తరువాత దీనికి 12 టి.ఎమ్.సి.ల నీరు రెండు పైపుల ద్వారా ఇచ్చే ఏర్పాటైతేనే ఈ రెండు లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడానికి అవుతుందని ప్రభుత్వానికి సబ్మిట్ చేస్తే Government administrative approval 13వ తేదీన గవర్నమెంట్‌కి వచ్చింది. The reason for increase in irrigation potential from 1.36 lakh acres to 2 lakh acres. System capacity 11 క్యూబిక్ మీటర్స్ నుండి 28 క్యూబిక్‌మీటర్స్. ఈ మూడు కారణాల వల్ల రెండు లక్షల ఎకరాలకు అయింది. The bids were received on 14th March. ఈ రెండు లక్షల ఎకరాలు తీసుకొనే విషయంలో అంచనాలు ఈ లైన్ అసెస్‌మెంట్ వేస్తే 14వ తేదీన నాలుగు గంటలకు The bids were required. Technical bids were opened on 15th March. నాలుగు గంటలకు వారు చెప్పింది. ఆ రోజు టెక్నికల్ బిడ్స్ ఓపెన్ చేసిన తరువాత ఈ బెంచ్ మార్కు వాల్యూ కంప్యూటర్స్‌లో ఉండాలి. అయితే బై మిస్టేక్ మినిస్టర్ గారు నోట్ చేసుకోండి దయచేసి బై మిస్టేక్ ఇక్కడ ఏమి చెప్పారు మీరు ఇచ్చిన నోట్‌లో ఏమి చెప్పారు ముఖ్యమంత్రి ఏమి చెప్పారు మీరు అర్థం చేసుకోవాలి. by mistake S.C. as against 1757.18 crores he has entered 1344.50 crores on the night. Immediately at 4.06 has applauded to IBM value of Rs. 1344.50 crores on 15th March at 4 o Clock 6 minutes and 4 seconds at that time. ఎంత అఫిర్‌మేటివ్‌గా చెప్పారంటే, నిమిషాలు, సెకండ్స్‌తో సహా చాలా బ్రహ్మాండంగా చెప్పారు. అది ఎక్కడ ఉంది. మీ కంప్యూటర్‌లో ఉంది. ఆ కంప్యూటర్‌లో చూస్తే ఈ టైమ్ ఉందా, ఏ టైమ్ ఉం దోవాస్తవాలు బయటపడతాయి. దానికి మీరు సిద్ధంగా ఉంటే మేము ప్రూవ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. రికార్డులు మీరు దాచిపెట్టుకొని మీరేదో మాట్లాడితే మేము భయపడిపోతామని కాదు. మొత్తం రికార్డ్స్ ఉన్నాయి. మీరు వాస్తవాలుమీరు చెప్పారా, మేము మిస్‌లీడ్ చేశామా తెలుస్తుంది. మీరు మిస్‌లీడ్ చేస్తుంటే, మీ పైన ఎటువంటి చర్యలు తీసుకోవాలి, అధికారులపై ఎటువంటి చర్యలు తీసుకోవాలి మనందరం ఆలోచిద్దాము. మంత్రి గారు చెప్పింది, He has uploaded. This is the mistake. Realising the mistake the S.E has

addressed. వెంటనే తన తప్పును గుర్తించి ఫ్రెష్ బిడ్ ఓపెన్ చేయలేదు. ఎలక్ట్రానిక్ ప్రొక్యూర్‌మెంట్ వారికి వెంటనే తెలియజేశారు. The correct value will be applauded soon after consulting the consultants. After receiving the same from the consultants the S.E has applauded the correct IBM Rs. 1725.50 crores on 18th. నిర్ణయించారు. ఎస్.సి.తప్పుచేశాడు, బై మిస్టేక్ చేశారని మంత్రి గారు చెప్పారు. ఆయన మిస్టేక్ తెలుసుకొని ఆయన కరెక్టు చేశారని ఆ విధంగా కరెక్టెడ్ ఫిగర్ 18వ తేదీన1725.50 చేసి ఆయనే పెట్టారు. అంటే వారు వ్రాసిన సిస్టం మార్చిన తరువాత, పర్మనెంట్ పర్మిషన్ తీసుకొన్న తరువాత పాస్ వర్డ్స్ కంప్యూటర్ ల్యాంగ్వేజ్‌లో ఉంటాయి. 18.3.2005లో He has uploaded Rs. 1725.50 crores. దీంట్లో 31.67 లక్షలు భూసేకరణ క్రింద పోతోంది. పోయిన దాని ప్రకారం బెంచ్ మార్క్ ప్రకారం పెట్టారని చెప్పారు. దీనిపైన మంత్రి గారు మాట్లాడుతూ, That estimation 1725.50 crores దీనిపైన ఎస్.ఇ. పొరపాటు చేశారు, కాబట్టి ఇపార్ట్‌మెంట్ యింక్వైరీకి ఆదేశించారు. Mr.Rajasekhar,IAS, Director Godavari Basinతో enquiryకి వేశామని ఆ విధంగా అపొజిషన్ తప్పించామని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈ కేస్‌లో మీరు చేయలేదు. నేను ఆ డాక్యుమెంట్‌కి కూడా వస్తాను. ఇవన్నీ అయిపోయాయి. ఇక్కడెక్కడా మాట్లాడ లేదు. ఎస్.ఇ. ఆ విషయంలో మాట్లాడారు. మాట్లాడింది ఒక్కటి. నేను క్రోనలాజికల్‌గా వచ్చినప్పుడు చెపుతాను. ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, శ్రీపాద సాగర్‌లో అణుమేరకైనా తప్పు జరగలేదని అన్నారు. ఇదంతా జరిగింది ఎదో కంప్యూటర్ లోడింగ్‌లో రెండు డాక్యుమెంట్స్ వారి దగ్గర ఉంటే అందు ఒక డాక్యుమెంట్ ఫిగర్ బదులు రెండో డాక్యుమెంట్ ఫిగర్ పెట్టినట్లు చాలా ఓవర్ సింప్లిఫై చేసి ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. వాస్తవంగానైతే, మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ని ఆయనే కాంట్రడిక్ట్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు, ఈ సభలో చెప్పింది చూస్తే, ' ఈ రోజు యు.ఎస్. ప్రెసిడెంట్ గారు వచ్చారు. చాలా బిజీగా ఉన్నాను. మంత్రి గార్ని అధికారులను పిలిపించి చర్చించాను. మొత్తం రెవ్యూ చేసిన తరువాత, టోటల్‌గా గమనించాను. కన్విన్స్ అయ్యాను. మూడు కారణాలవల్ల ఈరేట్లు పెరిగాయని చెప్పారు. ఈ కెపాసిటీ పెరిగింది కాబట్టి ఒక లక్షా36వేల నుండి రెండు లక్షలకు పెంగింది కాబట్టి ఈ వాల్యూ పెరిగిందని చెప్పారు. రెండు, స్టీల్ రేట్లు పెరిగాయి. కాబట్టి డయా పెరిగింది.

మ. 1.40

మీ స్పీచ్ ఉంది. నేను కోట్ చేస్తున్నాను. మీరు ఒకసారి చూసుకోండి. థిక్‌నెస్ ఆఫ్ ప్లేట్ పెరిగింది అన్నారు.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, వారికి ఇంతకు ముందు కూడా రికార్డులు చూపించి క్లారిఫై చేసింది చెబుతాను. బుష్ పర్యటన రోజు ఇక్కడ నుంచి నేను వెళ్లిపోయే ముందు చాలా స్పెసిఫిక్‌గా స్టీల్ థిక్‌నెస్ పెరిగిందనే మాట చెప్పాను. నేను పోయిన తర్వాత దేవేందర్ గౌడు గారు, చంద్ర బాబు నాయుడు గారు ఇద్దరూ స్టీలు ప్రైస్ పెరిగింది అనే మాట మాట్లాడారు. ఆ ఇద్దరూ ఆ విధంగా మాట్లాడారండీ. ఒక అరగంటలోనే నేను చెప్పిన మాటలను ఈ హౌస్‌లో వక్రీకరించి చెప్పడమనే ప్రయత్నం వారు చేశారు. ఇది ఎక్కడి న్యాయం? నేను చెప్పింది రికార్డులు ఉన్నాయని అంటున్నారు. ఆ రికార్డులు తెప్పించండి చూడండి. అందులో స్టీలు ప్రైస్ పెరిగింది అన్నానా, లేకపోతే స్టీల్ థిక్‌నెస్ పెరిగింది అన్నానా? థిక్‌నెస్ పెరిగింది అని నేను అన్నాను.

శ్రీ ఎన్. చంద్ర బాబు నాయుడు : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారి వర్డ్స్‌లో నేను చెబుతున్నాను. ఫలానా ఫలానా కార్యక్రమాల వల్ల ఒరిజినల్‌గా ఒక లక్షా 36 వేల ఎకరాలు అనుకున్నది 2 లక్షల ఎకరాలు కావడం వల్ల, లేకపోతే స్టీలుకు సంబంధించి పెంచవలసిన అవసరం ఉంది. స్టీలుకు సంబంధించి మాట్లాడమంటారా లేదా, అది నిజము అవునా కాదా అని అంటే అవన్నీ చెబితే, మళ్లీ వారు మాట్లాడిందే చెబుతున్నాను. వారు మాట్లాడింది ఫలానా ఫలానా కారణాల వల్ల స్టీలు ప్లేట్సు Thickness of the plate పెరగడం వల్ల, ఆయకట్టు పెరగడం వల్ల, ఇలాంటి మూడు నాలుగు కారణాల వల్ల ఒరిజినల్‌గా ఉన్నది రూ.900 కోట్లకు పెరిగిందని. నేను చెప్పింది, డయా మీటరు పెరిగింది అని. స్టీల్ థిక్‌నెస్ పెరిగింది అన్నారు, అది పెరగలేదు.

లక్షా 30 వేల ఎకరాలు అన్నారు. 2 లక్షల ఎకరాలకు ఎస్టిమేషను తయారు చేసి ఇచ్చారు. ఆ డిటెయిల్సు అన్నీ నా దగ్గర ఉన్నాయి.

( శ్రీ ఎన్. దివాకర రావు నుంచి అంతరాయం)

అవే నేను చెబుతున్నాను. వారు చెప్పిన రికార్డులనే నేను మాట్లాడుతున్నాను. తొందరపడవద్దు. తొందరపడి మాట్లాడవద్దు. నేను అన్నిటికీ సమాధానం చెప్పుకోవాలి. ఆ బాధ్యత నాది. వారు మాట్లాడేది ఈనాడు వార్తాపత్రికలో వచ్చింది. నేను అవసరమైన దాని కంటే ఎక్కువగా వార్తా పత్రికలో చూసి, వెంటనే రెస్పాండ్ అయిన విషయం కూడా వారు సభా దృష్టికి తెచ్చారు. అదే కాకుండా ఇంకా ఆయన ఇలా అన్నారు. Right to information గురించి. ఈ హౌసులో ఉండే అందరి ఎమ్మెల్యేలనూ కించపరిచే విధంగా మాట్లాడేరు. రెండవ రోజు మమ్మల్ని అందరినీ సస్పెండు చేసిన తర్వాత Right to Information Act ఉంది. దాని ప్రకారం మీ ఇష్టం వచ్చింది అడగండి, వినడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. Right of Information Act సాధారణ పౌరుడికి సంబంధించింది. మేము అసెంబ్లీ సభ్యులము. ప్రతిపక్షం వాళ్లము. మేము అడిగితే వాళ్లు బయట పెట్టవలసింది అంటున్నారు. అధ్యక్షా, చట్టం ముందు సాధారణ పౌరుడైనా ఒకటే శాసన సభ్యుడైనా ఒకటే. చట్టానికి ఎవరూ కూడా అతీతం కాదు అని వారు మాట్లాడేరు. చాలా మంది మాట్లాడుతున్నారు. ఈ రోజు కూడా చాలా మంది అలాగే చెప్పారు. హౌసుకు కొన్ని అధికారాలు ఉన్నాయి. మీరు సమాధానం చెప్పండి. చట్ట ప్రకారం బయట చూసుకోండి అంటే, ఇక మేము హౌసుకు రావలసిన అవసరం లేదు. ఆ విషయం గుర్తుంచుకోవాలి. ఈ రోజు మంత్రి గారు ముఖ్యమంత్రి గారు మట్లాడినపుడు ఏరియా పెరిగిందని, అదే విధంగా Thickness of the pipe పెరిగిందని, dia, capacity పెరిగిందని వారు మాట్లాడుతున్నారు. కాని శ్రీపాదసాగరు ప్రాజెక్టు విషయంలో ఇవన్నీ మీరు చెప్పిన విషయాలన్నీ అబద్ధమని ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడటం, శ్రీపాదసాగరు విషయంలో ఎటువంటి అక్రమాలకు తావు లేదని, వారు చేస్తున్న ఆరోపణలు ఒక్కటి కూడా నిజం కాదని అన్నారు. అదంతా రాజకీయాల కారణాలని వారు చెప్పారు. మామూలు వారు మాట్లాడితే ఫరవాలేదు. ఒక ఆఫీసరు ఆ విధంగా మాట్లాడటం ఎంతవరకూ సమంజసం? తొమ్మిదిన్నర సంవత్సరాలు మేము అధికారంలో ఉన్నపుడు code of conduct ఉంది. ఆఫీసర్సును పురికొల్పి ఏదైనా చేస్తామని అనడం కరెక్టు కాదు. ఆఫీసరు ఆఫీసరుగా ఉండాలి. రాజకీయ నాయకులు వాళ్లకు వాళ్లు సమర్థించుకోవాలి. ఆఫీసర్సు కాదు. ఆ విధంగా ఏమీ కాదు. ఎలిబీ ఉంటే తప్పకుండా ఒక రోజు వస్తుంది, వాళ్లు పనిష్మెంటు తప్పించుకోలేరు. తప్పుడు పనులు చేస్తే, అది గుర్తు పెట్టుకోవాలి. ఆ విధంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా ఎక్కడైనా ఒక్కటే. ఒక మాట మాట్లాడితే ప్రాథమిక అంచనాలు తయారు చేసిన ఎస్.ఇ. తొలుత 18 ట్యాంకులు, అదే విధంగా స్టీల్ థిక్‌నెస్, పైపులైను పొడుగు, అలాగే ఫైర్ స్టేషన్సు ఉంటుందని మినహాయించారు. మీరు ఏరియా పెరిగిందని, కెపాసిటి, థిక్‌నెస్ పెరిగిందని వారు మాట్లాడితే, వారు చెప్పింది, దానిలో కొన్ని ఐటెమ్సు కూడా లేవు. కాబట్టి ఇది పెరగడం ఎక్కడా ఒక్క మాట కూడా ఇది పెరిగిందని వారు చెప్పలేకపోయారు. రెండు, ఈ రోజు ఫైల్సు ఏవైతే ఉన్నాయో వారు చెప్పింది, ఏవైతే కాగితాలు ఉన్నాయో అవన్నీ చిత్తు కాగితాలని, ఎవరో పారేస్తే ఆ కాగితాలు మా వద్దకు వచ్చాయని, దాన్ని పట్టుకుని మేము మాట్లాడుతున్నామని వారు అంటున్నారు. ఇక్కడ ఎవరో ఒక ఆఫీసరు ఇచ్చారు. తర్వాత కూడా ఇది ముఖ్యమంత్రి గారు పెట్టారా, మంత్రి గారు పెట్టారా అన్నది తర్వాత లేదు. ఆ మాట ఇక్కడ రాసుందా? రాయాలా? ఒకసారి మీరు అర్థం చేసుకోండి. నేను మీ ముందు ప్రజెంట్ చేయవలసిన అవసరం ఉంది.

SRI N. KIRAN KUMAR REDDY: Sir,

(Interruptions)

MR. SPEAKER: He is just quoting rule position.

SRI N. KIRAN KUMAR REDDY: There are two points, here, Sir. ఒకటి, మినిస్టరు గారు మీకు ఇచ్చిన కాపీలో సంతకం ఉందా లేదా? That you have to clarify. పదే పదే చెబుతున్నారు. ఈ కాపీలో సంతకం లేకపోయినా మీకు

ఇచ్చిన కాపీలో సంతకం ఉందా లేదా? That you have to clarify. మినిస్టరు గారు ఇచ్చిన స్టేట్‌మెంటు మీకు ఇచ్చిన దానిలో సంతకం ఉందా? That is enough. He is quoting from the newspaper.

(Interruptions)

If you want me to quote rules I will quote. Page 918 of Kaul & Shakdhar. Last paragraph. I would not take full thing. A notice relating to the allegation based on newspaper reports is not allowed unless the Member tabling it gives the Speaker substantial proof that the allegation has some factual basis. న్యూస్ పేపర్లో వచ్చిన దానిని ఆయన చదివి, ఎవరో ఒక ఆఫీసరు ఇలా మాట్లాడేరు అంటే ఎలా సార్? What is the thing in this Sir? He cannot threaten the Officers or blackmail the Officers. This is not the way.

SRI Y. RAMAKRISHNUDU: Sir, one thing. చీఫ్ విప్ మాట్లాడుతూ మీకు ఏదో లెటర్ రాసింది వచ్చింది, ఆ లెటర్ మీద మినిస్టరు సంతకం ఉందా అన్నారు. కాని మేము చెప్పేది, హౌసులోకి వచ్చిన నోట్‌లోనే మినిస్టరు గారి సంతకం లేదని. అది ఎందుకు లేదని అడిగితే, మీ తరపున వాళ్లు ఇంకో విధంగా చెబుతున్నారు. దాని మీద సంతకం ఉంది, దీని మీద సంతకం ఉంది అంటూ. అంటే ఏమిటి? మీరు బాధ్యులు కారా? The Government is responsible to the House.

MR. SPEAKER: I will clarify that point.

SRI Y. RAMAKRISHNUDU: ఎందుకు సంతకం లేదని దానిని గుర్తు పెట్టుకోవాలని అడుగుతూ ఉంటే, మీకిచ్చిన దాని మీద సంతకం పెట్టాము, దీని మీద పెట్టలేదు అంటే ఒప్పుకుంటే, తప్పు ఒప్పుకున్నట్లే కదా. న్యూస్ పేపర్సులో దానిని కోట్ చేయడానికి వీలు లేదు అన్నారు. ఒకసారి మీరు అపోజిషన్ పార్టీలో ఉన్నపుడు ఎన్ని న్యూస్‌పేపర్సు కోట్ చేశారో జ్ఞాపకం చేసుకోండి. Newspaper is one of the documents which can be referred on the Floor of the House. మా వద్ద డాక్యుమెంట్సు ఉన్నాయి. పెద్ద డాక్యుమెంట్సు ఉన్నాయి. అందులో సగం మీకు పంపించాము. ఇంకో సగం పంపిస్తాము. దీనితో బాటు న్యూస్‌పేపర్సు కూడా ఉన్నాయి. అంతే తప్ప ఒకటి చెప్పకూడదని లేదు. ఆయన ఒక లైను చదువుతారు, ఇంకో లైను చదవరు. కొంత పైన చదివి, వదిలేస్తారు. మొత్తం చదివితే చాలా క్లియర్‌గా అర్థం అవుతుంది. విషయం తెలుస్తుంది.

SRI PONNALA LAKSHMAIAH: అధ్యక్షా, సభా దృష్టికి సంతకం పెట్టి పంపించాము. ఆ తర్వాత స్టేట్‌మెంట్ మీరు ఈ హౌసులో తెచ్చారు. ఈ హౌసులో ఇచ్చిన స్టేట్‌మెంటు మీరు ఎలవ్ చేశారు. నేను మీకు ఇచ్చేమందు సంతకం పెట్టే ఇచ్చాను. దానిని వాళ్లు ఏదో చేసి మాట్లాడుతున్నారు. నాకేమీ అర్థం కావడం లేదు. I have signed it and gave it to you. I gave it to the Officers and the Hon'ble Speaker. I do not know why they are questioning the Speaker.

MR. SPEAKER: I will set the record straight. Ramakrishnudu garu, a note was circulated. Let me set the record straight. Let us not get into it too technically. Minister garu, what is the other point?

SRI PONNALA LAKSHMAIAH: ఈ రకంగా Out of context కోట్ చేస్తూ ఏదో చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. ఈ స్టేట్‌మెంటు ప్రతిపక్ష నాయకులు మెన్షన్ చేస్తాను, క్రానలాజికల్‌గా చెబుతాను అన్నారు. కాని 3 F అది మాత్రం చెప్పడం లేదు. What is it? తేది 22-1-2005 నాడు ప్రభుత్వం అదే చీఫ్ ఇంజనీరుకు అది డీటెయిల్డు ఎస్టిమేటు చేసి, పంపించమని ఇది అడ్మినిస్ట్రేషన్ శాంక్షను ఇవ్వబడదు అని చెప్పిన వాక్యాన్ని కాని ఇందులో మెన్షన్ చేసింది గాని చెప్పడం లేదు.

మ.1.50

ఎందుకంటే మసిపూసి మారేడు కాయచేసి వాళ్లకు అక్కరకు వచ్చేది వక్రీకరించే విధంగా చేయడానికి చేసే ప్రయత్నం చేస్తున్నారు, తప్పు మరొకటి కాదు.

శ్రీ వై.రామకృష్ణుడు: అధ్యక్షా, కిరణ్‌కుమార్‌రెడ్డిగారు చెప్పారు, వారి ఇచ్చిన నోట్ చూడండి, ఒక పేపర్ కటింగ్ పెట్టారు. దీని గురించి ఏమి చెబుతారు సమాధనం, ఒక పేపర్‌ని కోట్ చేస్తేనే ఆయన ఏదో రూల్‌బుక్ తీసి చెబుతున్నారు తప్ప, మినిస్టర్‌గారు ఇచ్చిన స్టేట్‌మెంటులో ఒక పేపర్ కటింగ్ పెట్టారు, What is this?

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి: అధ్యక్షా, ప్రభుత్వం ఎంత రెస్‌పాన్సుబుల్టితో పనిచేస్తుంది అనే విషయం ప్రూవ్ చేసే దానికే పేపర్లో వచ్చిన దానిని కూడా ఎంక్వైరీ చేశామని చెప్పి, దానిని ఇవ్వడం జరిగింది. If you feel it correct, మీరు సంతకం చేసి పంపించండి, మేము వద్దు అంటున్నాము, ఇది కరెక్టు, పేపర్ సంతకం చేసి పంపించండి కోట్ చేసుకోండి.

MR.SPEAKER: Both are losing time. I have to close it now.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, గవర్నమెంటు ఏమో ఒక పేపర్లో వచ్చినటువంటిది బేస్ చేసుకొని ఎంక్వైరీ చేశామని చెప్పారు. ఒక పేపర్లో వచ్చింది మేము ఇక్కడ కోట్ చేస్తే తప్పు అని చెబుతున్నారు. ఈ రెండు నాలుకల ధోరణి ఏమిటి. Yes, we have got every right to quote it. Rules are like that.

MR.SPEAKER: Kaul and Shakdher is very clear on this. పేపర్లో వచ్చిన ఆర్టికల్‌ని you can make a reference to it, but you cannot substantiate that as a basis for carrying forward your argument. That is very clear. As far as note is concerned, మినిస్టర్‌గారు నోట్ సర్క్యులేట్ చేశారు. సర్క్యులేట్ అయిన తరువాత he sent me a signed copy. When the note was printed and it was being circulated, he did not have the time. But he attested copy and sent it to me on the same day.

SRI P.KESAV: It was questioned on the same day during the debate. But no answer was given.

MR.SPEAKER: At the time of the debate, it was.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఒకసారి మినిస్టర్‌గారు చెప్పిన ఎఫ్ చూడాలి, క్రానలాజికల్‌గా వారు అయితే ఎబిసి నుంచి క్యూ వరకు ఇచ్చారు. అది కూడా మేము చదివాము. అదే మాదిరి వారు చెప్పిన ఆన్సర్ ఒకటి. ఇప్పుడు ఒకసారి చూసుకోమనండి, ప్రభాకరరెడ్డిగారు సి.ఇ., ప్రిన్సిపల్ సెక్రటరీ టు గవర్నమెంటు ఐ అండ్ సి.ఎ.డి. ఒక లెటరు వ్రాశారు. ఇందులో "Phase-I of Stage-II, submission of estimates for Rs.935 crores for according administrative sanction for lifting of water from S.P.S.Reservoir, Yellampalli village of Ramagundam mandal of Karimnagar district with single pipeline connecting enroute existing tanks and formation of new tanks and distributory system for Phases I and II of SPSP. అదే మాదిరిగా "in order to create an additional irrigation potential of 1.36 lakh acres in Karimnagar district, an estimate for Phase-I of Stage-II of S.P.S.P. for Rs.935 crores is prepared with single pipeline connecting enroute existing tanks and forming new tanks including construction of distributory system by lifting 6.4 tmc of water from S.P.S.P.Reservoir. Statement showing the details of ayacut tankwise is appended herewith." చాలా స్పష్టంగా డిటేల్సు అన్ని తయారుచేసి 10 ట్యాంకుల కోసం లక్షా 36 వేల ఎకరాలకు సి.ఇ., గారు ప్రభుత్వానికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ పంపించారు. ఇది 935 కోట్లకు లక్షా 36 వేల ఎకరాలకు డిటేల్డు ప్రాజెక్టు రిపోర్టు 1.1.2005 నాడు పంపించారు. వీళ్లు ఈ ప్రొక్యూర్‌మెంట్‌కి 19 నోట్‌పై చేశారు. 22 మళ్లీ ఆలోచించుకొని ఎంఎల్‌ఏలు వాళ్లు, వీళ్లు చెప్పారని ఉద్దేశ్యంతో 1.2.2005నాడు రెండు లక్షల ఎకరాలని దీనికి ఎమెండ్‌మెంటు ఇచ్చారు . ఈ రోజు మనందరి ముందు 4 ఇష్యూస్ ఉన్నాయి.

నేను ఇప్పుడే చెప్పాను సి.ఇ. గారు చాలా స్పష్టంగా లక్షా 36 వేల ఎకరాలకు 935 కోట్ల రూపాయలకు పంపించారు. అది కూడా డిటేల్డు రిపోర్టు, అందులో 186 కోట్ల రూపాయలు డిస్ట్రిబ్యూటరీ నెట్‌వర్క్ తీసివేస్తే లెస్‌ద్యాన్ 800 కోట్ల రూపాయలు అవుతుంది. ఇది ఒక ఎస్టిమేట్ వీళ్ల ఎమెండ్‌మెంటు ఇచ్చారు. దానిని బేస్ చేసుకొని ఒక రిపోర్టు తయారు చేశారు. ఈ రోజు మీరు చూస్తే 1366 కోట్ల రూపాయలతో 2 లక్షల ఎకరాలకు వీరు ఎస్టిమేట్ తయారు చేశారు. ఇది అయిన తరువాత ఎప్పుడైతే రేట్లు పెంచాలని అనుకున్నారో అప్పుడు ఒకటి తయారు చేశారు. ఇందులో 1366 కోట్ల రూపాయలు తయారు చేసిన దాంట్లో రెండు లక్షల ఎకరాలకు చాలా డిటేల్డ్ అబ్‌స్ట్రాక్ట్ వుంది. డిటేల్సు ఉన్నాయి, ఐటమ్ వారిగా పోయారు. అదే విధంగా చాలా సిస్టమేటిక్‌గా తయారు చేశారు. చాలా తొందరగా, టైమ్ లేదు, వీళ్లు రికార్డు కూడా ఎస్టాబ్లిష్ చేయలేదు. దానికోసం ఏమి చేశారు ఓన్లీ అబ్‌స్ట్రాక్టు ఎస్టిమేట్ మాత్రమే తయారు చేసి 1757 కోట్ల రూపాయలకు ఎస్టిమేట్ తయారు చేశారు. 4,5 ఐటమ్స్ ఒకసారి చూస్తే pipeline along with support arrangement and painting as per certification-- 891 కోట్లరూపాయలు, 1366 కోట్ల రూపాయలలో వున్నది. అదే మాదిరి 1757 కోట్ల రూపాయలు 1065 కోట్ల రూపాయలు వుంది. ఈపైప్‌లైన్‌లో 173 కోట్ల రూపాయలు పెంచారు. ఇది కూడా రెండు లక్షల ఎకరాలు, అది కూడా రెండు లక్షల ఎకరాలు the electro-mechanical equipment including control system and hydro mechanical equipment development-- 329 కోట్ల రూపాయలు ఒకటి, 368 కోట్ల రూపాయలు ఒకటి డిఫరెన్సు 39 కోట్ల రూపాయలు development of existing new tanks-- అక్కడ 10 ట్యాంకులే, లక్షా 36 వేల ఎకరాలకు ఏది అయితే వాళ్లు 935 కోట్ల రూపాయలు పెట్టారు. 10 ట్యాంకులే, ఇక్కడ 1366 కోట్ల రూపాయలు కాని 1757 కోట్ల రూపాయల కాని రెండు, రెండు లక్షల ఎకరాలకే కాబట్టి ఇక్కడ పెట్టింది 16 ట్యాంకులు పెట్టారు. ఏవరైనా చూడమను ఈ రిపోర్టులో మీరు ఒకసారి చూస్తే ప్లాన్ ఏ మాత్రం, ప్లాన్ మీకు పంపిస్తున్నాను మీరు చూడండి. అదే మాదిరిగా ఇంకో రిపోర్టులో 1757 కోట్ల రూపాయలకి అదే ప్లాన్ అదే పొడుగు ఎక్కడా ఒక్క ఇంచ్ డివియోషన్ లేదు. తిక్‌నెస్ మనం ఎన్ని మాట్లాడినా ఫైనల్‌గా,

(అంతరాయం)

ఇప్పుడు కాదు లాస్టు ఆయన చెప్పవచ్చు.

SRI PONNALA LAKSHMAIAH: Sir, I take strong objection for this. Whatever paper he is quoting, let him give it to you. Let it be the property of the House. అధ్యక్షా, మా దగ్గర వుంది, వుంది, వుంది అని అక్కడ పెట్టుకొని మాట్లాడుతున్నారు. దానిని కోట్ చేస్తున్నారు, కాని ప్రభుత్వ దృష్టికి కాని ప్రజల దృష్టికి కాని మేము చెప్పేది నిజం అనే ఉద్దేశ్యంతో ఇంతవరకు కాగితం రాలేదు. ఒక కాగితం వస్తే దాని మీద ప్రభుత్వం స్పందించి వెంటనే స్టేట్‌మెంటు తయారు చేసి ఈ చట్ట సభ లోపల ఇన్ని రోజులు సుదీర్ఘ చర్చ జరిపే దానికే అవకాశం మేము ఇచ్చాము. ఆ అవకాశం వాళ్లు ఇవ్వకుండా బయటకి వెళ్లి పేపర్ వాళ్లకి ఒక కాగితం, ఇక్కడ మాత్రం వుంది, వుంది అని చెప్పడం , ఆ ఉన్నది ఏదో ఇస్తే ఇక్కడ ఉన్నది వారి ఇచ్చేది ఏముందో కంపేర్ చేయడానికి ఈ చట్ట సభలో పెట్టడానికి ప్రజలకు తెలియచేయడానికి అవకాశం వుంటుంది.

మ.2.00

SRI Y. RAMAKRISHUNUDU: It is inevitable. ఆల్‌రెడీ ఇచ్చి మేము ఋజువుచేసుకున్నాము. మినిస్టర్‌గారు ఉన్నాయి, ఉన్నాయి అని అంటున్నారు. ఎక్కడ ఉన్నాయో మాకు అర్ధంకావటంలేదు. అది కూడా తెలుసుకోవాలి. ఎక్కడ ఉన్నాయో తెలిస్తే చెప్పాలి. మేము ఫస్ట్ పార్ట్ ఇచ్చాము, రెండవ పార్ట్ రెడీగా ఉన్నది. కాని ప్రభుత్వంవద్ద ఉన్న రికార్డ్స్ ఎక్కడ ఉన్నాయి? ఉన్నాయా, లేదా అనేది కూడా చెప్పాలి.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: వారు ఒక కాగితం ఇస్తే అది పచ్చి అబద్ధం, వాస్తవాలు లేవని చెప్పాము. ఎక్కడనుండో కాగితం తీసుకువస్తే ఇంత పెద్ద స్టేట్‌మెంట్ తయారుచేయాల్సి వచ్చింది. ఉన్నాయి, ఉన్నాయని ప్రచారం కోసం చేస్తున్నారు. రూల్స్

ప్రకారం ఈ చట్టసభలో మెన్షన్ చేసేముందు, నాకు కౌల్ అండ్ షక్దర్‌గురించి పూర్తిగా తెలియదు, నాకు తెలిసినంతవరకు పేజ్ నంబర్.970 దీనికి అప్లై అవుతుంది. 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేశారు. రూల్స్ తెలియకుండానే ఈ 9 సంవత్సరాలు చట్టసభలో పనిచేశారా?

శ్రీ వై. రామకృష్ణుడు: మా రికార్డ్స్ ఇక్కడే ఉన్నాయి (ఒక సీల్డ్ కవర్ చూపిస్తూ). స్పీచ్ అవ్వగానే పంపిస్తాము. ఆయన రికార్డ్స్ ఎక్కడ ఉన్నాయో చూపించమనండి.

MR. SPEAKER: That is not the way. You put forward your argument. On the documents given by you, the Minister says that the Government have already given a note. The note is before the House. ఆ నోట్‌పైన చర్చ జరుగుతోంది. చర్చ మూడు రోజులనుండి జరిగేది నోట్‌పైనే.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: మా రికార్డ్స్ మావద్దనే ఉన్నాయి. మావద్ద ఉన్న రికార్డ్స్ ఎక్కడ ఉన్నాయో వారికి చెప్పవలసిన అవసరం లేదు. అవి మావద్దనే ఉన్నాయి, చాలా మంచిగా ఉన్నాయి. దాంట్లోనే వాస్తవాలు ఉన్నాయి. మీరు తెచ్చిన పేపర్లో వాస్తవాలు లేవు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, మీరు ఆర్డర్‌చేస్తే ఫైల్స్ ఇప్పుడే పంపిస్తాము. మావద్ద ఉన్న డాక్యుమెంట్స్ అన్నీ పంపిస్తాము. మినిస్టర్‌గారు ఎప్పటికి ప్రిపేర్ అవుతారో నాకు తెలియదు. ఇంకా వారివి ప్రిపరేషన్‌లో ఉన్నాయి. ప్రిపరేషన్ అయిన తరువాత వారు పంపిస్తారు. అధ్యక్షా, అవి కూడా ఇమ్మీడియెట్‌గా తెప్పించండి. తెప్పించిన తరువాత కంపేర్‌చేద్దురుగాని. మీకు కాన్ఫిడెన్షియల్‌గా డాక్యుమెంట్స్ పంపిస్తాము. మావద్ద ఒరిజినల్‌వి కూడా ఉన్నాయి. వారేదో ఫ్యాబ్రికేట్ చేద్దామని అనుకుంటున్నారు, ఫ్యాబ్రికేట్ చేయలేరు. ఆ ఒరిజినల్స్ కూడా అప్రాప్రియేట్ టైమ్‌లో మీకు చూపిస్తాము. దానికి కూడా వారు ఆన్సర్ చేయవలసిన అవసరం ఉంటుంది. ఏదో కావాలని బుల్‌డోజ్‌చేసే విధానం మంచిది కాదు. మీవద్ద ఫైల్స్ ఉంటే ఇమ్మీడియెట్‌గా ముందు పెట్టండి. స్పీకర్‌గారు నిర్ణయం తీసుకుంటారు.

MR.SPEAKER: The Government wants to clarify on the records quoted by you.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, ఇప్పుడు గౌరవ ప్రతిపక్ష నాయకులు ఏదిపడితే అది మాట్లాడతారు అనటానికి ఇప్పుడు ఆయన మాట్లాడిందే నిదర్శనం. ఇప్పుడు వారు ఒరిజినల్ రికార్డ్స్ ఉన్నాయని అంటున్నారు. ఇంక ఒరిజినల్ రికార్డ్స్ మేము ఎక్కడనుండి తెచ్చుకోగలం మొత్తం దొంగతనం జరిగిన తరువాత? ఒరిజినల్ రికార్డ్స్ దొంగతనం జరిగితే మేమెక్కడ నుండి తెచ్చిపెట్టాలి?

MR. SPEAKER: I am leaving it there. ఎవరివద్ద ఏ సమాచారం ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన నోట్ ఉన్నది. ఆ నోట్‌పైన చర్చ జరుగుతున్నది. The matter is clear.

SRI Y. RAMAKRISHNUDU: I am on Point of Order under rule 297. I will read the rule later. వీరు రూ.400 కోట్లు దాయలేనటువంటివారు ఫైల్స్ ఎట్లా దాయగలరు? ఫైల్స్ ఎక్కడ ఉన్నాయో వారికి తెలియటంలేదు. ఫైల్స్ ఎక్కడ ఉన్నాయో కన్నా లక్ష్మీనారాయణగారికి ఎట్లా తెలుస్తుంది? ఇరిగేషన్ మంత్రిగారే చెప్పలేకపోతే కన్నా లక్ష్మీనారాయణగారికి ఫైల్స్ ఎక్కడ ఉన్నాయో ఎట్లా తెలుస్తుంది? ఫైల్స్ ఎక్కడ ఉన్నాయో వారికి తెలియదు. ఎప్పుడైనా, ఏదైనా మినిస్టర్ వారికి ఏదైనా ఇన్ఫర్మేషన్ ఉంటే ఈ శాసనసభలో పెట్టాలి, ఎడ్వైజ్ ఇవ్వాలనేది రూల్.297 చెబుతుంది. "If in answer to a question or during the debate a Minister discloses the advice or opinion given to him by any officer of the Government or by any other person or authority, he shall ordinarily lay the relevant document or parts

of the document containing that opinion or advice or a summary thereof on the Table." డాక్యుమెంట్స్‌గురించి మాట్లాడుతున్నారు. ఆ డాక్యుమెంట్స్, ఫైల్స్ ఇక్కడ పెట్టమనండి.

MR. SPEAKER: How is that relevant, I fail to understand Ramakrishnudu Garu?

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్‌రెడ్డి: ఏవిధంగా దీనిని ట్విస్ట్ చేశారో చూడండి. రూల్.297 ఏమి చెబుతుంది? లాస్ట్ సెంటెన్స్‌లో ఏమి ఉంది? "That opinion or advice or a summary thereof on the Table." The reply itself is a summary of the document. Please see second paragraph of page 272 of Kaul and Shakdher. "Even if a private member quotes from or places on the Table of the House a copy of the document certified by him as a true copy of the original, still it may not be necessary for the Government either to place the original on the Table or to admit or deny the correctness of the alleged copies." It is very clear. Let the debate go on. అసలు మినిస్టర్‌గారు రిప్లైనే ఇవ్వలేదు. మినిస్టర్‌గారు రిప్లై ఇచ్చిన తరువాత whatever is their demand, the Government will consider. వారు ఒక ఎలిగేషన్ చేశారు, పేపర్స్ ఇచ్చారు. దానికి సమ్మరీనే మా రిప్లై సర్.

MR. SPEAKER: It is enough. Let me set the record straight. Basing on certain document given, the Government has come forward and circulated a note. ఆ నోట్‌పైన చర్చ జరుగుతోంది. After going through the note the members are putting forward their argument. During the course of your argument, if you feel that you have any further information, you can attest and forward it to me. While replying, the Government would clarify. When the Minister stated that certain documents which have been shown today may be forwarded to me, it was the intention that while during the course of his reply he can also reply to the document given to me which would be sent to the Government. That matter is very clear. Further if you want to go beyond this-- మీ వద్ద ఉన్న డాక్యుమెంట్స్ నాకు పంపించండి, I will forward it to the Government and the Minister, while replying, will clarify on the documents which have been received by me. As and when the documents are received, I will see that he replies to them. Now the matter is very clear.

SRI Y. RAMAKRISHNUDU: I want to get clarification on one thing. ఇది విచిత్రంగా కన్పిస్తోంది. ఎప్పుడైనా ప్రతిపక్షం డిమాండ్‌చేసి ప్రభుత్వాన్ని డాక్యుమెంట్స్ మీవద్ద పెట్టమంటాము. ప్రభుత్వం ప్రతిపక్షాన్ని డిమాండ్‌చేసి డాక్యుమెంట్స్ పెట్టమనడం క్రొత్త విధానంగా ఉన్నది.

MR. SPEAKER: This kind of argument will not go on. What did I say? సభలో చర్చ జరిగేప్పుడు, మీ ఆర్గుమెంట్స్ పెట్టేప్పుడు మావద్ద ఈ సమాచారం ఉందని మీరు చెబుతారు. ఆ సమాచారం పంపిస్తే ప్రభుత్వం దానిపైన రిప్లై ఇస్తుంది. When the matter is very clear, దీనిపైన ఎటువంటి యాంబిగ్విటీ ఉన్నది? మీ ఆర్గ్యుమెంట్స్ పెట్టేప్పుడు మీ వద్ద ఇంకా ఏమైనా కాగితాలు ఉన్నాయని చెబితే పంపించండి.

SRI Y. RAMAKRISHNUDU: That is what I am asking. మేము మీవద్ద డాక్యుమెంట్స్ ఎందుకు పెడుతున్నామంటే మీ పెరూజల్‌గురించి మాత్రమే పెడుతున్నాము. గవర్నమెంట్‌గురించి మాత్రం కాదు. మీరు ఆ రికార్డ్స్ కూడా తెప్పించండి. మేము పెడుతున్నాము. తరువాత ఆల్‌పార్టీస్‌ను పిలవండి. ఆల్‌పార్టీస్‌ను మీ ఛేంబర్‌కు పిలవండి, డిస్కస్‌చేద్దాము. మేము పెట్టే డాక్యుమెంట్స్ మీ పెరూజల్ కోసమే, వారి కోసం కాదు. వారిని కూడా తీసుకురమ్మనండి. రెండు డాక్యుమెంట్స్ క్రాస్ కంపారిజన్ చేద్దాము.

MR. SPEAKER: Ramakrishnudu garu, you have been a Speaker for so many years. You have to advise the Chair. This is not proper.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: అధ్యక్షా, ఆరోపణలు చేస్తున్నారు. డాక్యుమెంట్స్ పంపించమంటే, మరల మీవద్ద పెట్టమంటే ఎట్లా?

MR. SPEAKER: The matter is very simple. The issue is before the House. మీవద్ద ఏవైనా డాక్యుమెంట్స్ ఉంటే పంపించండి లేదంటే చర్చ కొనసాగించండి.
మ.2.10

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి: సార్, ఏ డాక్యుమెంట్ అయినా, పేపర్ అయినా వారు పంపిస్తే వారు కోట్చేసింది చూసి సమాధానం ఇవ్వడానికి అవకాశముంటుంది అధ్యక్షా, వారు పంపించకపోతే దేరీజ్ నథింగ్ వుయ్ కెన్ డూ. We will not answer to that question. వారు ఏ డాక్యుమెంట్ అయినా పంపిస్తే దానికి ఆధారంగానే ప్రభుత్వం సమాధానం ఇస్తుంది సార్.

శ్రీ టి.దేవేందర్ గౌడ్: సర్, గౌరవ సభ్యులు కాని, సభ కాని ఒక విషయం అర్థం చేసుకోవాలి. మొదటి రోజున ప్రశ్న వచ్చినప్పుడు రు. 935 కోట్ల రూపాయలకు ఒక లక్షా ముప్పై ఆరు వేల ఎకరాలకు చేస్తామని చెప్పారు. కాదని చెప్పి మేము ప్రూవ్ చేస్తూ మా డాక్యుమెంట్స్ ఇచ్చాము. ఆ విధంగా పదమూడు వందల అరవై ఆరు కోట్ల రూపాయలు అని ఫస్ట్ ఫిగర్ మా డాక్యుమెంట్తోనే బయటకి వచ్చింది రెండు లక్షల ఎకరాలకు అనే విషయం. ఎప్పుడైతే 13 వందల అరవై ఆరు కోట్ల రూపాయలు రెండు లక్షల ఎకరాలకు అయితే ఉందో అది ఇంటర్నెట్లో కన్సెక్టెడ్ రి కార్డ్స్ దొరికాయిసార్ . వారి యొక్క రిప్లైలో వారు ఏమి చెప్పారంటే లక్షా ముప్పై ఆరు వేల ఎకరాలకే మొత్తం పదమూడు వందల అరవై ఆరు కోట్ల రూపాయలు అనేథియరీ తీసుకొచ్చారు. కనుక, మాకు సబ్స్టానియేషన్ చేస్తూ మిగతా డాక్యుమెంట్స్ ఏవైతే మా దగ్గర ఆర్గ్యుమెంట్స్ కోసం ఉన్నాయో వాటిని దయచేసి మీకు సీల్ చేసి ఇస్తున్నాము. గవర్నమెంట్ ఇచ్చిన డాక్యుమెంట్స్ ను మీరు కంపారిజన్ కోసం టైంలో కాల్ ఫర్ చెయ్యాలి తప్ప ఈ విధంగా మేము పంపించినప్పుడల్లా ఇదే రకంగా చర్చ పొడిగించుకుంటూ పోతున్నారు.

(మైక్ కట్ చేయబడింది)

SRI PONNALA LAXMAIAH: It is something wrong sir. I will read out from the proceedings of the second. It is not on the 8th, 9th or 10th. This is on second itself. అధ్యక్షా, లక్షా ముప్పై ఆరు వేల ఎకరాలకు హెడ్ వైజ్ ఇచ్చిన ఫిగర్ పదమూడు వందల నలభై నాలుగు కోట్ల యాభై లక్షల రూపాయలు. రెండు లక్షల ఎకరాలకు హెడ్ వైజ్ ఇచ్చిన ఫిగర్ రు. 17 వందల 55 కోట్లు ఇచ్చారని స్పష్టంగా చెబుతున్నాను. ఇంత స్పష్టంగా సమాధానం చెప్పినరోజు మొదటి గంట లోపలే నేను క్లారిఫై చేస్తే ఇవ్వాళ ఏమంటున్నారు అధ్యక్షా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఇక్కడ నాలుగు ఫిగర్స్ ఉన్నాయి. రు. 13 వందల 66 కోట్లు రెండు లక్షల ఎకరాలకు ఎస్టిమేషన్ వేసింది. రెండు లక్షల ఎకరాలకు 1755 కోట్లు వేసింది అదే కాకుండా దీన్ని చాలా తొందరపాటుతో ఆబ్స్ట్రాక్ట్ పెట్టి డీటెయిల్స్ ఇవ్వకుండా వేశారు. అది నేను ప్రూవ్ చేస్తాను. నేను ప్లాన్ చూపించాను మీకు. రెండవది, ఫిగర్స్ ఉంటే అది రు. 1366 కోట్లు. Supplying, fabrication, laying, jointing of 3 mm, ID-2 rows, Pressure Mains made of 16 mm. thick MS sheet, including costs and conveyance of all materials and all operational charges for laying pipes, jointing, transporting charges, area of MS sheet pipeline..

దీనికి సంబంధించి అధ్యక్షా, నేను ఇంతకుముందే చెప్పాను. మొత్తం ముప్పై వేల ఏడు వందల పదిహేడు మెట్రిక్ టన్నులు. అదే మాదిరిగా సేమ్ థింగ్ చూస్తే ఇక్కడ కూడా Supplying, fabrication, laying, jointing of 3 mm, ID-2

rows, Pressure Mains made of 16 mm. thick MS sheet, including costs and conveyance of all materials and all operational charges for laying pipes, jointing, transporting charges, weight of MS sheet pipeline..

ఇందులో ఏమాత్రం స్పెసిఫికేషన్‌లో మార్పు లేదు. 16 ఎం.ఎం లెంగ్త్‌లే కాని రేట్లు మారిపోయాయి. అదే మాదిరిగా రేటు కూడా మారలేదు. ఒక పక్కన చూస్తే అందులో టాంక్స్ పదహారు, ఇందులో కూడా పదహారు టాంకులే.

(INTERRUPTIONS)

అదే వినాలి మీరు. లక్షా ముప్ఫై ఆరు వేల ఎకరాలకు రు. 935 కోట్లు అయినప్పుడు, పది ట్యాంకులు రెండు లక్షల ఎకరాలకు రు. 1366 కోట్లకి పదహారు ట్యాంకులు. రెండు లక్షల ఎకరాలకు 1757 కోట్ల రూపాయలకు పదహారు ట్యాంకులు. అదే చెబుతున్నాను. ఏమాత్రం తేడా లేదు. సబ్జెక్ట్ మీకంటే కరెక్ట్‌గా స్టడీ చేసుకొని వచ్చాము. మీరు ఏదో ఇంపల్‌సీవ్‌గా మాట్లాడుతున్నారు తప్ప మరొకటి కాదు. ఈరోజు చూస్తే ఇవి పదహారు ట్యాంకులు. అధ్యక్షా, నేను గవర్నమెంట్‌ని ఒకటే అడుగుతున్నాను. ఈ రెండు కూడా డీటెయిల్డ్ ఎస్టిమేట్స్ ఉన్నతరువాత మీరు చూస్తే సి.ఇ లెటర్ ఒకటి ....................

మిస్టర్ స్పీకర్: మీకు ఎంత టైం కావాలి?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఇంకా వన్ అవర్ కావాలి.

మిస్టర్ స్పీకర్: ఎంత టైం అని అన్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: నలభై అయిదు నిమిషాల నుండి ఒక గంట.

MR. SPEAKER: I am sorry. We will do one thing. If you can conclude within 5 or 10 minutes. You can kindly conclude. Or else, we can take it up tomorrow. You can continue it in the next day.

The House is adjourned to meet again on Thursday, the 16th March, 2006.

(The House then adjourned at 2.16 PM to meet again on Thursday, the 16th March, 2006)